
“అమెరికాలో
ఇండియా వంటలు”

ఆంధ్రసచిత్రవా

పత్రిక

31-5-63





సూటిగా హృదయానికి హత్తుకునే
సామాజిక చిత్రం
ANUPAMA
అనుపమ చిత్రం
ఈడూ జోడూ
నిర్మాత:దర్శకుడు: తిలక్
సంగీతం: పెండ్యాల
పూర్ణా రిలీజ్
REVATHI
STUDIO SARAGAM



అన్నపూర్ణా వారి
చదువుకున్న అమ్మాయిలు
నిర్మాత డి. మధుసూదనరావు B.A.
శ్రీ సారథీ స్టూడియోస్ హైదరాబాద్
దర్శకుడు ఆదుర్తి సుబ్బారావు
నవయుగ విడుదల


హార్లిక్స్ చేసే మంచికి ఒక ఉదాహరణ:
మా కాపురం
పాడయేది
అలసటతో, నిరుత్సాహముతో, బాధపడుతున్నానేమో
సంసారములో సుఖమేమిటని
మెట్ట వేదాంతములో పడి సంతోషాన్ని పోగొట్టుకొన్నాను
నేను రోజూ త్వరగా అలిసిపోయి యీసురోగోడా అని ఉండేవాడిని ఏ పని చేయడానికి నిలకడ ఉండేది కాదు. చేతకానివానికి సామంతము ఎక్కువ అన్నట్లు అందరి మీదా చిరచిరలాడేవాడిని.
పాపం, నా భార్య మొదట్లో ఎంతో సహనము చూపేది. కాని ఆమె మాత్రము యీ పరిస్థితిని ఎన్నాళ్ళు భరించగలదు? నిత్యమూ దేనికోదానికి మాటా మాటా వచ్చేది సంసారములోని ఆనందమే మాయమయింది
అదృష్టవశాత్తు, ఒక రోజున మేము డాక్టరు దగ్గరకు వెళ్లేము. డాక్టరు నన్ను పరీక్ష చేసేరు శ్రమ మరియు వ్యాకులత శక్తి క్షీణతకు చాల వరకు కారణమని ఆయన చెప్పేరు
నేను ప్రతి రోజు హార్లిక్స్ త్రాగుతే మళ్లీ ఆరోగ్యమును మరియు ఉత్సాహమును పొందగలనని ఆయన అన్నారు
నేను హార్లిక్స్ త్రాగడము ప్రారంభించేను అది చిట్కాలా పనిచేసింది. కొన్ని రోజులలోనే నేను పూర్వములా శక్తి ఉత్సాహములను పొందేను
ఇప్పుడు నాకు చురుకుగా ఉండుటలోని రహస్యము తెలుసును కనుక నేనింక మళ్లీ నిరుత్సాహమును దగ్గరకు రానీయను!
HORLICKS
హార్లిక్స్ అదనపు శక్తిని కలిగించును!
JWT HL 4812


నేడే చూడండి
వాల్టా ప్రొడక్షన్సు
పరువు-ప్రతిష్ఠ
కథ,స్క్రీన్‌ప్లే,డైరెక్షన్
మానాపురం అప్పారావు
నిర్మాత
జూపూడి వెంకటేశ్వరరావు
ఆంధ్ర,సీడెడ్,నైజాం.
వాహినీ రిలీజ్

ఉత్తరాలు

ముఖచిత్రం

17—5—63 తేదీ ఆంధ్ర సచిత్ర వార పత్రిక ముఖచిత్రం రాజసులోచన ఆకర్షణీయంగా ఉంది మీకు నా అభివందనములు. కాని, అది ఏ చిత్రంలోనిదో తెలియజేయలేదు.

జి వి విజయకుమార్‌రాజా & ? సుందర్
(బరంపురం)

అది పత్రిక కొరకు ప్రత్యేకం తీసినది

నామరూపాలు

ఈ వారం (17—5—63) నుంచి ప్రారంభించిన నూతన శీర్షిక "నామరూపాలు" లో అద్భుతంగా ఉన్న శ్రీ ఎన్ టి రామారావుగారి నామరూపాలను గాంచి అమితానంద భరితుడనయ్యాను

జి బాలీరావు (శ్రీరంగాపురం)

*   *   *

"పై రూపం జాగ్రత్తగా చూస్తే అందులోని వ్యక్తి నామం—అంటే పేరు - కూడా కన్పిస్తుంది" ఆహా ఏమి పెస్టు పెట్టారండీ పాఠకులకు - వ్యక్తిని పోల్చుకుందుకు చాలా టైము తీసుకుంది దయయుంచి యిలా మా విజ్ఞానాన్ని ఇహ పరీక్షించకుందురుగాక

నిష్కల శేఖరం (ఆగ్రా)

కథ

'మౌనం ఒక భాషే' అనే కథ నన్నాకర్షించింది శ్రీ జయకాంతన్‌గారి ఉదాత్తభావం, విశాఖగారి అనురూపమగు అనువాదం కూడా చాలా బాగున్నాయి కాని నా కొక చిన్న సందేహం అనువాదకులు లేక సంపాదకులు తీరుస్తారని ఆశిస్తాను

అలమేలమ్మ గర్భవతిగా ఉందని రవి చెప్పినపుడే కదా అందరికీ తెలిసింది కాని అంతకు పూర్వమే ఆమెను పరీక్షించడానికి వచ్చిన వైద్యుడు "వేరే కారణం ఏమీ లేదు మీ రెండో కొడుకుని చూడనందువ కల్గిన బెంగే ఇది" అని చెప్పడం చాలా హాస్యాస్పదంగా ఉంది రవికి ఉన్న వైద్యజ్ఞానం ఆ వైద్యుడికి లేకనేనా వారి భావం

కథ నడిపించడానికి ఇలా చేసినా ఇటువంటి లోపాలు సరికావని నా అభిప్రాయం దీని నెలా సమర్థించవచ్చునో చెప్పగలరని ఆశిస్తున్నాను

పి ఒగాయణి (దువ్వూరు)


మారిషస్ లేఖ

నా వయస్సు 19 సంవత్సరాలు తెలుగు సంస్కృతి, సాహిత్యం అంటే చాలా ఆసక్తి ఉంది మీ పత్రిక ద్వారా తెలుగు మిత్రులను పరిచయం చేసుకోవాలనుకుంటున్నాను. వారితో (ఆడా, మగా ఎవరైనా సరే) 'ఫెన్ ఫ్రెండ్‌షిప్' ఏర్పరచుకోవాలనుంది. అందుకు వీలుగా నా 'అడ్రస్' ఈ క్రింద ఇస్తున్నాను

Deo Dass Camadoo
Thyagaraja Road,
Good Lands
Mauritius.

★

భారీయెత్తున దేశరక్షణకు ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి



శ్రీ రాజరాజేశ్వరి ఫిలిం కంపెని వారి

ఆప్తమిత్రులు

ఎన్.టి.రామారావు కాంతారావు రేలంగి మిక్కిలినేని పెరుమాళ్లు

కృష్ణకుమారి రాజసులోచన కన్నాంబ గిరిజ ఋష్యేంద్రమణి

కథ సముద్రాల జూనియర్ దర్శకత్వం కె. బి. నాగభూషణం సంగీతం ఘంటసాల

ఈస్టిండియా రిలీజ్

'మే' నెలలో విడుదల



ఆంధ్రసచిత్రవార
పత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

*

శుక్రవారం. 31—5—63
శోభకృన్నామ సం॥ జ్యేష్ఠ మాసం॥ శుద్ధ॥ నవమి
సంపుటము : 55 సంచిక : 39
స్థాపితము :
1908

*

ముఖ్య సంపాదకుడు
శివలెంక శంభుప్రసాద్

*

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

*

ఒక సంవత్సరం చందా
వివరాలు

ఇండియా రూ 13.00 ఇతర దేశాల. ఓడమీద Sea Mail రు. 20.00. (విమానం ద్వారా (Air Mail): బ్రిటన్, జర్మనీ, ఇతర యూరోప్, ఆఫ్రికా దేశాలు— రూ. 114.00 అమెరికా రూ. 176.50 ఆస్ట్రేలియా 135.00)

*

విడిప్రతి : 25 న.పై.
సంవత్సర చందా : 13-0-0.

*

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీథి, మద్రాసు-1



వర్ధమాన నటి శారద. ఫోటో: ప్రభాకర్

మనలోమాట

24-5-63 సంచికలోని 'తెర మీద-తెర వెనుక' శీర్షికలోని 28, 29 పేజీలలోని శ్రీ గుమ్మడి ఛాయా చిత్రాలను, ఈ సంచికలోని 28 వ పేజీలోని శ్రీ గుమ్మడి ఛాయా చిత్రాన్ని తీసినది శ్రీ ప్రభాకర్. వచ్చేవారం ఈ శీర్షికలో ఎవరు వస్తారో ప్రకటన వేరేచోట ఉంది. పాఠకులు పోల్చుకోగలరను కుంటాము.

*　*　*

ఈ సంచిక 12 వ పేజీలో శ్రీ మధురాంతకం రాజారాం వ్రాసిన కథ 'మిథ్య' వేశాము. ఈయన మా పాఠకులకు సుపరిచితులైన రచయితలే అయినప్పటికీ, చాలారోజుల తర్వాత వీరికథ సచిత్ర వారపత్రికలో పడ్డది పాఠకులకు ఇది నచ్చుతుందనుకుంటున్నాము

*　*　*

24, 25 పేజీలలో ప్రచురించిన శ్రీ "త్రిపుర" గారి సుబ్బారాయుడి 'రహస్య' జీవితం అను వ్యంగ్య కథకు బొమ్మలు వేసినది 'ప్రఖ్యాత' యువచిత్రకారుడు శ్రీ పిళ్లా సుబ్బారావ్. వీరి కార్టూన్‌లు 'ఎస్' "శారదా" లాంటి గుప్త నామములతో సచిత్ర వారపత్రికలో వస్తూంటాయి కనుక ఈ చిత్రకారునికికూడా 'రహస్య' జీవితం ఉందనవచ్చునేమో!

*　*　*

'నామరూపాలు' కొత్త సినీమా శీర్షిక చాలామందికి నచ్చినదని మా కార్యాలయానికివస్తున్న ఉత్తరాలనుబట్టి తెలుస్తున్నది. కొన్ని రోజుల పాటు ఈ శీర్షిక కొనసాగిస్తామనే అనుకుంటున్నాము

*　*

లోకంపోకడ



"తసాద్దియ్యా! మళ్లీ హిందుస్తానీ మాట్లాడతావేమ్? నా కాభాష రాదుకదా! అయితే యింద...యిదీ నీకు జవాబు...చాలా..."

విషయానుక్రమణిక

కథలు :


మిథ్య — 12
సుబ్బారాయుడి రహస్య జీవితం — 24

సీరియల్ కథలు :

తామరకొలను — 18
బెలూన్‌లో ధ్రువయాత్ర (బాలసాహితి సీరియల్) — 20

శీర్షికలు, వ్యాసాలు, సినీమా:

ఉత్తరాలు — 5, ఊమెన్‌కార్నర్ — 8, న్యూఢిల్లీలేఖ — 9, నామరూపాలు, అవీ ఇవీ అన్నీ — 11, అమెరికాలో ఇండియా వంటలు (వ్యాసం)—14, వనితావాణి — 15, వార ఫలాలు — 22, మానుమనువుల హంతకుడు (నా అనుభవంలోకెల్లా పెద్ద పరిశోధన)—27, తెరమీద — తెరవెనుక — 28.



భారత్ కు అమెరికా సాయం
ఆపాలని
ఆయూబ్ ఆయాసం
"అబ్బో! యికనుండి తోడేళ్ళూ నక్కలూ లేవే!"
పంచదార కరువు
బియ్యం కొరత
ఎస్.కే. పాటిల్
అయ్యగారు అమాంతం కూలబడ్డారు - ఎందుకంటే ప్రెసిడెంటు రాధాకృష్ణ పండితునికి ఆఫ్ఘనిస్తాన యురానేలు ఘన సత్కారమిచ్చాయి
చిరుతపులి మచ్చలు కడిగేస్తానంటారు జాకీర్ హుస్సేన్ గారు!
మత విభేదాలు గల
అలీఘుర్ విశ్వవిద్యాలయం

మురికిపేటలమయమైన న్యూఢిల్లీ నగరం!

శ్రీ కృష్ణ

ఇది 'మే' నెల. కానీ ఈ ఏడు మేనెల కుండవలసిన లక్షణాలేవీ ప్రతి మే నెల్లో ఎప్పుడు ఎండలమండే న్యూఢిల్లీ నగరం ఈ మేనెల్లో చల్లగా ఉందంటే విడ్డూరమే మరి! సాధారణంగా ఉండే వడగాడ్పులేవీ, సరిగదా ఇప్పుడు తరచు వానలు కూడా కురుస్తున్నాయి!

ఓవిధంగా ఇది మంచిదే అయినా పంటలకు మాత్రం ఈ పరిస్థితి చేటు తెచ్చేదే. ఉత్తర భారతదేశంలో గత శీతాకాలం తర్వాత వానలు కురిసిందే అరుదు. ఎలాగైతేనేం, చిట్టచివరికి పొలాల్లో పైర్లు బాగా పెరుగుతున్న సమయంలో వర్షం పడింది. ఇప్పుడు మళ్లీ పంట కోసే సమయంలో తిరిగ్గా కురుస్తున్నది. అంటే తిండిగింజలకు కరువు ఏర్పడబోతుందన్నమాట!

వేసవి ఎక్కువ కావటం, పార్లమెంటు సమావేశం ముగియటంతో మంత్రులందరు ఢిల్లీనుండి వివిధ ప్రాంతాలకు దండయాత్రకు బయల్దేరుతున్నారు అసలు పార్లమెంటు సమావేశం పూర్తి కాకముందే ఆహారమంత్రి శ్రీ యస్, కె, పాటిల్ అమెరికాకు, డా॥ సుశీలానయ్యార్ జెనీవాకు, శ్రీ మనూభాయ్ షా లండన్ వెళ్లారు. ఇంకా కొంతమంది ఉపమంత్రులు సకుటుంబంగా దేశం డబ్బుతో తీర్థాటనం చేస్తున్నారు!

మన ప్రధానమంత్రి కాంగ్రెస్‌లోని స్వార్థపరులను దుయ్యబట్టడం మళ్లీ ప్రారంభించారు కాంగ్రెస్ నాగపూర్ సమావేశం జరిగిన వెంటనే మన ప్రధాని ఈ దూషణోద్యమానికి ప్రారంభోత్సవం చేశారు. ఈ సమావేశంలోనే సగపాలు కమ్యూనిజంతో కూడిన ప్రతిపాదన తయారైంది. నాగపూర్ సమావేశ తీర్మానాన్ని ఆమోదించనివారంతా కాంగ్రెస్ నుండి బైటికి పోవాల్సిందని ప్రధానమంత్రి హెచ్చరించారు. కాని ఎవరూ బైటికి పోలేదు కాంగ్రెస్ అంటే పందెం గెలిచే గుర్రం లాంటి గనుక! చివరికి నాగపూర్ తీర్మానం ఇప్పుడు ఎవరికి జ్ఞాపకం ఉందో తెలియదు మరి!

ప్రధానమంత్రి ఈ ఉద్యమం ప్రారంభించడం మంచిదే, అవసరం కూడా. కాని తేలాల్సింది—ఎవరు స్వార్థపరులు, వాళ్లను బైటకు పంపించే దెవరు అనేదే! లేక నినాదాలు చెయటంవల్లనే స్వాతంత్ర్యసిద్ధి ఐయింది కనుక అలాగే ఈ స్వార్థపరులు కూడా అంతరాత్మల ప్రబోధంవల్ల పార్టీ నుంచి తప్పుకుంటారని అనుకుంటున్నారో ఏమో తెలియదు

అన్నిటికన్నా చిక్కు కలిగించేదేదో ఉంటుంది? అసలు స్వార్థపరు డెవడో, వాడికి దేశభక్తుడికి మధ్య తేడా లేమిటో గీతగీసి చెప్పట మెలా! ఇంతకన్న తేలికైన పనేమిటంటే మన ప్రధానమంత్రి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని, నిష్పక్షిక విచారణకుగాను ఓ న్యాయమూర్తిని నియమించమని, అడగి ఆన్యాయమూర్తి సమక్షంలో కాంగ్రెస్ కార్యదర్శిని పార్టీకి సంబంధించిన పత్రాన్నిటినీ దాఖలు చేయమని అడగాలి.


అంతేగాదు, తమ నినాదాలను, ఉద్యమాలను సక్రమంగా జరిగేటట్లు చూచుకునేందుకు వ్యవధి ఏర్పరుచుకోవాలి. ఉదాహరణ కొకటి తీసుకుందాం. ఆరేళ్ల క్రిందట ప్రధాని కాన్పూరు వెళ్లి అక్కడి పారిశ్రామిక, కార్మికుల కడగండ్లను నిరసించారు.

మురికిపేటల నిర్మూలన కోసమే కేంద్ర ప్రభుత్వంలో గృహనిర్మాణ శాఖను ఏర్పాటు చేశారు కాని 1947 కుపూర్వం అంటే స్వాతంత్ర్యం రాక ముందు కన్నా ఇప్పుడే ఎక్కువ మురికిపేటలున్నాయి పిల్ల,పాప,పిన్న,పెద్ద, ఆడ,మగా అందరూ నివసించే పశువులశాలల లాంటి 'జొగ్గీ' లే గాక రెండు కొత్తరకం మురికిపేటలను కూడా ఉండనిచ్చారు. స్వాతంత్ర్యం రాగానే న్యూఢిల్లీ—పాత ఢిల్లీ కోటకు మధ్య ఉన్న మురికివాడల నిర్మూలనానికని వేరే ఇంకోచోట ప్రత్యేకంగా నివేశ స్థలాలను నిర్ణయించటం జరిగింది. ఈ ప్రాంతం చక్కని వ్యాపార కేంద్రంగా రూపొందింది. మురికివాడల నిర్మూలనం మాత్రం జరుగలేదు. నష్టపరిహారం పుచ్చుకుని కూడా ఆ ప్రజలు మురికివాడలను వదలిపోలేదు!

ఇంక నగరంలోని పాల కేంద్రాలను గూర్చి ఈవరకు ఒకటి, రెండు సార్లు ప్రస్తావించటం జరిగింది సుమారు పదేళ్ల క్రిందట ఓ పథకాన్ని ఏర్పాటు చేయటం జరిగింది. ఈ పథకం ప్రకారం నగరంలోని పశు సంపద నంతటిని బయటకి తరలించి ఓ పాలకేంద్రాన్ని ఏర్పాటు చేయటం ఈ పథకంమీద ఎంత లేదన్నా ఓ కోటి రూపాయలు ఖర్చు అయిఉంటాయి. ఆవుల్ని, బర్రెల్ని ఆ కేంద్రాలకు తరలించటంలో ఆలస్యం జరిగినందువల్ల ప్రక్కనున్న పల్లె ప్రాంతాల నుంచి పాలు కొనాలని నిశ్చయించటం జరిగింది. దీని దోవన ఈ పథకం నడుస్తూనే ఉంది, అటు నగరంలో పశువులసంఖ్య పెరుగుతూనూ ఉంది.

ఇంక జ ... ల విషయం చాలా తీవ్రంగా ఆలోచించవలసివుంది. ఎందుకంటే ఉద్యోగాలు వెతుక్కొనేందుకు పొట్టచేత్తో పట్టుకుని రోజూ ఎన్నో కుటుంబాలు న్యూఢిల్లీకి వస్తూ ఉంటాయి. వీళ్ళంతా నాలుగడల్లో ఎక్కడపడితే అక్కడ గుడిసె వేసుకుని కాస్త అడిగే దిక్కులేకున్న (అనగా ప్రభుత్వ జమీా) చోటల్లా ఆక్రమిస్తున్నారు. ఇంతవరకు అటు వచ్చే జనాన్ని ఆపే ప్రయత్నం గాని, ఇటు దురాక్రమణలను నిరోధించటంగాని జరగలేదు. కర్మం చాలక ఎవరైనా ఆలాంటి సత్కార్యానికి పూనుకుంటే ఏ కమ్యూనిస్టులో వాళ్ల పక్షాన వచ్చి వాళ్ళనేరేదిక్కు చూపించమని అడిగేస్తారు. ప్రభుత్వ స్థలాల్ని ఆక్రమించుకున్న అతి భారీ భవనాల్ని పడగొట్టి అందుకు ప్రత్యామ్నాయ నివాసమేగాక, పరిహారం కూడా ప్రభుత్వం ఇచ్చిన సందర్భాలున్నాయి!

సరే ఇది ఇలా ఉంచుదాం. మురికివాడల నిర్మూలనానికి మన ప్రధాన మంత్రి ఏం చేసినట్లూ? దీన్ని గూర్చి ఎంతగా గప్‌చిప్‌గా ఉంటే అంత మంచిది. అసలు నిజం చెప్పాలంటే ఉన్న పేటలు చెక్కు చెదరకపోవటానికి కొత్త మురికిపేటల నిర్మాణానికి కారకులు మన ప్రధాన మంత్రే. దైనందిన వ్యవహారాలలో కేంద్రం జోక్యం ఎంతగా ఉందంటే దీనివల్ల భారత రాజధానిలో పరిపాలనమే కష్టసాధ్యమైపోతోంది. ★


త్వరలో వస్తూంది!
అనురూపా పిక్చర్సు.....
అనురాగం
దర్శకత్వం
రామినీడు
నిర్మాతలు
టి. హనుమంత రావు
డి. సూర్యనారాయణ...
ఆంధ్ర-సీడెడ్
విజయ రిలీజ్
నైజాం
వాణీ రిలీజ్
VANAJA
STUDIO Roopkalaa

అవీ - ఇవీ - అన్నీ

తమిళ చిత్రాలలో నటించే నాగేశ్వరరావు

"నేను వ్యాపారరీత్యా హైదరాబాద్ వెళ్తానన డం నిజమే. వెళ్తున్నానుకూడా తమిళ ప్రేక్షకులు నన్ను ఆదరించడంలేదని, నేను నటించే చిత్రాలు చూడడంలేదని నేను అనలేదు సంభాషణలు చిన్నవిగా ఉండి, ముఖ్యపాత్రలైతే తప్పకుండా తమిళచిత్రాలలో నటిస్తాను, హైదరాబాద్ వెళ్తున్నందువలన తమిళ సోదరుల్ని విడిచినట్లు గాదు, వారంటే నాకెప్పుడూ సోదరభావం ఉంది" అని నటుడు అక్కినేని నాగేశ్వరరావు యీమధ్య వోగోష్ఠిలోవెల్లడిచేశారు. నాగేశ్వరరావుమాట్లాడుతూ నేను నటించిన తెలుగు 'దేవదాసు' చిత్రం కన్నా ఎక్కువగా తమిళ "దేవదాసు" చిత్రం పోయిందని, తమిళ సోదరులే ఎక్కువగా ఆదరించారని అన్నారు

ఈ విందుకు వచ్చినవారిని శ్రీ కె. అరుణాచలం ఆహ్వానించారు జెమినీ గణేష్, నాగయ్య, డా. గిరి, నాగేశ్వరరావు ప్రతిభను గూర్చి ప్రశంసించారు అక్కినేని సమాధానంగా కృతజ్ఞత తెలుపుతూ పై విధంగా చెప్పి, సంవత్సరానికి నాల్గు, ఐదు చిత్రాలు నటించ నిర్ణయించుకున్నట్లు, ముఖ్యమైన పాత్రలు కలిగి సంభాషణలు చిన్నవిగా ఉంటే ఆ నాల్గు, అయిదు చిత్రాలలో లోనే తమిళ చిత్రాలకు కూడ అవకాశం యిచ్చి నటిస్తానని తెలియజేశాడు. శ్రీ పి కోదండరామన్ వందన సమర్పణతో సమావేశం జయప్రదంగా ముగిసింది

'బందిపోటు'

రాజ్యలక్ష్మీవారి వీరశృంగార జానపద తాజా చిత్రానికి "బందిపోటు" అని నామకరణం చేశారు. ఈ చిత్రంలో యన్ టి రామారావు, గుమ్మడి, రేలంగి, రమణారెడ్డి, రాజనాల, వంగర, కృష్ణకుమారి, ఇ. వి. సరోజ, గిరిజ మొదలగువారున్నారు.

రచన మహారధి, ఛాయ రవికాంత్ : నగాయిచ్, సంగీతం : ఘంటసాల, కళ . కృష్ణారావు, దర్శకుడు బి. విఠలాచార్య, అసోసియేట్ దర్శకుడు : జి. కె మూర్తి, నిర్మాతలు · సుందరలాల్ నహతా అండ్ డూండీ

దాసప్రకాశ్‌లో బి. సరోజాదేవి

ఊటిలో దాస ప్రకాష్ హోటల్‌లో బి. సరోజా దేవి వేదిక మీద నృత్యం చేసింది. ప్రేక్షకుల హర్ష ధ్వానులతో "ఓపెన్‌ఎయిర్ థియేటర్" అంతా మారుమ్రోగింది ఈ ప్రదర్శన ఒక తమిళ చిత్రం కొరకు చిత్రీకరించబడ్డది.

భానుమతి బాధ్యత

భానుమతి స్వంత ప్రొడక్షన్ భరణీవారి "లైలా మజ్ను" చిత్రం విడుదల అయి ఇప్పటికి సుమారు పన్నెండు సంవత్సరాలయింది. భానుమతి ఆ చిత్రంలో రాత్రిపూట షూటింగ్‌లో పాల్గొన్నది. పన్నెండు సంవత్సరాలనంతరం అనురూపావారి "అనురాగం" చిత్రంలో రాత్రిపూట షూటింగ్‌లో పాల్గొన్నది. నటిగా, నిర్మాతగా భానుమతి బాధ్యత గుర్తించి ఇతర నిర్మాతలతో సహకరించడం ప్రశంసనీయమైంది.

కృష్ణకుమారి స్వగృహ ప్రవేశం

ఈ నటి అడయార్‌లోని 1 వ మెయిన్ రోడ్డులో 37 వ నెంబరు ఇంటిని కొనుక్కొని ఈ నెల 14వ, తేదీ మధ్యాహ్నం శుభముహూర్తంన గృహప్రవేశం మయిందట.

తెలుగువారి ప్రతిభ

తమిళనాడులో— తమిళ చిత్రాల దర్శకత్వం వహించే శ్రీ భీమసింగ్ మన తెలుగువాడు. ఆంధ్ర ప్రదేశములో జన్మించినవాడు. దర్శకుడు శ్రీధర్ (పెళ్ళికానుక ఫేమ్) కూడ తెలుగువాడే అనీ వారి పూర్వీకులు ఏ నాడో తమిళదేశంలో స్థిరపడి పోయారని, శ్రీధర్ తండ్రి చెంగల్పట్టులో ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నాడని వదంతి. నిజమే కావచ్చు, తమిళ సుప్రసిద్ధనటుడు యం. ఆర్. రాధా తెలుగువాడే. కాని మా మాతృభాషతెలుగు, మేము తెలుగువారము అని చెప్పునే అవకాశం మన తెలుగు చిత్రపరిశ్రమ కలిగించలేదు. భీమసింగ్, శ్రీధర్ కూడా వారి ఆశయం ఫలించడంకోసం ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి, కార్యదీక్షతో చాల బాధలకు గురై ఈ నాడు తారాపధంలో ఉన్న ఉత్తమ దర్శకులుగా పేరు ప్రతిష్టలు సంపాదించుకున్నారు. ఆ విధంగానే సుమారు పదిహేను సంవత్సరాలు నాటక ప్రదర్శన లిచ్చి స్టేజిమీద నటుడుగా పేరు సంపాదించి, స్వయంకృషితో చిత్రసీమలో ప్రవేశించి, తెలుగు వారు అవకాశ మీయనందున తమిళ చలనచిత్ర పరిశ్రమలో ఏ నోటవిన్నా తనపేరుగా వినుపిస్తున్న నటుడు యం ఆర్. రాధా తెలుగువారు

'ఏ విధంగానైనా మా పేరువచ్చింది గాబట్టి వీరు మా తెలుగువారు అంటున్నారు. మా ప్రవేశ దశలో మమ్మల్ని చూసేవారే లేకపోయారు. కాని మేము కూడ తెలుగువారమే! అనడం ఆనందించ వలసిన విషయం.

53— వ పేజీ చూడండి

నామరూపాలు - 3



అసలు చిత్రం ఆంధ్ర పత్రిక వారపత్రికకు ప్రత్యేకంగా 'రూప' తీసినది.



'ఏముంది నాయనా! అంతా మిథ్య' అంటుంటారు చలమయ్యగారు.

చలమయ్యగారితో ఓ అరగంటసేపు మాట్లాడితే, ఆ అరగంటలో ఈ మాట నాలుగైదు సార్లన్నా వినిపిస్తుంది.

అది చలమయ్యగారి హితవు. అది చలమయ్యగారి హెచ్చరిక. అది చలమయ్యగారి వినాదం.

అంటే అన్నారుగానీ, తింటున్న తిండి, చదువుతున్న పుస్తకం, చూస్తున్న సినిమా, చేస్తున్న సంసారం—యివన్నీ అబద్ధమనుకోడానికి మనసెలా ఒప్పుతుంది ? ఒకవేళ ఒప్పిందిబో, ఆ తరువాత ప్రపంచంలో జీవనోత్సాహం ఎలా నిలుస్తుంది ?

కానీ, చలమయ్య గార్నైనా సంసారం చేయడం మానుకోలేదుగదా ! సిరి వలచివచ్చి తన యింట్లో పడుతున్నంత మేరకు దాన్నే పదిల పరుచుకోడంలో అజాగ్రత్త వహించలేదుగదా ! పుస్తకాల ధ్యాస అయితే లేదుగానీ, పంచాంగం చూడక తప్పదు గదా ! వినోదాలంటే తనకు సరిపడవుగానీ, హరికథ అని తెలిస్తే, పదిమైళ్ళ దూరమైనా నడిచి వెళ్ళడం పరిపాటేగదా !

చెప్పే మాటకు, చేసే పనికి పొంతన లేకపోతే అట్టి వ్యక్తిని గురించి లోకంలో విమర్శలు చెల రేగడం సహజం. చలమయ్యగారిని గురించి నలుగురూ నాలుగు మాటలనుకుంటారు. పై గుడ్డ విదిలించి భుజాన వేసుకుని భార్యా బిడ్డలతో ఆయన కాందిశీకుడిలా లింగాలపురం ప్రవేశించడం మిథ్యకాదే ! ఆనాటికి చేత చిల్లిగవ్వయినా లేని ఈ ఆసామి కాలక్రమాన అంచలంచెలుగా దారిద్ర్యాటవిని నిర్మూలించి, మెట్లు మెట్లుగా ఐశ్వర్య శిఖరాన్ని అధిరోహించడం మిథ్యకాదే ! ఇస్తున్న చేతికీ పుచ్చుకుంటున్న చేతికీ తప్ప మూడో వ్యక్తికి తెలియకుండా నిమ్మళంగా సాగించుకుపోతున్న వడ్డీ వ్యాపారం మూలంగా ఆయన — ఇంట శ్రీదేవి పాద— నూపురాల గలంగలలు వినిపించడం మిథ్య కాదే ! ఐతే ఆయన మిథ్య మిథ్య అంటున్నదేది ?

ఏది మిథ్య ? ఏది మిథ్యకాదు ?— అన్నది ఆది కాలంనుంచీ మానవుణ్ణి వెంటాడుతున్న జిజ్ఞాస. ఆ మీమాంసకు ఈ లోకంలో సజీవమైన ప్రచార సాధనంగా కనిపించే చిత్రమైన వ్యక్తి చలమయ్య గారు !

కానైతే, ఏ మాట కామాటే చెప్పుకోవాలి. చలమయ్యగారు వట్టి సిద్ధాంతి మాత్రమే!(సిద్ధాంతము చేయువాడు సిద్ధాంతి అన్నభావంలో) తన సిద్ధాంతానికి ఆయన వ్యాఖ్యానం చెప్పడు. 'అసలు తెలిసిచస్తే గదండీ చెప్పడానికి ! అదొక ఊతపదం, అంతే గానీ, దానికి మరెట్టి విశేషార్థమూలేదు— ఉండదు' అన్నది పలువురి అభిప్రాయం.

ఏమిటో మరి ! నిజము దేవు డెరుగు, నీరు పల్లమెరుగు అంటారు పెద్దలు. ఏ పుట్టలో ఏ పాముంటుందో ఎవ్వరికి తెలుసు ? చలమయ్య గారా! సామాన్యులుకాదు. సామాన్యులు కాదన్న మాటకు మాత్రం వ్యాఖ్యానాలు అనవసరం. ఆ విషయం అవగతం కావడానికి ఒకసారి ఆయన్ను ఎగాదిగా చూస్తేచాలు !

కానీ, ఆకారాన్ని గురించి చెప్పడంకంటే, మొదట ప్రయోజకత్వాన్ని గురించి ముచ్చటించుకోడం సముచితమేమోననిపిస్తుంది. ఎందుకంటే ఆకారం ఎంతటి గొప్పదైనా, అది ఈ విశాల ప్రపంచంలో ఆక్రమించే జాగా మాత్రం మిక్కిలి పరిమితం ! ప్రయోజకత్వం సంగతి అలా కాదు. అది గాలిలా దిక్కులకు విస్తరిస్తుంది. కాంతిలా దూరదూరాలకు కనిపిస్తుంది

తొడుక్కునే దుస్తులను బట్టి ప్రయోజకత్వానికి రెండు పేర్లు వాడుకలో ఉన్నాయి. మంచి

ముత్తుల్లో అది కీర్తి. అందుకు విరుద్ధమైన ముత్తుల్లో అదే అపకీర్తి!

కానీ, చిత్రమేమిటంటే చలమయ్యగారి ప్రయోజకత్వం పై రెండింటిలో ఏ కోవకు చెందినదీ కాదు. ఆయనగారి ప్రయోజకత్వం విచిత్ర వేషధారణలో ఆరితేరిన ఘటం. అందుచేతనే గావచ్చు ఆయనకు లోకంలో భూషణలూ ఉన్నాయి, దూషణలూ ఉన్నాయి.

పల్లెకూ, పట్టణానికీ మధ్యస్థంగా ఇప్పుడిప్పుడే పేటగా రూపొందుతున్న ఊరు లింగాలపురం. సదరు ఊళ్ళో వినాయకుడి గుడిదగ్గరి నుంచి బయల్దేరి పశ్చిమంగా వెళ్ళేదే కోనేటి వీధి. ఆ వీధిలో పక్షుల్లో గరుత్మంతుడిలా ఎత్తుగా కనిపించే రెండంతస్తుల కట్టడమే చలమయ్యగారి మేడ.

ఆ మేడకేసి చూచిన క్రొత్తవ్యక్తికి చలమయ్యగారిని గురించి కొన్ని ఊహలు కలగడం సహజం. అతడు చలమయ్యగారు గ్రామానికి కరణీకం చేశారని అనుకోవచ్చు. మునసబు—గిరీ చలాయించి ఉంటారని అనుకోవచ్చు; లేదా, పంచాయతీబోర్డు ప్రెసిడెంటుగా నైనా ఉంటారనుకోవచ్చు. తన ఊహలన్నీ నిజానికి ఎంత దూరంలో ఉన్నాయో తెలిస్తే— అతడు బుడుంగుమని ఆశ్చర్య సాగరంలో మునిగిపోవడం ఖాయం!

పల్లెటూరి 'పలుకూటం'లో బడిపంతులుగా పనిచేసినవారు చలమయ్యగారు.

ఆ బడిపంతులు — గిరీ ఏ పాటిది? ఆయన లోయరుగ్రేడు ఉపాధ్యాయుడు. అయిదో తరగతి దాకా చదువుకున్నట్టు ఓ యోగ్యతా పత్రం సంపాదించి, రెండు మాసాల వృత్తి—శిక్షణ పొందడానికి ప్రభుత్వమువారు పెట్టిన ముద్దుపేరు లోయరు గ్రేడు కాపీనానికి మించిన దారిద్ర్య మెలాగైతే లేదో, లోయరుగ్రేడుకన్నా తక్కువైన ఉపాధ్యాయత్వమూ లేదు. (ఉండేదికాదు— అనడం సమంజసం; ఇప్పుడసలు ఆ గ్రేడుకే పరిగణన లేదుగనుక)

ఉద్యోగం ప్రారంభమైన కాలంలో చలమయ్యగారికి లభించిన నెలసరి జీతం ఏడు రూపాయలు.

అది చలమయ్యగారి వామన స్వరూపమైతే, కోనేటి వీధిలో కనిపించే ఈ మేడ, మేడలోపలి ఇనప్పెట్టె, కొన్ని వేల రూపాయల వడ్డీవ్యాపారం భూమీ—పుట్రా, నగా—నట్రా వీటినన్నింటినీ ఏకత్వంగా కలిపి చూచినప్పుడు కనిపించేదీ చలమయ్యగారి త్రివిక్రమస్వరూపం.

అయిదున్నరఅడుగుల హ్రస్వదేహులు చలమయ్యగారు. ఆ ఉన్న లోపానికి సవరణగా ఆయనది స్థూల—శరీరం. బొద్దుమీసాలు. ఇటీవల వయసు వాటికి వెల్ల గూడా వేసి ఆయన ఆకార సౌష్ఠవానికి మరింత గాంభీర్యాన్ని సైతం ప్రోదిచేసి పెట్టింది. వల్లటి కనుబొమల నడుమ ఎఱ్ఱటి కుంకుమ బొట్టు. దుర్భేద్యమైన శిలాప్రాకారం లాంటి రొమ్ముమీద రక్తవర్ణపు కండువా రెపరెప లాడుతుండగా కిర్రుచెప్పుల కిరకిరతో ఆయన వీధంట బయల్దేరితే అబాలగోపాలానికి హడలు! ఆ బాలగోపాలమేమిటి, చలమయ్యగారిచేత వేపమండలతో మంత్రించుకుని, చింత-బరికెలతో చావుదెబ్బలు తిన్న దయ్యాలు ఎక్కడైనా కనిపిస్తే అడగండి— అవి ఆయన ప్రతాపాన్ని తప్పకుండా చెబుతాయి.

అవును మరి! చలమయ్యగారు భూతవైద్యులు. మామూలు ఆదివారాల్లోనైతే ఆయన యింటి ఎదుట తండాలు తండాలుగా విడిసి దయ్యాలు సోకిన ఆడవాళ్ళు జుత్తు విరబోసుకుని తుపిమలో తెరచాపల్లా ఊగిసలాడిపోయే దృశ్యం గుండె గట్టిదైన వాళ్ళకు వినోదకరంగానూ, మెతుపుగుండెల వాళ్ళకు భయావహంగానూ ఉండేది. ఆదివారానికి అమావాస్యగూడా తోడైతే యిక చెప్పేదేమి! మంత్రోచ్ఛాటనతో దిశలు దద్దరిల్లిపోయేవి. 'పోతున్నా సామీ! వెళ్తున్నా బాబో? ఇకనైన ఈ సరుడి జోలికి రామురా దేవుడా' అంటూ, ఆడుముకున్న దయ్యాలు అమాంతంగా కొండెక్కిపోయేవి. చలమయ్యగారి—మాట లేకుండా ఊళ్ళోతమ విద్యను ప్రదర్శించుకోడానికి ఎలాంటి కొమ్ములు—తిరిగిన గారడీ వాళ్ళకైనా దమ్ములుండేవిగావు!

చలమయ్యగారి భూతవైద్యం గురించి చెప్పడం జరిగింది. మరైతే ఆయన రాజవైద్యమాట? పదిమైళ్ళకొకటి చొప్పున ప్రభుత్వ వైద్యాలయాలు కనబడుతున్న ఈ రోజుల్లో ఏముందిగానీ, ఆరోజుల్లో ఆయన చేతిమీదైన తయారైన కట్టుమాత్ర సర్వరోగ కాలాంబుధుల పాలిటికి రుంఝుంఝూ మారుతంలా ఉపకరించేది. భుజానికి తగిలించుకొచ్చిన బటువా సంచిలోనుంచి ఆయన ఒక్కొక్క డబ్బీగా పైకి తీస్తుంటే రోగులతోబాటుగా వాళ్ళ శరీరాల్లో తావుచేసుకుని కూర్చున్న రోగాలకు గూడా గుండె లవిసిపోయేవి.

ఆ రోజు ఆదివారం గాకపోతే, చుట్టుప్రక్కల రోగాల పలుకువ గూడా లేకపోతే, చలమయ్యగారు జోస్యం చెప్పేవారు. కష్టాలు మనుష్యులకు గాక మాన్లకొస్తాయా అంటారు. వస్తే వచ్చాయిగానీ అవెందు కొచ్చాయి, ఎన్నాళ్ళుంటాయి, ఏ విధంగా సాగనంపాలి వాటిని— అనే వివరాలు తెల్సుకోడం ముఖ్యం. తాంబూలమూ, దక్షిణా సమర్పించుకుంటే, చలమయ్యగారు ఉన్నదున్నట్టుగా చెప్పేవారు. అప్పటికది ప్రవేశరుసుము మాత్రం! చలమయ్యగారు చెప్పినట్టు కష్టాలన్నీ గడిచిపోతే తదనంతరం జరగవలసిన లాంఛనాలు ప్రత్యేకంగానూ, మరింత హెంభోగానూ వుండేవి!

ఐనా చలమయ్యగారు ఒక పని చేసి, ఒక పని చేయలేదని చెప్పడానికి వీలెక్కడిది? పెళ్ళిళ్ళకు ముహూర్తాలా! బావులు త్రవ్వకోడానికి స్థల—నిర్దేశాలా! గృహ నిర్మాణాలకు శంకుస్థాపనలా! విద్యాభ్యాసానికి శ్రీకారాలా! దేనికైనా చలమయ్యగారే కావలసి వచ్చేవారు. లింగాలపురం పరిసరాల్లో ఆయనతో పనిబడని కుటుంబమే ఉండేదిగాదు.

ఇలా ముమ్మరంగా తనను చుట్టుముట్టి ఊపిరి సలపనివ్వని కార్యకలాపాల్లోనుంచి ఎలాగో తీరిక చేసుకుని బడికి వెళ్ళేవారు చలమయ్యగారు. ఆ ఉద్యోగాన్ని అదొక హాబీలా ఆయన నిర్వహించేవారు.

రంగురంగుల పూసలను దండగా కలిపి బంధించే దారం పోగులా చలమయ్యగారి బహుపాత్రాభినయంలో పాత్రకూ పాత్రకూ లంకెగా కనిపించేది వేదాంతం! రెండుచేతలా ఆర్జిస్తూ, ఆర్జించిన దానితో సర్వ సౌకర్యాలూ అనుభవిస్తూ ఏముంది నాయనా! అంతా మిథ్య, అని చెప్పగలగడం చలమయ్యగారి ప్రత్యేకత. చలమయ్యగారి బహుపాత్రాభినయాన్ని గురించి ఆశ్చర్యపడడమైతే లోకం ఏనాడో మానేసింది. నాటికి నేటికి విడంబర రహస్యంలా లోకానికి అర్థం గాకుండా ఉన్న ఆయన వేదాంత ధోరణి ఒక్కటే!

ఆ రహస్యానికి భాష్యం చెప్పగలిగిన వ్యక్తి తమలో ఉన్నాడని లోకులకు తెలియదు. అత ఊరూ లింగాలపురమే! పేరు గోపాలం!

గోపాలానికైనా ఈ రహస్యం ఒక పట్టాన తెలిసింది గాదు. ఎలా తెలిసింది? ఎట్టి పరిస్థితిలో తెలిసింది?—అనే ప్రశ్నలకు సమాధానమే ఈ కథ

* * *

గోపాలం జగన్నాథంగారి కొడుకు.

తరతరాలుగా లింగాలపురంలో స్థిరపడి కుటుంబాల్లో జగన్నాథంగారి దొకటి. ప్రతి తర లోనూ అన్నదమ్ములు పిత్రార్జితాన్ని పంచుకు భాగహారపు లెక్కలమూలంగా తన హయాం వ నరికి జగన్నాథంగారి స్థితి సన్నగిల్లిన మా నిజమే. ఐనా అనాటికీ ఊరిలో ప్రేళ్ళతో లెక్కం దగిన సంపన్నులలో ఆయన ఒక్కడు. తాతా తన చేతికి వచ్చిన కొత్తలో ఆయన విలాసాల్లో మునిగితేలి మూలద్రవ్యాన్ని హరించి కర్పూరం అగలేశాడు. పోయింది పోగా, కొంత భూమి మాత్రం మిగిలింది. కొద్దిపాటి ఉద్యోగం చేయ డానికి వీలుగా చిన్ననాటి చదువు ఆయనకు అ లాగా నిలిచింది. ఊళ్ళు విడిచి వెళ్ళి, వుద్యోగం వెలిగిం ఆ సంపాదనతో సంసారం గడుపుకునేవచ్చు వ నమ్మకం జగన్నాథంగారికి లేదు. ప్రయివింగ్ వచ్చి, ఆయన స్వగ్రామంలోనే బడిపంతులు కుదురు కున్నాడు.

అప్పటికది ఏకోపాధ్యాయ పాఠశాల. అవ కాలంలో జగన్నాథంగారు చూపిన అభివృద్ధికి సం సించి, జిల్లాబోర్డువారు ఆ పాఠశాలకు రెండ టీచరును వేయడానికి సమ్మతించారు. అందుక ఫలితంగానే చలమయ్యగారు లింగాలపురంలో కాలు మోపారు.

ఎంతగా ఒకసారి దెబ్బతిన్నా జగన్నాథంగారి ఆఖరువరకూ డబ్బుకు సంబంధించిన ఏవాదేవీల్లో పట్టింపులు—లేని మనిషిగా ఉండిపోయారు. అప్పు చేసి నప్పుకూడు తినడానికి వెనుకాడని ఉదంత ఆయన జీవితంలో ముప్పుకైనా కానరాదు. జగన్నాథంగారి భార్యకైనా, ఆయన బిడ్డలకైనా తెలిసింది సంసారం గుట్టు—చప్పుడుగా సాగిపోతోందని మాత్రమే! చేసిన అప్పులు, చేస్తున్న అప్పులు వాటిపైన పెరిగే వడ్డీ— ఇవన్నీ ఎంత పెద్ద సంఖ్యలోకి దారితీస్తున్నాయన్నది జగన్నాథంగారి మాత్రమే తెలిసిన లోగుట్టు. అది పెరుమాళ్ళు ఎరుక! కాదంటే, చలమయ్యగారి కెరుక!

జగన్నాథంగారికి అప్పుపెట్టినవారు చలమయ్యగారు. డబ్బుతో యిబ్బందిలేకుండా, జగన్నాథంగారి అవసరాలకు ఆదుకుని చలమయ్యగారు అసిస్టెంటుగా, హెడ్మాస్టరుగారి మన్ననకు పాత్రులయ్యారు.

కష్టాలు గానీ, కొరతలు గానీ జగన్నాథంగారిని చీమకుట్టినట్టయినా బాధించాయిగావు. కామన్న కాక మానదన్న దృఢ నిర్ణయాన్ని ఆయన తన జీవితానికి 'మాటో'గా చేసుకున్నారు. ఆ తరువాత తన సంతానానికి తాము మిగిలించి పోతున్న దేమన్న సింహావలోకనానికి సైతం ఆయన పూనుకున్నట్టు

—43 వ పేజీ చూడండి

అమెరికాలో ఇండియా వంటలు

కె. అన్నపూర్ణ

అమెరికా అనగానే మన ఇండియా—భోజనము ఏమియు ఉండదని, అచ్చటి ఆహారమే అలవాటు చేసుకోవాలని ఒక అభిప్రాయము వస్తుంది. మేమును ఇచ్చటకు వచ్చేముందు అదే అభిప్రాయముతో వచ్చినాము. కానీ, యిచ్చట మన ఇండియాలో దొరికే ప్రతి వస్తువును చూడగనే నాకు చాలా ఆశ్చర్యము, సంతోషము కలిగి, ఈ అభిప్రాయము ఎందుకు వచ్చినదో అనిపించినది. అప్పటినుంచి ఈ విషయము మన దేశస్థుల కందరికీ తెలుపవలెనని కుతూహలముగా ఉన్నది. కాబట్టి యిచ్చట కనిపించే ఇండియాలో తిను పదార్థములు, నాటిని యిచ్చట పిలిచే మార్పుల గురించి సూక్ష్మముగా వ్రాస్తున్నాను.


ఇచ్చటకు మేము 1962 జూన్‌లో వచ్చినాము. ఇచ్చట బియ్యము, చాలావరకు మన కూరలు దొరుకుతాయి. ఇవి అన్నియు చాలా పరిశుభ్రముగా ఉండి, ప్యాకెట్లలో వేసి అమ్ముతారు. బియ్యము పౌనులలో దొరుకుతుంది. ఈ బియ్యము పోలితిన్ (ప్లాస్టిక్) పేవరులలోను, కాగితము—ప్యాకెట్లలోను పోసి, సీలు వేసి అమ్ముతారు. నాకు అతి ఆశ్చర్యము ఏమిటంటే, ఈ బియ్యములో చూడటానికి ఒక బెడ్డ కాని, వడ్లగింజ కాని ఉండదు. ఇచ్చట బియ్యమును ఎక్కువమంది ఆహారముగా తీసుకొనకపోయినా ఖరీదు ఎక్కువ ఉండదు. ఈ ప్యాకెట్లపై ఎన్ని పౌనులు ఉండేది వ్రాసి ఉంటుంది. దానినిబట్టి మనకు కావలసినవి తీసుకొనవచ్చు.

ఇచ్చట మన కూరలు పూర్తిగా దొరకకపోయినా, చాలావరకు దొరుకుతాయి. ఉదాహరణకు : పెద్ద వంకాయలు (కొన్ని చోట్ల చిన్న వంకాయలు దొరుకును), బెండకాయలు, బంగాళదుంపలు, చిలగడదుంపలు, గుమ్మడికాయలు, క్యాబేజి, కాలిఫ్లవర్, చిక్కుడు—ఇవి ప్రతి మార్కెట్టులోను ఉంటాయి. ఇవియే కాక, మరి కొన్ని కూరలు మెక్సికను మార్కెట్టులలో దొరుకుతాయి. మెక్సికనుల ఆహారము, మన ఆహారము చాలవరకు ఒకే మాదిరిగా ఉంటాయి. ఇచ్చట చామదుంపలు, పెండలము, కంద దొరుకుతాయి. కొన్ని కూరగాయలు లేతగా ఉన్నప్పుడే కోసి, చిన్న ప్యాకెట్లలో ఉంచి, రిఫ్రిజరేటర్‌లలో పెట్టి నిల్వ ఉంచుతారు. అవియే ఫ్రోజన్ ఫుడ్సు (Frozen Foods) అని అమ్ముతారు. రిఫ్రిజరేటర్‌లలో ఉన్నంతకాలము చెడిపోవు. ఇచ్చట ఎక్కువగా బెండకాయలు, చిక్కుడు, పచ్చి—బటానీలు ఈవిధముగా నిల్వ ఉంచుతారు. వీటికిని, అప్పుడే కోసిన వాటికిని ఏమాత్రము భేదము కనిపించదు. మొదట వీటియొక్క పేర్లు ఏ విధముగా పిలిచేది తెలుసుకుంటే, పని సులువుగా అవుతుంది. మనము పిలిచే ఇంగ్లీషు పేరులకు, వీరు పిలిచే అమెరికను ఇంగ్లీషు పేరులకు కొన్నింటికి భేదము ఉన్నది. ఉదా :—మనము బెండకాయలను లేడీస్ ఫింగర్స్ అని, వంకాయలను బ్రింజాల్స్ (Brinjals) అని అంటాము. ఇచ్చట బెండకాయలను ఓక్రాను అని, వంకాయలను ఎగ్‌ప్లేంట్సు అని అంటారు. మనము పిలిచే పేరులను బెట్టి అడిగితే, వీళ్లకు అర్థము కాక, లేవని చెబుతారు. మేము యిచ్చటకు వచ్చే ముందు, ఇండియాలో చాలామంది యిచ్చట మిరపకాయలు, కారము ఉండవనియును, వాటికి బదులు మిరియాలు ఉపయోగిస్తారని చెప్పినారు. మేము నిజమే అనుకున్నాము. కానీ, యిచ్చట ఎండు—మిరపకాయలు, కారము, పచ్చి—మిరపకాయలు చాలాచోట్ల దొరుకుతాయి.

ఇక యిచ్చట మాంసాహారము గురించి నేను వేరే చెప్ప నవసరములేదు. ఇచ్చట దొరికేటంత మాంసము ప్రపంచములో యింక ఎచ్చట ఉండదేమో. అన్ని రకముల మాంసాహారములు అతి పరిశుభ్రంగా దొరుకుతాయి. కావలసినన్ని కోడిగ్రుడ్లు దొరుకుతాయి. ఇవి అన్నియు కూడా ప్యాకెట్లలో పెట్టి, రిఫ్రిజరేటర్‌లలో ఉంచి అమ్ముతారు.

ఇవియే కాక, కావలసినవన్ని పాలు, పెరుగు, మజ్జిగ, వెన్న దొరుకుతాయి. పాలు గేలనులలో అమ్ముతారు. మనకు అవసరమయిన పాలు యింటికి తీసుకొని వచ్చి యిస్తారు. పాలు మంచివి, పరిశుభ్రముగాను ఉంచి, సీసాలలోను, ప్యాకెట్లలోను సీలు వేసి ఉంచుతారు. పెరుగును యిచ్చట యోగార్ట్ (Yogaurt) అని పిలుస్తారు. అది కూడా చిన్న ప్యాకెట్లలో దొరుకుతుంది. పెరుగుకన్నా యిచ్చట మజ్జిగ చాలా బాగుంటుంది. వెన్న కూడా ప్యాకెట్లలో పౌనులలో దొరుకుతుంది. నేను చెప్పినవన్నియు ఎక్కువ ఖరీదు ఉండవు.

ఇక యిచ్చట పండ్లు, పండ్ల రసముల గురించి వ్రాస్తాను. మనకు దొరికే పండ్లు అన్నియు యిచ్చట ఉండకపోయినా, కొన్ని ఉంటాయి. బత్తాయి, అరటిపండ్లు, అనాస, కమలా ఫలములు, ఏపిల్సు, ద్రాక్ష (గింజలు ఉన్నవి, గింజలు లేనివి) పుచ్చకాయలు, దోసకాయలు, బొబ్బాస కాయలు, యింకా అనేక రకరకములయిన యిచ్చట ఉండే పండ్లు ఉంటాయి. మామిడిపండ్లు మాత్రము ప్రతిచోట ఉండవు. మిగిలినవన్నియు ప్రతిచోట దొరుకుతాయి. నిమ్మకాయలు, కొబ్బరికాయలు,



"ఆవిడ-చీర డిజైన్ చాలాబావుందికదూ!..."

చాలా దొరుకును. టొమేటోలు చాలా ఎక్కువ. ఇక్కడ అన్ని రకముల పండ్ల రసములు చిన్న చిన్న డబ్బాలలోను, ప్యాకెట్లలోను చాలా మంచివి దొరుకుతాయి. ఇక్కడివారు చాలావరకు భోజనముతో మంచి నీళ్లకు బదులు పండ్లరసమునే తినుకుంటారు. ఇక్కడ ఇన్ని ఆరోగ్యకరమైనటువంటి, బల మైనటువంటి ఆహారము ఎక్కువగా వున్నది కను కనే, ఇక్కడ ప్రజలు చాలా ఆరోగ్యముగా వుంటారు.

ఇక్కడ మనకు దొరికే సుగంధ ద్రవ్యాలు అన్నియు వుంటాయి. అనగా ఏలుకులు, లవంగాలు, దాల్చిన చెక్క, ధనియాలు, ఆవాలు, జీలకర్ర మెంతులు, పసుపు అన్నియు వుంటాయి. ఇవన్నియు, ఆ విధముగానే కాక, పొడిచేసియు కూడా వుండును. చింతపండు, బెల్లముకూడా దొరుకుతాయి.

ఇంకను ఇక్కడ మనకు దొరికే పప్పులు, పిండిలు దొరుకుతాయి. పెసలు, మినుములు, సెనగలు వుంటాయి. పెసలను "గ్రీన్ ముంగూ బీన్సు" అని, సెనగలను "చిక్కుపీసు" అని పిలుస్తారు. ఇవియేకాక గోధుమపిండి, మైదా పిండి, బియ్యపు పిండి, సెనగపిండి, గోధుమ—నూక, బియ్యపు—నూక కూడా దొరుకుతాయి. అందుచే ఇక్కడ మన ఇండియాలో చేసుకునే వంటలు అన్నియు అతి సులువుగా చేసుకొనవచ్చును. వంట చేసుకునేవారికి ఎక్కువ ఖర్చుకాదు.

ఇవన్నియు ఇక్కడ దొరుకుచున్నవంటే, చాలా ఆశ్చర్యముగా వుంటుంది. పైన చెప్పినవన్నియు అమెరికాలో ప్రతిచోటను వుండకపోయినా, పట్ట ణములలోను, ఇతర స్థలముల యందును కూడా చాలావరకు దొరుకుతాయి. శ్రద్ధతో అన్ని స్థల ముల యందును చూసిన యెడల మన ఆహారము అన్నియు దొరుకుతాయి. ఒక మార్కెట్టులో దొరకలేదని అశ్రద్ధ చేయకుండా, ఇంకొక స్థల ములో చూస్తూ వుండాలి. ఇంకా మన ఆహారములన్నియు వ్రాసిన యెడల పెద్ద వ్యాసము అవుతుందని సూక్ష్మముగా వివరించినాను.

పైన ఉదహరించిన వంట—సామగ్రి, అన్నియు చక్కనైన అట్టపెట్టెలలోను, కాగితపు పెట్టెల లోను, లేక డబ్బాలలోను పోసి సీలు వేసి, వివరముగా వాటిపైన పేర్లు వ్రాసి అమ్ముతారు. చాలావరకు ఈ పెట్టెలన్నింటిని సూక్ష్మజీవులు లేకుండా (Sterilise) చేస్తారు. అందుచే ఇవన్నియు ఎన్నిరోజులు నిల్వవుంచినా, ఆ విధముగానే వుంటాయి. ★

వనితా వాణి

అలసట—ఆప్యాయత

ప్రతి పనీ ఆడవారే చేయవలెనా, మగవాళ్లు చేస్తే తప్పా? అనిపిస్తుంది. బహుశా మగవాడి నన్న అహంకారం కావచ్చు. దువ్వెన దగ్గరనుండి షేవింగ్ బాక్సు వరకు ఆడవారిపై ఆధారపడే పురుషు లను చూస్తే, పాపం! వారి బలహీనత అనుకుని నవ్వుకుంటాము. అలాంటివారు మరి ఆఫీసులో ఎలా పని చేస్తారో ?

మిస్ రమ (కూచిపూడి)

* * *

నిజంగా స్త్రీలు భర్తదగ్గరనుండి అటువంటి చల్లటి వాక్యాలు వినటానికి ఆత్రుత చూపుతారు కాని, భర్త అది గమనించకుండా మూగనోము ధరిస్తే ? భార్య ప్రొద్దుటినుండి పిల్లలతో పనితో సతమతమయి, గంభీరముగా ఉండిన భర్తను చూసి, నెమ్మదైన స్త్రీ అయితే క్రుంగి హృదయంలోనే అణుచుకుని ఎవ్వరు చూడ నప్పుడు కన్నీటి రూపంలో అలసట బయట పడుతుంది. నోటి—దురుసుగలవా రయితే హైమ గారు చెప్పిన సూర్యనారాయణగారు, వారి భార్య లాగ సంసారం అంధకార మవుతుంది. చాల బాగా భర్తలు, భార్యలు అర్థము చేసికొనే లాగ వ్రాశారు. అందరూ ఈ వ్యాసము చదివిన వెనుక అయినా, ఒక చిరునవ్వు నవ్వి భార్యలను సంతోషపరచెదరని ఆశిద్దాము ఆప్యాయత అనే మాట చాలా విన—సొంపుగా ఉంటుంది! అలా ప్రవర్తించిన భార్యా భర్తలు స్వర్గము చేసుకొన వచ్చును తమ గృహమును.

రేఖ (కోయంబత్తూరు)

* * *

కొందరికి ఎంత పని చేసినా మెప్పు ఉండదు; ఆదరణ చూపరు. ఆటు పనితో అలసి ఉన్నవారిని సంతోషంతో పలకరించి, చేసిన శ్రమ మరచి పోయేటట్లు ఉంటే, ఎంత పని చేసినా బాధ అనిపిం చదు. మా తోడికోడలు ఒకామె ఉన్నది. ఎంత పని చేసినా, చేశారు అనే మాట లేదు. పైగా, చేసిన ప్రతి పనికి వంకలు పెడుతూ, ఇతరుల మనస్సు నొప్పిస్తుంది.

ఉ. రోహిణి (ఉప్పిపాలెం)

పొద్దున నుంచి యంత్రములా పని చేసే స్త్రీకి భర్త సానుభూతి వాక్యాలు ఎంతేనా ఆమె మీద పనిచేస్తాయి. చాలామంది భర్తలు తాము పనిలోకి వెళ్లిపోయిన తరువాత భార్యలు నిద్ర పోతారని లేదా ఇరుగు పొరుగులతో బాతాఖానీ చేసుకొంటారని అనుకొంటారు. కాని, ఆమె పడే బాధ దేవుడికే తెలియాలి. చూస్తే గాని, అర్థ మవదు. అలా అని, స్త్రీలే కష్టపడుతున్నారని కాదు. పురుషులు నాకు తెలిసిన మట్టుకు చాలా మంది ఈ పనికన్నా ఆడజన్మే నయమనే వాళ్లని చూచాను. ఎక్కువగా కష్టపడేది స్త్రీ. మాతృ స్థానం చాలా కష్టతరమయినది. పెద్దవాడి చదువు మొదలు చంటివాడి పాలదాకా ఆవిడే చూసుకోవాలి. గృహిణిగా, భర్తకు ఏమేమి కావాలో చూస్తూండాలి. బాధ్యతలు—బరువులు ఈమెకి ఎక్కువగా ఉంటాయి. అలాంటప్పుడు భర్త సానునయ వాక్యాలతో ఆమె కష్టమునంతా మరచి పోతుంది.

పేరి భానుమతీ శాస్త్రి (బిలాస్‌పూరు)

* * *

నిర్మల—చైతన్యముతో కూడిన యానందమే జీవిత పరమావధియై యున్నది. అసలు ప్రేమ, ఆప్యాయత లేనిదే ఆనందమునకు మనసులో తావుండదు. సుఖదుఃఖముల ప్రసారమునకు మనసు బ్రాడ్‌కాస్టింగ్ స్టేషన్‌వంటిది. కాబట్టి మధురమైన జీవితము గడుపవలయు నన్న మానసి కానందము తప్పనిసరిగా నుండవలెను. ఎంతటి అల సట, విసుగుతో నుండిన మనసునైనను ఆప్యా యతతో కూడిన కొద్ది వాక్యములతో రంజింప జేయవచ్చుననుట నిజమే.

దుర్గా వీరలక్ష్మి (నౌపడా)

పెద్దల జోక్యం

మాకు తెలిసిన కుటుంబములో కూడ ఇట్లాగే జరిగినది. వాళ్లు 3 నెలల్లోనే తెలుసుకుని సుఖపడు తున్నారు. ఇప్పటి జంటలు ఇది చదివి అయినా తొందరలో బాగుపడతారని ఆశిస్తున్నాము.

కె. సుబ్బులక్ష్మి (అనుమంచిపల్లి)

అప్పడాలూ—వడియాలూ

పెళ్లి సంబంధాలు, మగవారిమీద లేనిపోని అపో హలతో వ్యాసాలు వ్రాసి కొంతమంది సోదరీ మణులు చాల చికాకు కలిగించారు. అటువంటివి ప్రతి ఇంట్లో తప్పకుండా ఉండే విషయాలే కదా! అందువలన పత్రికలో ప్రచురించటంవల్ల ఈ ప్రయోగం ఏమిటో నా కర్థం కావటల్లేదు. ఆ చికాకు వల్లనే చాల రోజుల తర్వాత పత్రిక చదవటం మొదలుపెట్టాను. నిజంగా వనితావాణి మేలు కొంది. ప్రభా కృష్ణమూర్తిగారి రచనల వంటివి మరికొన్ని, సోదరీమణులు ప్రచురించి వనితా లోకంకు వెలుగు తెస్తారని ఆశిస్తాను. మా ఇంట్లో నలుగురమే ఉన్నా, బొగ్గులకి చాల ఖర్చవు తోంది. ముఖ్యంగా ఆమెగారి కుక్కర్ పద్ధతి నాకు చాల నచ్చింది.

కుమారి కె. వి. కె. దుర్గ (హైదరాబాద్)

వంటా—వడ్డనా

వంటా—వడ్డనా వ్యాసము నాకూ, మా ఇంటి లోని వారికీ ఎంతో నచ్చినది. అందులో రచయిత్రి ఎంతయును అభినందనీయులు. మా అమ్మగారు రోజుకు ఇరవై మందికైనా వండి వార్చగలరు. కాని, వడ్డనప్పుడు కాళ్లు చేతులు వణకడము మొదలు పెడుతాయి. అందువలన నేను, మా అక్క వడ్డించడము, తిన్న చోటు శుభ్రము చేయడము జరుగుతూంటుంది.

టి. బి. సాయికుమారి (అనంతపురము)

* * *

సహజంగా ఆడవాళ్లందరికీ అనుభవంలో ఉండేది వంటా—వడ్డనా. కొందరికి వంట అంటే భయం. మరికొందరికి వడ్డన అంటే గుండెల్లో దడ. వండినా, వడ్డన అంటే భయపడేవాళ్లు వడ్డిస్తూ ఉంటే, భోజనం చేసేవాళ్లు మొహ మాటస్తులు అయితే, ఇక చూడండి అవస్థ. పిల్లకి అడిగి వడ్డించడం చేతకాదు. వాళ్లకి అడిగి పెట్టించు కోవడానికి సిగ్గు, మొహమాటం. ఆఖరికి మిగిలేది తిన్న వాళ్లకి కడుపులో రామరామ. ఆపై వడ్డిం చిన వాళ్లని మనస్సులో తిట్టుకోవడం. అందుచే వంటా—వడ్డనా—రెండూ రావాలి. నాలాటి వడ్డన చేతకానివాళ్లకు ఈ వ్యాసం ఉపయోగిస్తుంది.

వనితా వాణి

మరి వంట అవుతూవుండగా వడ్డించెయ్యి అంటూ భోజనానికి వచ్చేవాళ్లకి ఎలాగా అని ?

లక్ష్మీ మహావ (చక్రధర్‌పూర్)

*   *   *

పి. సావిత్రిగారు వ్రాసిన వంట — వడ్డన అనే వ్యాసం చదవగానే నా మనసు సగం మారిపోయింది.

బి. సత్యావతి (జగిత్యాల)

సౌందర్యపోషణకు

గోళ్ళ పోషణ. విమర్శ వ్రాసిన సోదరి ముఖంలో పెరుగు రోమనివారణకి గాను చిన్న చిట్కా చెప్పారు. కానీ, దాన్ని ఇంకొంచెం విపులంగా వ్రాసివుంటే బాగుండేది. "రెండు చెంచాల పిండిలో" చెంచా పసుపు కలపమన్నారు కానీ, రెండు చెంచాల పిండి, ఏం పిండో చెప్పలేదు.

సోదరీ ! శ్రమ అనుకోకుండా, ఇంకోసారి వివరంగా 'చిట్కా' సంగతి చెప్పమని కోరుచున్నాను. ఎన్ని రోజులనుండో ఎదురు చూస్తున్న సమస్యను ఈ రోజు ఈ సోదరి తీర్చేశారు. అసలు సోదరి యొక్క పేరుకూడా వేయలేదు. దయచేసి నా ఈ సందేహాన్ని తీర్చగలరని ఆశిస్తున్నాను....

సి. వసంతకుమారి (అరసీకెరే)

వంటచేయటంలో జాగ్రత్తలు

10—5—63 సంచికలో వంగల హేమలత గారు కాకరకాయకు "ఉప్పురాచివుంచి పిడిస్తే పసర పోయి చేదు తగ్గుతుంది" అని వ్రాసివారు పై నుదహరించిన దానిని విపులముగా తెలియ చేయ గోరుతాము. మేము కొన్ని దినముల క్రిందటనే ఇంటిదగ్గర ఒక వంట—మనిషిని నియమించి వంట ప్రారంభించాము. ఎక్కువ శ్రమ లేకుండా సులువుగా రెండుమూడు కూరలు చేయువిధము మీ (మా) పత్రికా ముఖమున ఎవరైన తెలియ చేసిన కృతజ్ఞులమై ఉంటాం.

బ్రహ్మ చారిత్రయము (ధంతరి)

దాంపత్యజీవితంలో రాజీ

కలలు కనడం తేలికే. ఆ కలల్లో జీవితం రక రకములైన రంగులతో విరాజిల్లుతూ ఉంటుంది. కానీ, అది వాస్తవానికి వచ్చేటప్పటికి 'కలలు కల్లలే' నని అనుభవమవుతుంది. కనుక స్త్రీగానీ, పురుషుడు గానీ సార్థకంలేని కలలుకంటూ ఉన్నందు వలన ప్రయోజనంలేదు. ప్రతివ్యక్తికి వచ్చే కలలో అన్నీ నిజమవుతాయనే మాట అబద్ధం. కనుక సోదరి వ్రాసినట్లు స్త్రీలో గానీ, పురుషునిలో గానీ, అన్నీ సుగుణాలు యెక్కడో నూటి కొక్కరికి ఉంటాయి. భగవంతుడు ప్రతివ్యక్తికి యేదో లోపము చేస్తూంటాడు. అది గ్రహించకపోతే సహచరులను ప్రేమించలేకపోవటం, అనవసరమైన ఆవేదనలతో బాధపడడం జరుగుతుంది. కనుక స్త్రీ గాని, పురుషుడు గాని దాంపత్యజీవితములో ఒకరి నొకరు అర్థంచేసుకోవాలంటే, మనమేదో త్యాగంచేస్తున్నామనే భావము వదలి 'ఇది మన ముఖ్య కర్తవ్యం' అని అనుకుంటేనే ఆ జీవితం మూడు పూవులూ ఆరు కాయలుగా ఉంటుంది. ముఖ్యముగా చూపులో, మాటలో, మన్నన కనిపించి నప్పుడే ఎవరికైనా మానసిక పరిపూర్ణత సిద్ధిస్తుంది.

కుమారి దేవరాజ కళావతి (తిరుపతి)

*   *   *

భార్యా భర్తలు వివాహానికి ముందు ఒకరి కొకరు పరిచయం లేనందువలన ఇలాంటి అపోహలకు, మనస్పర్థలకు దారితీయొచ్చని రచయిత్రి ఉద్దేశ్యమైతే, ప్రేమ—వివాహాలలో కూడా యిలాంటివెన్నో చూస్తున్నాంకదా ! వాటికి ఈ కారణాలు వర్తించవుకదా మరి ! అలాంటప్పుడు వారు చెప్పినది మూలకారణం కాకపోవచ్చు.

కంఠంనేని కల్పనాకౌముది (వెల్లటూరు)

అందమూ-ఆకర్షణా

వనితాలోకంలో అందమూ— ఆకర్షణా పి. ఛాయగారు బాగా వ్రాశారు.

గుండుమళ్ల సుభద్రారెడ్డి (శ్రీకాకుళం)

★



తామర కొలను

కన్నడ మూలం
త్రివేణి

అనువాదం
శర్వాణి



జరిగిన కథ

ఆఫీస్ ఉద్యోగి కృష్ణమూర్తి, అతని తమ్ముడు రమేశ్ వైద్యవిద్యార్థి. భార్యపేరు శాంత. నాగా పెరిగిన చనువువల్ల రమేశ్ వదిన శాంతకు తలనొప్పి బాధకలిగి ఎన్నిమందు లిచ్చినా తగ్గక చివరికి ఆస్పత్రిలో మరణిస్తుంది. ఆమె మరణంతో రమేశ్ పిచ్చిపట్టినంతగా ఆవేదన పొందుతాడు. అన్న బలవంతం మీద రమేశ్ బొంబాయిలో ఉంటున్న డా. శివగిరి దగ్గరికి వెళ్తాడు. శివగిరి భార్య రత్న సాన్నిహిత్యంలో రమేశ్ ఆత్మీయతను సంపాదించుకుంటాడు.

8

"ఓహో కర్మ సిద్ధాంతానికి మీ రిచ్చే విలువ ఇంతే నన్నమాట."

"మీ ఒక్కరికే మాత్రం ఆ సిద్ధాంతం అన్వయించదు."

"ఏం ?"

"మీ మీదున్న అభిమానమే దానికి కారణం."

చేతిలో చేయి వేసుకుని లోపలకు వచ్చిన పార్సీ దంపతులవైపు చూస్తూ రత్న "వెడదాం" అంది.

రమేశ్ యాంత్రికంగా బయలుదేరాడు.

ఈవిధమైన నివేదనవల్ల తాత్కాలికంగా హృదయం తేలికపడినట్టనిపించినా భవిష్యత్తులో ఎదర్కోవలసిన మహా విప్లవం రత్నను భయపెట్టింది.

రమేశ్ ఎన్ని రోజులని తమ ఇంట్లో ఉండగలడు ? ఈరోజు కాకపోతే రేపు, ఎప్పుడో ఒకప్పుడు, అతడు వెళ్ళవలసినవాడే కదా ! ఎప్పటి విషయమో ఇప్పటినుండి ఆలోచించి మనస్సు పాడు చేసుకోవటం ఎందుకని రత్న అనుకున్నా, ఆరోజు తెచ్చిపెట్టే వ్యథ భయంకర స్వరూపం దాల్చి ఆమెను బెదరించింది.

రమేశ్ ఏం ఆలోచిస్తున్నాడోనని అతనివైపు చూసింది.

రత్నలా రమేశుడికి తన అంతరంగాన్ని పెకలించవలసిన అవసరమే లేదు. అతని హృదయం బంధన రహితమైనది.

ఆవిధమైన సంఘర్షణనుండి అతడైనా తప్పించుకున్నందుకు రత్న—మనస్సు సమాధాన పడింది.

అంతరాత్మతో యుద్ధం చేస్తూ పరధ్యానంగా నడుస్తున్న రత్నను రెండుమార్లు రమేశ్ హెచ్చరించాడు. ఇంకోమారు పక్కన వస్తున్న కారును చూసుకోకుండా రోడ్డు దాటబోతున్న రత్న భుజం పట్టుకుని నిలిపి, మెల్లిగా గద్దించాడు.

"ఇది మైసూరు కాదు రత్నా, బొంబాయి."

రత్న తేరుకుని "ఏమిటి ?" అంది.

"ఇన్ని రోజులూ మీరు నాకు ట్రాఫిక్ గురించి హెచ్చరిక చేసేవారే; ఈరోజు నేను మిమ్మల్ని హెచ్చరించాల్సి వస్తోంది"

"కారుకింద పడి చావాలని నా నొసట రాసి ఉంటే, ఎవరేం చెయ్యగలరు ?"

తను అన్నమాటలోనే ఉన్న ఘాటుమాటకి

చెప్పుతున్న రత్నపైన రమేశుడికి బాగా కోపం వచ్చింది. అప్పటిదాకా తన చేతిలో ఉన్న రత్న చేతిపట్టును మరింత బిగించాడు.

"ఇహ జాగ్రత్తగా నడుస్తాను" అంటూ చెయ్యి విడిపించుకుంది రత్న.

దోవలో నడుస్తున్న ఓ చిన్నపిల్లను చూడగానే రత్నకు ఇంట్లో ఉన్న ఆశ గుర్తుకొచ్చింది దాంతో అడుగులు కూడా వేగంగా పడసాగాయ్.

రమేశుడితో స్నేహమూ, ఆత్మీయతా బలపడి నట్టు అనిపించగానే, రత్న అతడి నుండి దూర మవాలని ప్రయత్నించింది. అతడి స్నేహాన్ని ఆమె కోరుతున్నా, కేవలం స్నేహంతోనే తృప్తిపొందక ఇంకా ఏదైనా కావాలని కోరుకునే తన మన స్సును మొదటి నుండి తన ఆధీనంలో ఉంచు కోవటమే ఇద్దరికీ మంచిదని ఆమెకు అనిపించింది.

జీవితంతో అంత ఎక్కువ పరిచయంలేని రమేశ్, భవిష్యత్తుని గురించి అంతగా ఆలోచించే వాడే కాదు. రత్న స్నేహ సౌజన్యాలు తనకు దక్కాయి. అది అతని మనో మందిరపు మొదటి మెట్టు. అక్కడ అడుగుపెట్టిన అతడి కోర్కె—ఆమె స్నేహ విశ్వాసాలను ఎప్పటికీ తన విగా చేసుకోవాలనే వరకూ పోయింది.

రత్న స్నేహ విశ్వాసాలు ఇప్పటికేమో అతనివే కాని, అవి తనొక్కడివే కావాలనే ఆకాంక్ష అత డిలో చెలరేగింది. దానిని సాధించలేని తన జీవితమే వ్యర్థ మనిపించిం దతనికి.

పైకి ఎక్కిన కొలది అగాధంలోకి పడిపోతా నన్న ఊహే కలగలే దతనికి.

శేషగిరి—ఇంటిలో రెండు రోజులుండి వెళ్ళిపో వలసిన అతిథి తను. కాని, ఏ విషయాన్ని ఆలోచించ లేని అతడి ముగ్ధ మనసు, ఇంకొక మనసనే గాలంలో చిక్కుకున్నప్పుడు భవిష్యత్తును గురించి ఆలోచించాలన్న ప్రయత్నమే చేయలేదు.

కాని, పగలూ రాత్రీ ఇదే ఆలోచనతో కొలిమి లోని ఇనుములా కాలిపోతోంది రత్న. తనకు భర్త నుండి ఏవిధమైన రక్షణ కాని, సాంత్వనం కాని దొరకదని రత్నకు బాగా తెలుసు. ఆమెకు ఆసరా ఆశ ఒక్కతే.

కాని, తన విషయాలకన్నా రమేశుడిని గురించిన బెంగే ఎక్కువగా ఉంది రత్నకు. అతడు అసలే దెబ్బతిన్నవాడు. చిన్నప్పటినుండి ఎంతో గారాబంగా పెరిగిన అతడికి, అనుకోకుండా తగిలిన వదిన— చావు దెబ్బతో అంతవరకూ ఉన్న శాంతి సౌఖ్యాలను కోల్పోయి జీవితంలోనే ఏ ఆసక్తి లేకుండాపోయింది

మునుపటిలా జీవితంలో ఆసక్తి కలిగించాలనే ఆశతోనే పెద్దవాళ్లు అతడిని బొంబాయి పంపారు.

వారి ఆశలు ఫలించేటట్టే ఉన్నాయి.

రమేశ్ ఇప్పుడిప్పుడే జీవితంలో ఆసక్తిని కన బరుస్తున్నాడు. కాని, ఈ ఆసక్తి పరిణామంపైపు అతడి దృష్టి పోనేలేదు.

తెల్లవారాక పయినా స్వప్నాన్నుండి మేల్కొనక తప్పదుకదా !

అలా అని రమేశుడి విషయంలో ఉదాసీనంగా ఉండలేకపోయింది రత్న. దీనికి మారుగా అతడిమీది ప్రేమ, కరుణ, విశ్వాసాలు రెండింత లయ్యాయి.

ఒక శుక్రవారం రత్న:

"ఈరోజు మహాలక్ష్మి దేవాలయానికి వెడదాం" అంది.

"నాకు దేవుడంటే భక్తి లేదు."

"దేవుడు కాదు—దేవత—" అంటూ సరి దిద్దింది రత్న.

దేవుడిమీది భక్తితో కాకపోయినా, రత్నతో వెళ్ల వచ్చును కదా అని ఒప్పుకున్నాడు రమేశ్.

"ఆశా! గుడికి వెడదాం రా" అని పిల్చింది రత్న.

ఆటలో మునిగిపోయిన ఆశా రానంది.

ట్రాము, బస్సుల రద్దీనుండి దూరంగా ఉంది దేవాలయం. దేవాలయ ప్రాకారం దగ్గరకు రాగానే అక్కడ పూలు, అగరువత్తులు, కొబ్బరికాయలు అమ్ముతున్న పిల్లలు వీళ్లను పిలువసాగారు.

రమేశ్ ఒక పిల్లను చూపి "అక్కడ కొందాం" అన్నాడు.

రత్న పూజా సామగ్రి తీసుకొంది.

దేవాలయంలోకి వెళ్లేముందు రత్న:

"మీరు ఆ అమ్మాయి దగ్గరే ఎందుకు కొనా లనుకున్నారో తెలుసా ?"

"చెప్పండి."

"ఆ అమ్మాయి మిగిలినవారికన్నా అందంగా

ముగ్గురు ప్రతిభావంతులు కారెక్కి—తొంభై మైళ్ల స్పీడులో వెళ్ళిపోతున్నారు. దారిలో ఒకతనికి తలుపేదో సరిగ్గా పడనట్లనిపించి తెరిచి గట్టిగా వేశాడు.

"ఎవడోయ్ కారెక్కింది?" అని అరిచాడు డ్రైవర్.

కె. వి. ఎస్.

ఉంది. ఇప్పుడయినా ఒప్పుకుంటారా—సౌందర్యం అందరినీ ఆకర్షిస్తుందని"

దేవాలయంలో పూజ చేయించుకుని బయటకు వచ్చా రిద్దరూ.

"దేవిని ఏం కోరుకున్నారు?" రమేశ్ అడిగాడు.

"సముద్రం దగ్గరకు వెడదాం. అక్కడ అంతా చెపుతాను." అంది రత్న.

దేవాలయం వెనుకభాగంలో రాళ్లకు కొట్టుకుని హోరు పెడుతున్న సముద్రందగ్గరకు వెళ్లా రిద్దరూ. ఎండిన ఆకుపచ్చ రంగులో నున్న రాళ్ల మీద నడిచి కొంతదూరం వెళ్లారు.

రత్న తొడుక్కున్న ఎత్తు మడమల జోళ్లు పాచికట్టిన రాతి మీదికి అడుగు పెట్టగానే, జారి రత్న పడబోయింది. రమేశ్ ఆమెను గట్టిగా పట్టుకున్నాడు.

"వదలండి; ఇక జాగ్రత్తగా వస్తాను" రత్న విడిపించుకోబోయింది.

"మీరు పడి, కాళ్లు విరక్కొట్టుకుంటే నాకే కదా చెడ్డపేరు" అన్నాడు రమేశ్.

"మీకెందుకొస్తుంది చెడ్డపేరు ?"

"మీరు నాకోసమే ఇలా వస్తున్నారు. నావల్ల మీకు కష్టం కలగరాదు."

రత్న ఒక్క నిముషం ఆగి,

"మనస్సు భగ్నమయ్యేటందుకన్నా, కాళ్లు విరగటమే మంచిది" అంది.

రమేశ్ తన చేతి పట్టు వదల్లేదు. ఆమె మాటలు తనకు వినిపించనట్టే నటించాడు. ఇద్దరూ నెమ్మదిగా నడుచుకుంటూ వెళ్లి వీళ్ల మధ్యలో ఉన్న ఓ రాతిపైన కూర్చున్నారు. సముద్రపు నీరు రాతికి కొట్టుకొని మళ్లీ తొందరగా వెనక్కు వెళ్లిపోతోంది.

వాళ్లలాగానే మరింకెంతోమంది అక్కడి రాళ్ల పైన కూర్చుని ప్రకృతి—సౌందర్యాన్ని తిలకిస్తున్నారు.

వాతావరణం అకస్మాత్తుగా గంభీరంగా మారి పోయినట్టు అనిపించి రమేశ్ :

"దేవిని ఏం కోరుకున్నారు?" అని అడిగాడు.

ఇసుకలో తలదూర్చి వాస్తవికత నుండి పారిపోవా లనుకునే నిప్పుకోడి—బుద్ధిలాంటిది రమేశుడిది.

"అది నా రహస్యం, మీ కెందుకూ ?"

"నాకు చెప్పరానిదా ?"

"అలా అని కాదు గాని, మీరు అపార్థం చేసు కోరు కదా ?"

"చేసుకోను; చెప్పండి."

"రమేశుడికి మంచి బుద్ధిని ప్రసాదించు తల్లీ!" అని వేడుకున్నాను."

రమేశుడు కోపంతో అలిగి దూరంగా జరిగి కూర్చున్నాడు

"నాలో అంత చెడ్డబుద్ధి మీకేం కనిపించింది ?" రమేశ్ అడిగాడు.

"ఈ సముద్రం ఎంతవిశాలంగా ఉందో, మీ చెడ్డబుద్ధి కూడా అంతే విశాలంగా ఉంది."

రమేశుడు, అస్తమిస్తున్న సూర్యుడివంక చూస్తూ:

"నాలో కొంచెం కూడా మంచి బుద్ధి లేదంటారా ?" అని అడిగాడు.

"ఊహుఁ .... లేదు."

"పోనీ ఆ చెడ్డబుద్ధు లేమిటో చెప్పండి. కనీసం సరిదిద్దుకోవటానికి ప్రయత్నిస్తాను."

"చెప్పనా .... మొదటిది .... " అంటూ, రత్న వేళ్లు మడిచి చెప్పసాగింది.

"మీది అతి సున్నిత హృదయం. ఇంత మృదు హృదయమైతే, జీవితంలో మనకు తగిలే దెబ్బలకు తట్టుకోలేం. మన మనసు—ఇదిగో ఈ రాయిలా ఉండాలి. అలలు ఎంత జోరుగా కొట్టుకున్నా ఈ రాయి పగిలిపోదు."


"సరే, రెండోది" ఉత్సాహంగా అడిగాడు రమేశ్.

"మీరు అందర్నీ చాలా తొందరగా నమ్మేస్తారు. కొంచెం మంచిగా మాట్లాడినంతమాత్రాన ఎవరి నైనా మంచివాళ్లనుకోవడం పొరబాటు. కొస నాలిక నుండి వచ్చే పలుకులను హృదయాంత రాళంలో నుండి వచ్చాయని భావించటం మంచిది కాదు."

"సరే. మూడవది ?"

"మీరు చాలా సెంటిమెంటల్ మనిషికి భావు కతా కావాలి. కాని, జీవితంలో అదే ప్రధాన పాత్ర వహించరాదు. ఆఖరిది: మీరు వదిలిపెట్టా లను కుంటున్న వైద్య వృత్తిని మళ్లీ స్వీకరించాలని నా కోరిక. మొదటి మూడు లోపాలను క్షమించినా ఈ

—39 వ పేజీ చూడండి



జరిగిన కథ

బెలూన్‌లో ప్రయాణ విధానం కనిపెట్టిన ఫాన్ఎగ్‌బర్గ్, ఆయన మిత్రుడు పాల్ టేర్ షెల్డ్, ఇతని బావమరిది మారిస్ స్పీడార్, పని మనిషి ఫిలిప్పిన్‌లు బెలూన్‌లో ధ్రువయాత్రకు బయల్దేరుతారు. గ్రీన్‌లాండ్‌కు తూర్పుగా ఉన్న ద్వీపం చేరాక ఒకరోజుపాటు నీటిమీద ప్రయాణం చేస్తారు. వారిని నీటి సింహాలు ఎదుర్కొంటాయి. వాటిని జయించి కొన్ని రోజులకు ధ్రువం చేరుకుని తిరుగు ప్రయాణం ప్రారంభిస్తారు. దారిలో వారికి ఓ నౌక ఎదురౌతుంది. దాని అధికారి ఎడ్వర్డ్ బర్లెట్‌తో పరిచయం సంపాదించుకుంటారు. బర్లెట్ సేవకుడొకడు రహస్యంగా బెలూన్ యాత్రికులదగ్గరికి వచ్చి, బర్లెట్ ముఠా బెలూన్‌మీద దాడి చేయదల్చుకున్న విషయం చెప్తాడు.

6

అయిదు తుపాకులు ఒకసారి ప్రేలాయి; దొంగలు ఎక్కడి వారక్కడే ఆగిపోవలసివచ్చింది. కాని, ప్రతీకారంగా తమ తుపాకులు కాల్చారు. వెంటనే బాధతో నిండిన ఒక కేక వినిపించింది.

పాల్ తన తుపాకి వదిలి రివాల్వర్ తీసుకుని దొంగలవైపుగా దానిని ప్రేల్చాడు అయితే లేచి నుంచుని గురిపెట్టాడేమో బర్లెట్ కంటపడ్డాడు-బర్లెట్ కాల్చిన రివాల్వర్ గుండు అతని కణతకి రాసుకుంటూ వెళ్లింది.

పాల్‌కి బలంకన్నా చురుకుదనం ఎక్కువ. ముందుకి దూకి బర్లెట్ రివాల్వర్ పట్టుకున్న చేతిని బలంగా మెలిపెట్టటంతో అతను నొప్పితో మూలిగాడు. అదే సమయానికి ఫాన్ఎగ్‌బర్గ్, నావికుడు తమ రివాల్వర్‌లు ఇతని మీదకు గురిపెట్టారు. ప్రేల్చబోతూ ఉండగా పాల్ నివారించాడు.

"వద్దు!" అని అరిచాడు. "ప్రాణాలతోనే బందీ చేద్దాం!... వాడు తీసుకొస్తే కట్టివ్వొచ్చు!"

బర్లెట్‌ని చేతులతోనే నిర్బంధించి పడతొయ్యాలని చూశాడు

కాని అతను చాలా బలవంతుడు. తీవ్రమయిన పోరాటం ప్రారంభం అయింది. దీని పర్యవసానం ఎలా ఉండేదో చెప్పలేము-ఇంగ్లీషు నావికుడు కల్పించుకొనకపోతే; పాల్ ప్రత్యర్థిని సునాయాసంగా బోల్తా కొట్టించి, చిటికలో కట్టి పారేశాడు. బర్లెట్‌ని ఇలా నిర్బంధించి తక్కినవారి సంగతి ఏమిటా అని చూడగా ఇద్దరు మరణించినట్లూ, మూడవ వాడు కొనఊపిరిలో ఉన్నట్లూ తెలిసింది. ఈ యుద్ధంలో దెబ్బలేమీ తగలకుండా తప్పించుకున్నవాడు బర్లెట్ ఒక్కడే.

అసలు, తుపాకులు ప్రేలుతున్నప్పుడు బాధగా అరిచినదెవరు? పాపం, ఫిలిప్పిన్! అతని కుడిభుజానికి గాయం తగిలింది.

చనిపోయిన వారి ఆయుధాలన్నిటినీ సేకరించి, బర్లెట్ కట్లు సరిగ్గా ఉన్నాయో లేవో చూసుకుని అందరూ బెలూన్ వైపుకి వెళ్లిపోయారు. ఫాన్ఎగ్‌బర్గ్, మారిస్‌లు ఫిలిప్పిన్‌కి చికిత్స చేస్తూ ఉండగా పాల్ దొంగల నాయకుడివి కాళ్ళ బంధాలు నడలించి—తేలికగా నడిచేందుకు - రివాల్వర్‌తో భయపెడుతూ తోలుకువచ్చాడు

అందరూ బెలూన్ క్రిందిపెట్టెచేరుకున్నారు. పాల్ బర్లెట్‌ని కాపలా చేస్తూ ఉండిపోయాడు. ఫిలిప్పిన్‌ని మరొక గదిలోకి తీసుకుపోయి అతని గాయం పరీక్షచేశాడు ఫ్రెడరిక్.

అదృష్టవశాత్తు అది ప్రమాదకరమయిన గాయం కాదు. గుండు ఓరగా దూసుకుపోవటం వల్ల, కండ మాత్రమే దెబ్బతింది. తుపాకిగుండు లోపల దిగపడకపోవడంతో అసలే కష్టం లేకుండా పోయింది. ఫ్రెడరిక్ కష్టం లేకుండానే కట్టు కట్టకలిగాడు. ఫిలిప్పిన్ మాత్రం బెంగపడిపోయి ఏడుపుగా అన్నాడు:

"లాభం లేదు బాబూ, నా పని ఆఖరే! చూశారా అన్ని దెబ్బలూ నాకే తగుల్తాయి!...అంతా వింతగా ఉంది!"

ఫాన్ఎగ్‌బర్గ్ అతన్ని సముదాయించి, కుదటపరిచి మిగతా వారితో అన్నివిషయాలూ చర్చించేందుకు వెళ్లాడు; అంటే, నావమీద వారిని ఏవిధంగా రక్షించవలసిందీ, దీనికి కావలసిన ప్రయత్నాలు ఏ విధంగా జరపవలసిందీ నిర్ణయించటానికి.

అందుకని, తమ పక్షంగా ఉన్న నావికుని ప్రశ్నించారు. అతనేమో, నావమీద ఆరుగురు నావికులు

టి. సి. : ఏయ్ ఏమిటీ పాత టికెట్?

ప్రయాణీకుడు: నిన్నటి రైలుకోసం వచ్చాను.

సి. భానుమతి (రామవరం)

చాలా గట్టివారనీ, ప్రస్తుతం మాత్రం పూర్తిగా అలిసిపోయి ఉంటారనీ చెప్పాడు. వెను వెంటనే ఆలస్యమేమీ లేకుండా పడవలో నావ చేరుకుని నిర్బంధితులని విడిపించాలన్నాడు.

పాల్, ఫ్రెడరిక్‌లకి ఈసూచన నచ్చింది. నావికులు తాగి తందనాలాడిన తర్వాత అలిసిపోయి గాఢ నిద్రలో మునిగిఉన్నప్పుడు కాక మరే సమయంలో తమ కర్తవ్యం నెరవేర్చుకొనగలరు? ఈ పనికి ఎందరు వెళ్లాలని ఆలోచించారు. ముగ్గురు చాలేమో ననిపించింది. ఫిలిప్పిన్ ఎలాగూ గాయపడ్డాడు, పాల్ ఏమయినా తన బావమరది ఈ దాడిలో పాల్గొనటానికి వీల్లేదన్నాడు. ఇవన్నీ అలా ఉంచి, బర్లెట్‌ని కాపలా కాసేందుకు ఎవరయినా ఉండాలి; తమ జట్టున్న నావికుడు సయితం ముగ్గురు వెడితే చాలునన్నాడు.

బందీలను విడిపించే యత్నంలో తనూ పాల్గొనాలని మారిస్‌కి ఉంది. కాని, బెలూన్‌వద్ద తను ఉండటం ఎంత అవసరమో గ్రహించాడు. అక్కడే ఉండిపోవటానికి ఒప్పుకున్నాడు. చాలా జాగ్రత్తగా ఉండమని హెచ్చరించారు ఫాన్ఎగ్‌బర్గ్, పాల్ లిద్దరూ. కావలసిన ఆయుధసామగ్రి తీసుకుని నావికునితో బయలుదేరారు. బర్లెట్ వారితో తనని విడిపించవలసినదిగా మొరపెట్టుకున్నాడు. కాని వారు అతన్ని పట్టించుకోలేదు. అతను ఎంత పిరికివాడో తెలుసుకున్నారు.

పడవకోసం వెతకగా తేలికగానే దొరికింది. సముద్రం ఆటువల్ల నేల మీద ఉంది; ఎలాగయితేనేమి కష్టపడి నీటిలోకి తోశారు. తెడ్డు వేసుకుంటూ నావవైపుగా బయలుదేరి వెళ్లిపోయారు.

ఫాన్ఎగ్‌బర్గ్, పాల్, నావికుడు—వీరి ముగ్గురివద్దా రెండు రెండు రివాల్వర్‌లూ, ఒక్కొక్క బాకూ ఉన్నాయి. ఈ ఆయుధాలన్నీ ఉపయోగపడే పరిస్థితి ఏర్పడే అవకాశం ఉందని వారు ఎదురుచూస్తూనే ఉన్నారు.

మసక వెలుతురులో పడవ నిశ్శబ్దంగా ముందుకిసాగిపోయింది. సమీపించినకొద్దీ నావ ఆకారం పెద్దదవుతోంది! నూరు గజాల దూరంలో ఉండగా వారికే వేవో పాటలు, గల్లంతు వినిపించింది. అయితే నావ లోపలి భాగాలలో ఏవేవో దీపాలు వెలుగుతున్నప్పటికీ పైన

36—వ పేజీ తరువాయి

గ్రహస్థితి

మేషంలో శుక్రుడు, మేష వృషభాలలో బుధుడు, వృషభంలో సూర్యుడు, మిథునంలో రాహువు, సింహంలో అంగారకుడు, ధనుస్సులో కేతువు, మకరంలో శని, మీనంలో గురువు, సింహ కన్య తుల వృశ్చికాలలో చంద్రుడు.



దైవజ్ఞ పాతూరి శ్రీరామమూర్తి

31-5-1968 శుక్రవారము మొదలు 6-6-1963 గురువారము వరకు

మేషం :

(అశ్విని, భరణి, కృత్తిక 1 పా.)

ఈ వారం చాలా వ్యవహారాలు మీ అంచనా ప్రకారమే జరుగుతవి. మీ సమర్థతను అవతలవారి నిమిత్తం ఉపయోగించినంతగా స్వవిషయంలో జాగ్రత్తపడలేకపోతారు. కుటుంబంలోని అనారోగ్యాలు, మాట—పట్టింపులు తొలగిపోయి ఏ సమయంలో జరుగవలసిన పనులు ఆ సమయంలో సక్రమంగా పూర్తి అవుతవి. వృత్తిలో ధన సంబంధమైన చిక్కు ఏర్పడి సంతోషానికి భంగం కలుగుతుంది. చివరకు ఉపయోగం లేదనుకునే సమయంలో ఉపాయం తోస్తుంది. విద్యా సంబంధమైన కృషికి ప్రోత్సాహం లభిస్తుంది. అధికారులను సంప్రదించటానికీ, క్రొత్త ధనాదాయ మార్గాలను తెలుసుకొనటానికి మంచి సమయం.

* * *

వృషభం:

(కృత్తిక 2, 3, 4 పా, రోహిణి, మృగశిర 1, 2 పా.)

కొండవలె మీద పడతవనుకొన్న చిక్కులన్నీ దైవికంగా గాలిలోని మబ్బువలె తేలిపోతవి. విరోధుల బెదిరింపులు మాత్రం ఉంటవి. మీ గుండె నిబ్బరమే మిమ్ములను కాపాడుతుంది. ఎప్పటికప్పుడు ధనం కొరతపడుతుందనేమోనని అనుకుంటూ ఉంటారు. అందువల్ల మీరు ఏ సందర్భంలోనూ వెనుక అడుగు వేయవలసిన అవసరం రాదు. భూములు, వాహనాలు మొదలయినవి కొనటం, కుటుంబంలో శుభకార్యాలు—వీటి నిమిత్తం శ్రమపడి, పూర్తిచేయ గలుగుతారు. ముందు అవకాశం చూచుకొనకుండా సాహసంగా ప్రవర్తిస్తారు. మిత్రులను నమ్ముకుని బాధపడతారు. ఆరోగ్యం గురించి జాగ్రత్తగా ఉండండి.

* * *

మిథునం :

(మృగశిర 3, 4 పా, ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా.)

ఈ సమయంలో యథార్థంగా పెద్ద మేలు గాని, కీడు గాని ఉండవు. మీ మనస్సులో వచ్చే ఆలోచనలు మాత్రం మిమ్ములను పైకి, క్రిందకు లాగుతూ ఉంటవి. వృత్తి ఉద్యోగాలలో మామూలుగానే ఉంటుంది. దూరమందున్న బంధువులను కలుసుకొంటారు. ప్రత్యక్షానికి రాని దేహబాధలు కనిపిస్తూ ఉంటవి. మీతో అనుకూలంగా మాట్లాడుతూ, ప్రతికూలంగా ప్రచారం చేసేవారుంటారు. పైకి పటాటోపం లేకపోయినా, బాధ్యతను దింపుకుని ప్రశాంతంగా ఉండటానికి ప్రయత్నించండి. నీచులతో వివాదాలు వస్తవి. ఈ వారంలో కొన్ని సమయాలలో మనస్సుకు ఏమీ తోచని అయోమయ—స్థితి ఏర్పడే అవకాశాలున్నవి.

* * *

కర్కాటకం :

(పునర్వసు 4 పా, పుష్యమి, ఆశ్లేష.)

మీ అవసరాలకు తగిన ధనము, పెద్దమనుష్యుల ఆదరాభిమానాలు చక్కగా లభించే సమయం. కలహ—సూచనలవంటి ప్రసంగాలు వచ్చినా, ఆద్యంతాలలో గౌరవంగానే పరిష్కరించుకొంటారు. అనుకొనని విధంగా ఆదాయ వృద్ధికి అవకాశాలు ఏర్పడుతవి. శుభకార్య ప్రయత్నాలలో "ఆలస్యం అమృతం విషం" అనే విషయం గుర్తుంచుకొనండి. వ్యవహార రంగంలో సమయం తెలుసుకొని సామ—దానోపాయములతో కార్యం సాధించుకోగలుగుతారు. వారాంతంలో అజాగ్రత్తవల్ల దేహబాధలు కలుగుతవి. మీకు తెలియకుండా కఠినంగా ప్రసంగించడం జరుగుతుంది. ఆశ్చర్యకరమైన వార్తలు తెలుస్తవి.

* * *

సింహం :

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

గ్రహస్థితి చాలా బాగుంది. మీరు నిర్వహించే పనులు పదిమందినీ ఆకర్షిస్తవి సంఘంలో పేరు ప్రతిష్ఠలు పెరగటానికి తగిన సంఘటనలు ఏర్పడుతవి. ధన విషయంలో ఉదారంగా ప్రవర్తించవలసిన సమయం. కోర్టు కచేరీలలో మీ మాట పైగా ఉంటుంది. పిల్లలవలన సంతోషము లభిస్తుంది. ముందు రాబోవు కష్టనష్టాలను యోచించి కార్యక్రమాలను నిలుపుకొంటారు. ఉష్ణాధిక్యంవల్ల కంఠమునకు పైగా (శిరస్సుకు సంబంధించిన భాగాలలో) బాధ తెలుస్తుంది. విలువగల వస్తువులను కొనే సందర్భాలలో మీ

ఈ వారము ధరలు

కందులు, పెసలు—వీటి ధర గత వారంలో వలె ఉంటుంది. నూవుల ధర తగ్గుతుంది. మెరపకాయలధర తాత్కాలికంగా కొద్ది పెరుగుతూ వస్తుంది. వేయి, వెన్న ధరలు తగ్గుముఖంలో ఉంటవి. రంగుల ధరలలో తేజీ కనిపిస్తుంది; వారాంతంలో అకస్మాత్తుగా తగ్గి—రాగల అవకాశా లున్నవి.

అంచనా ఎందుకు పనికిరాకుండా పోయే అవకాశాలున్నవి. ధర్మము, పరోపకారము మొదలైన వాని నిమిత్తం కూడా ఖర్చులు పెరుగుతవి.

* * *

కన్య :

(ఉత్తర 2,3,4 పా, హస్త, చిత్త 1, 2 పా.)

ప్రత్యేకంగా అధిక ఫలితాలను ఎదురుచూడ తగిన సమయం కాదు. కాని, మీ స్థితికి మాత్రం భంగం కలుగదు. ఎవ్వరితోనూ, ఏ విషయము ధారాళంగా మాట్లాడదగిన సమయం కాదు. అపార్థాలకు అవకాశం ఏర్పడుతుంది. త్రిప్పట, వృత్తిలో అధిక శ్రమ ఉంటవి. ధన విషయంలో కొంత యిబ్బంది కనిపిస్తున్నా మొత్తంమీద స్వశక్తిమీదనే నిలబడ గలుగుతారు. గతకాలంలో చేసిన పొరపాట్లు చల్లగా పర్దుబాటు అవుతవి. మీ చికాకులను బంధుమిత్రులమీద చూపకుండా జాగ్రత్తపడటం అవసరం ఈ వారాంతంలో ముందు ముందు జరుగవలసిన మీ కార్యక్రమాలు నిర్ణయం అవుతవి. అధికార హోదాలో ఉన్న మిత్రులు లభిస్తారు. ఇతరులను నమ్మకుండా, నమ్మినట్లు నటించవలసిన సమయం.

* * *

తుల :

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ, 1, 2, 3 పాదాలు)

మొదట మిమ్ములను ప్రోత్సహించి, పిమ్మట మీమీద పొరపాట్లను వెతికేవా రుంటారు. ఆరోగ్యం బాగుంటుంది. ఏవిషయంలోనూ ముందుగా మీ అభిప్రాయాన్ని వెల్లడించటం మంచిదికాదు. మీవల్ల తెలుసుకొని మీకు నేర్పినట్లు నటించేవా రుంటారు. మంచి మాటలతోనే మీ శ్రమను సార్థకం చేసుకొని ఫలితం పొందవలసిన సమయం. నిర్మొహమాటంగా చెప్పే మీ సలహావల్ల మొదట కొంతమందికి చికాకు కలుగుతుంది. కాని, క్రమంగా మిమ్ములను అనుసరించి వస్తారు. ఇంతకు ముందున్న మానసిక శ్రమ తగ్గుతుంది. కుటుంబంలో సుఖము సంతోషము లభిస్తవి. వస్త్రాలు, ఆభరణాలు మొదలయినవి కొంటారు. ఉత్తరదిశ నుంచి కష్టవార్తలు తెలియగలవు. వారాంతంలో దొంగతనంగా వస్తువులు పోతవి.

* * *

వృశ్చికం:

(విశాఖ 4–వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

మానసికంగా శ్రమ అధికం. ఎప్పటికప్పుడు ఆగిపోతవని అనుకొన్న కార్యక్రమాలు జయప్రదంగా జరుగుతవి. మీ క్రిందివారి పొరపాట్లను ఓర్పుగా సవరించవలసిన అవసరం ఏర్పడుతుంది. ఒకానొక సందర్భంలో అత్యాశకు పోయి, ముందు లభించిన అవకాశాన్ని వదులుకోవటం జరుగుతుంది. ఎదటి మనస్సును గ్రహించి మాట్లాడవలసిన సమయం. ఆదాయం మామూలుగానే ఉంటుంది. ప్రయాణాలు చేస్తారు. స్నేహితులకు సంబంధించిన కార్యభారాన్ని పైన వేసుకొని శ్రమ పడవలసివస్తుంది. గోరంత విషయాన్ని కూడా కొండంతగా వర్ణించి మిమ్ములను భయపెట్టేవారుంటారు. తొందరపడవద్దు. సంఘంలో గౌరవం లభిస్తుంది.

*　　*　　*

ధనుస్సు:

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

ఎలా జరుగుతవో అని అనుకున్న పనులన్నీ సుఖంగా జరిగిపోయి మనశ్శాంతి లభిస్తుంది హోదా పెరగగల సమయం. కోర్టు కచేరీలలో జయం లభిస్తుంది. ఈ సమయంలో ఇతరులమీద ఆశ పెట్టుకొనటంకన్నా, స్వయంగా ముందుకు ప్రయత్నించటం ఉత్తమం. అధికారులవలన అనుకూలత ఉంటుంది. పైత్య, వాయు ప్రకోపాలవల్ల అనారోగ్యం చేయగల అవకాశాలున్నవి. వృత్తి ఉద్యోగాలలో శ్రమ పెరుగుతుంది. దైవ కార్యాలలో పాల్గొంటారు. గుణగణాలు తెలుసుకోవక స్నేహం చేసి ఇబ్బంది పడవలసివస్తుంది. సాధారణంగా మీ విషయంలోనూ విశేషంగా ధనం పెట్టుబడిగా పెట్టటం ప్రస్తుతం అంత మంచిదికాదు. ఉత్తరదిక్కునుంచి లాభవార్తలు తెలుస్తవి

*　　*　　*

మకరం:

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా)

అన్ని విధాలా కొంచెం వత్తిడి పడవలసిన సమయం. రావలసిన డబ్బు సమయంలో రాదు. కుటుంబంలో అనారోగ్య కారణాలు. వృత్తి వ్యాపారాలలో చాలా నిదానం కనుపిస్తుంది. కాని, ఏ వ్యవహారము భంగం అవుతుందేమోననే స్థితి రాదు. ఇంతకుముందు మీ మాటను అనుసరిస్తున్నవారు చల్లగా ప్రత్యర్థులవైపు తిరగటంవల్ల శ్రమతో ముందుకు పోవలసి ఉంటుంది. దేనికది చిన్నవిగా కనుపిస్తున్నా, విశ్రాంతి అనేది లేకుండా చేయవలసి రావటంవల్ల విపరీతంగా భారం తోస్తుంది. ఖర్చులు బాగా పెరుగుతవి. బంధుమిత్రుల ఆదరాభిమానాలు లభిస్తవి. గతకాలంలో ఏర్పడిన చిక్కులను క్రమంగా దాటుకొన గలుగుతారు. ధనాదాయం మధ్యమధ్య కొంచెం మందగించినట్లు తోస్తుంది. ఉద్యోగ వృత్తులలో మీ ధర్మాన్ని నిర్వర్తించటానికి ఆటంకాలు వస్తూ ఉంటవి. ఈ సమయంలో ప్రయాణాలు మంచిదికాదు.

*　　*　　*

కుంభం:

(ధనిష్ఠ 3, 4 పా, శతభిషం, పూ. భాద్ర 1, 2, 3 పా.)


ఈ వారం గ్రహబలం బాగుంది. ఇతరులతో కలిసి చేయు పనులు చక్కగా జరిగి బాగా లాభి[illegible] సంఘంలో పెద్దరికం లభిస్తుంది. మధ్యమధ్య కలహ ప్రసంగాలు వస్తవి. కాని, మీ మాట చెలామణి అవుతుంది. తొందరపడి ఎవ్వరిమీదా ఆగ్రహించదగిన సమయం కాదు. నిజం నిలకడమీద తెలుస్తుంది. శుభవార్తలు తెలుస్తవి. కత్తులు, కటార్లు మొదలయిన వాటితో జాగ్రత్తగా ఉండటం అవసరం. ఆస్తి—వృద్ధి ప్రయత్నాలు అనుకూలంగా జరుగవు. ఆహార విహారాలలో మార్పువల్ల సుఖం లోపిస్తుంది. ధనాదాయం బాగుంటుంది. ఆత్మీయులవల్ల మనస్పంకటం ఏర్పడగల అవకాశాలున్నవి.

*　　*　　*

మీనం:

(పూ. భాద్ర 4 పా, ఉ. భాద్ర, రేవతి.

కుటుంబంలో సుఖ సంతోషాలు, మీ అంతవాకు జరిగే ఖర్చులకు సంబంధం ఉండదు. ఈ సమయంలో అందరూ సలహా యిచ్చేవారే అవుతారు. వృత్తి వ్యాపారాలలో కొంత మాంద్యం కనిపించినా, కష్ట నష్టాలకు అవకాశం రాదు ప్రయాణాలు, అలసట అధికం అవుతవి. జీర్ణ కోశాలలో బాధ తోస్తుంది. అధికారులను కలుసుకొంటారు. కోర్టు కచేరీలలో అనుకూలమైన కాలం. పిల్లల ఆరోగ్యం గురించి శ్రద్ధ తీసుకొనటం అవసరం. ఉపయోగంలేని ప్రసంగాలతో మీ కార్యక్రమాలకు ఆటంకం రాకుండా చూచుకొనండి. సమయానికి కావలసిన ధనం లభిస్తుంది వారాంతంలో స్వల్ప విషయములలో పట్టుదలలు ఏర్పడగలవు. వస్తువులు పోయే అవకాశాలున్నవి. ★





సుబ్బారాయుడి రహస్యజీవితం

త్రిపుర

సుబ్బారాయుడు కూరల సంచి చేతిలో వేళ్లాడిస్తూ మార్కెట్లో పడ్డాడు. జేబులో ఇరవయి ఆరు నయాపైసలు. నోటిలో బీడీకంటె కొంచెం— చాలా కొంచెం— ఎక్కువ ఖరీదయిన సిగరెట్. వలిగిన పైజామా, పిట్టలు పీకినట్లు క్రాపు. దుకాణాలనిండా కమలాలు, నారింజపండ్లు, ద్రాక్ష.

కాలిఫోర్నియాలో ఎంతంత, ఎంత పెద్ద, ఎంత ఎక్కువగా ఉంటాయో ఈ పళ్లన్నీ అనుకున్నాడు. కాలిఫోర్నియాలో, వెనిజ్యూలాలో, ఫ్లోరిడాలో .. కాశ్మీర్‌లో.... కాశ్మీర్‌లో....

... నీలి ఆకాశంలోని దూదిమేఘాల నీడలు సరస్సులో ప్రతిఫలిస్తుంటే, 'షికారి'మీద పాషాలాగ కూర్చుని హుక్కా పీలుస్తూ... వరసమ్మని అర్ధనిమీలిత నేత్రాలతో చూస్తున్నాడు. వరసమ్మేనా ? ! సిల్హౌట్ నారింజ రంగులో నవనవలాడిపోతూ, ఔరంగబాద్ హిమ్రూ చీరతో మెరిసిపోతూ, ప్రేమ కళ్లలోంచి ఒలికి పోతూంటే......

'ఏటలాగ తన్నుకు పోతున్నావ్. కళ్లు నేవేటి..'' మామిడివళ్ల అమ్మి గదమాయింపుతోటి, కాశ్మీర్ నుంచి కురసాం మార్కెట్‌లోకి పడ్డాడు సుబ్బారాయుడు.

'బీరకాయలు వీసెంతేమిటి ?'

'పావలా, బాబూ.'

'బేడ కివ్వవ్ ?'

'ఏ వూరేటి బాబు మీది ?'

'ఈ వూరే గాని, మూణ్ణాల కివ్వావా ?'

'ఈ వూరయితే అలగడుగుతారా. బజారంతా అయిదణాల కమ్ముతుంటే..'

మూడణాలకి తగ్గించాలి. బీరకాయలు బాగున్నాయి. నాకు బీరకాయలు యిష్టం. మూడణాలు బీరకాయలు వీసె. బేరమాడాలి.... ఇంకా బేరమాడాలి.... బేరమాడాలి బేరం....

చుట్టూ 'మాబ్' ఫొటోలు గోడలమీద. ఎదురుగా నవ్వుటి జున్నులాగ 'ఛౌ' ముఖం. తొందర తొందరగా మాట్లాడే ముఖం. ఇంటర్ప్రెటర్ నాంచూ కాసన్‌గా అంత త్వరగానూ తర్జుమా చేస్తున్నాడు ఇంగ్లీషులోకి. తనపేరు అక్కడక్కడ దొర్లుతూంది, యువర్ ఎక్సెలెన్సీ 'సుబ్రుడూ' అని.. నవ్వుకున్నాడు. మైదానం లాంటి టేబుల్ మీద పరచిన మేప్‌లో 'థోలా' వేపు దీక్షగా చూశాడు ... ''యుగయుగాలనుంచీ, తరతరాల నుంచీ థోలా భారతీయుల వశంలో ఉంది. క్రీ. శ. 1234లో మీ చైనా దేశీయుడు ఫాన్ యూకింగ్ సర్వే చేసినపుడు థోలా భారతదేశంలో ఉన్నట్లు చూపించారు. మా డాక్యుమెంటు నం.164956/C చూడండి .. వెనకనుంచి నమ్రత ఉట్టి పడుతూ సెక్రటరీ ఆ కాగితాన్ని తనకి అందించాడు. మెల్లగా మెత్తగా ఆబ్జెక్టివ్‌గా చదువుతున్నాడు ... 'ఛౌ' ముఖంలో మార్పు, ఆవేదన. తను చదువుకు పోతున్నాడు. తన స్టాఫ్ 'ఛౌ' ముఖంవేపు ఏంక్షస్‌గా చూస్తూ, చూస్తూ .. సెక్రటరీ మెల్లగా అన్నాడు చెవిలో....'థోలా ఇంక మనదే'.'ఛౌ'ముఖం పూర్తిగా చెడిపోయిన జున్నులాగ మారిపోయింది.

వెనకని 'విస్పర్స్.. ' సుబ్బారాయుడు లేకపోతే, థోలా మన చేతిలోంచి పోయేదే . ఎంత బాగా బేరమాడారు. స్టాఫర్డ్ క్రిప్స్ తరువాత యీాయనే. థోలా చేతిలోంచి పోయేదే పోయేదే. పోయేదే . ..

'అలా సంచి వేలమీదికి ఒగ్గేస్తారేటి తిన్నగెట్టండి.' సంచీలో పోయించేసుకుని మార్కెట్ బయటికి వచ్చేశాడు సుబ్బారాయుడు. ఆఖరి సిగరెట్ జేబులోంచి పైకి తీశాడు నలిగిపోయి ఉంది. అగ్గిపెట్టెలేదు బంకు దగ్గరకెళ్లి చాంతాడు నిప్పుతో అంటించాడు దమ్ము లాగాడు దగ్గు గట్టిగా దమ్ము లాగాడు, గట్టిగా దగ్గు మెయిన్ రోడ్డుమీద పడ్డాడు. రెండు పక్కలా నిండుగా, గర్వంగా రంగురంగులుగా షాపులు శెట్టి షాపు పక్కన సింధీ దుకాణ్ దాని ప్రక్కన బంగారం. బంగారాన్ని అంటిపెట్టుకుని జోళ్లు. జోళ్ల వాసన కొట్టూ పక్కన కిళ్లీలు. కిళ్లీలకి కొంచెం వెనకని ఫొటోగ్రాఫర్. ఫొటోగ్రాఫర్‌కి ఎదురుగా చింతపండు, ఉల్లిపాయలు. వాటి పక్కని కాంపిటేషన్‌గా ఉల్లిపాయ పొరల్లాంటి చీరలు వేళ్లాడగట్టిన షాపు.షాపులో వల్లగా,డబ్బుగా ప్రొప్రయిటరు.

పక్కనుంచి జోరుగా ఏంబులెన్స్ దూసుకు పోయింది కె జి ఎచ్ కి మోసేస్తున్నారు. ఎవరినో ? ఏం జబ్బో ఎంత సీరియస్ కేసో .. ఎంత డేంజరో.... ఎవరు చూస్తారో ... ఎంత డేంజరో.... ఎంత.... ఎంత ...

స్ఫటికలాగ తెల్లగా, ప్యూర్‌గా .... తళతళ మెరుస్తూ కత్తులూ, సిస్టర్లూ, యిన్స్ట్రుమెంట్లూ ..శవంలాగ బల్లమీద పేషెంట్ పడుకున్నాడు క్లోరోఫారం మత్తులో. ఎనేస్థెటిస్టువాచ్ చూసుకుంటున్నాడు. 'ఇంకొక నిముషంలో మీరు మొదలు పెట్టొచ్చు, డాక్టర్' అన్నాడు. డాక్టరు సుబ్బారాయుడు మాస్కు తగిలించుకుని, తయారుచేసిన చర్మంమీద కత్తితో మార్కు చేశాడు. చుట్టూ అరడజను ముఖాల్లో ఆత్రుత, ఎడ్మిరేషన్.

'లింట్, ప్లీజ్.'

చేతిలో లింట్.

కాటన్....

చేతిలో కాటన్.

'టూర్నికే కొంచం గట్టిగా కట్టు..'

రక్తస్రావం ఆగింది. ..

సెకండ్లు భారంగా ఒకదాన్నొకటి తరుముకుంటూ, పరుగెటుతూ, భారంగా....

ఎనేస్థెటిస్ట్ కళ్లల్లో ఆశ. .. మెల్లిగా నిట్టూర్పు.

మెషీన్‌లా పనిచేస్తూంది థియేటర్ నర్స్....

'డ్రై వాల్వ్యులర్ గంగ్రైటిస్'. ... ప్రాణాపాయం ఎక్కడో ఎవరో చేయగలరు. ఈ ఆపరేషన్ బెర్లిన్‌లో డాక్టర్ ఫడేర్‌గాస్టో చేశాడు 1954 లో. తరువాత యిక్కడ ఈ మారు మూల ఆంధ్రప్రదేశ్‌లో సుబ్బారాయుడే. తనే

చెమట గ్లోవ్స్ రక్తమయం. చెమట బొట్లు, చెమట బొట్లు, బొట్లు.... బొట్లు . చప్టా లాంటి నుదురుమీద చెమట బొ. .. ట్లు . .

చొక్కా పైకెత్తి అంచుతో ముఖం తుడుచుకున్నాడు. కంపు మట్టి. చొక్కా కంపు, మట్టి ముఖంమీద. సైకిల్‌షాపులో చక్రభ్రమణం గుండయ్యరు హోటల్లో దోసెల కణకణలు పైని సుఖంగా ఎర్రగా కిళ్లీలు నములుతున్న నోర్లు. గుడిలో గంటలు క్లోదియార్స్, డ్రేపర్స్ . .. రేయాన్స్, డేక్రాన్ షెపాపెలు ఎండ. శత్రువులా ఎండ వీసె బీరకాయలూ రెండు మణుగుల భారంతో గూడ పీకేస్తున్నాయి. పాత నేమ్‌ప్లేట్ పీకేసి ఇత్తడిది కొట్టేస్తున్నాడు వకీలు విశ్వనాథం, బి ఏ బి. ఎల్ ఏటవాలుగా ఆర్టిస్టిక్‌గా అక్షరాలు ఇన్, ఔట్ అవుట్, ఇన్ ఔట్. వకీలు విశ్వనాథం ంథనాశ్వవి శ్వనిథనాం... ంనానిశ్వథ .

కోర్టులో నిశ్శబ్దం ఫేన్ గిరగిర 'సదరు ముద్దాయి అదే రాత్రి పది గంటలకు అనగా— నేరం జరిగిన సమయానికి— విజయనగరంలో విభావరి ఉరఫ్ డైమాన్ రాణి ఇంట్లో . అనగా నేరం జరిగిన స్థలానికి సుమారు – తొమ్మిది మైళ్ల దూరంలో— ఉన్నాడని నిరూపించడానికి కావలసిన సాక్ష్యం యిచ్చుటకు యీ సాక్షిని బోను నెక్కించడ మయినది .

నిశ్శబ్దం బద్దలయి ఆశ్చర్యం ఆవరించింది. హో..హో.. జడ్జినోరు రెండంగుళాలు తెరుచుకుంది.

చేతిలోని కలం నోట్లోకి ఆశ్చర్యార్థకంగా వెళ్లింది. కోర్టులో గుసగుసలు.... ప్లీడరు సుబ్బారాయుడు గారి చేతిలో కేసు–పడితే మరి తిరుగులేదు.... ఉరి కంబం మీద ఉన్నా, మర్నాడే యింటికెళ్లి రొయ్యల కూర తినొచ్చని ఆశపడొచ్చు.... హా..హా.. ఓహో నల్లగౌను, తెల్లబట్ట.... సిడ్నీ కార్టన్‌లా .. పెర్రీ మేసన్‌లా....

'ఇనిపించదటయ్యా. రోడ్డు మద్దిని వడకేటి సెవుల్లో ఏ పెట్టుకున్నావ్'.. రిక్షా బెల్.. రిక్షా వాడి కేకలు..

ధడాలున, గభాలున, తెంపకాయ కొట్టినట్టు చినుకులు, వాన, గబగబ. ఎండ విరిగింది. సుబ్బారాయుడు పక్కనున్న సత్రంలోకి దౌడు తీశాడు అప్పటికే తడిశాడు తడిసిన మల్లు షర్టు ఎముకల్ని పైకి తోస్తొంది సంచి కింద పెట్టి, నిలబడ్డాడు. చెయ్యినొప్పి. చినుకులు నేలమీద పడి పటాకీల లాగ పేలుతున్నాయి. సిగరెట్ తడిసి పోయింది. ఇంకోటి లేదు. నల్లటి పెదిమెలు వచ్చటి వేలితో మెల్లగా రాసుకోవడం మొదలు పెట్టాడు. ఎదురుగా పెద్ద బోర్డుమీద 'నేడే మన సైన్యంలో చేరండి' జవాన్ తుపాకి పట్టుకుని నిలబడున్నాడు నేడే సైన్యంలో చేరండి చైనా యోధుని నరకండి.... హిమాలయాల్ని రక్షించండి.... హిమాలయాల్ని ... హిమాల....

ఎముకలు కొరికి తినే చలి.... ఎదురుగా దూరంగా చిన్నచిన్న పొదలు. టెంట్‌లో నేఫా మేప్ వేపు దీక్షగా చూస్తూ, కేన్‌తో మార్కు చేస్తూ, బ్రిగడియర్ మిగతా ఆఫీసర్స్‌కి వెర్బల్ ఆర్డర్ యిస్తున్నారు.

బ్రిగడియర్ సుబ్బారాయుడు ముఖంలో శిలా కాఠిన్యం కాకలు తీరిన యోధుని శరీరం. ఆరడుగుల దేహాన్ని విల్లులాగ వంచి దీక్షగా మేప్‌లోకి చూస్తున్నాడు. 'కేప్టెన్ ఘన్‌శ్యామ్ 17 00 గంటలకి తన ప్లెటూన్‌ని 051604 దగ్గరకి తీసుకు వెళ్తాడు రూట్— ఫలానా, ఫలానా శత్రువులు 051606 దగ్గర ఉన్నారు. కంపెనీ స్ట్రెంగ్త్. కెప్టెన్ ఉప్రేతీ.... ఎనీ క్వశ్చన్స్? దెన్ ఐ విల్ ఆస్క్ యు.... పదిహేను నిముషాల్లో ఆర్డర్ పూర్తయింది. సైవ్ అందరి వాచీల్లో టైమ్ కరెక్ట్‌గా కలిపాడు బ్రిగడియర్ సుబ్బారాయుడు ('Boys లెట్స్ హేవ్ ఎ కపుల్ ఆఫ్ టాట్స్ ఆఫ్ రమ్ ! Let's have a couple of tots of rum)' అని రమ్ బాటిల్ తీశాడు.... ఎర్రగా మెరుస్తూ రమ్, గ్లాసుల్లో . ఎర్రగా మెరుస్తూ ఎర్రగా..





నం. 10 బస్ ఫీంకరిస్తూ, బురద చిమ్ముకుంటూ వెళ్లిపోయింది. సుబ్బారాయుడు పంచి పట్టుకుని రోడ్డుమీదికి వచ్చాడు. ఇస్త్రీ బట్టల్లాగ కొత్తగా ఎండ. నేలమీద తడి, బురద, చెప్పుల టపటపలు. పైజామావెనుక అంతా బురద మార్కులు. రోడ్‌మీద రష్. నల్లగా ఎవడో కండలవాడు తోశాడు సుబ్బారాయుణ్ణి. వాడికి తొందర. సుబ్బారాయుడికి తొందరలేదు. తోపుకి ... పంచికి బురద. 'సారీ' అన్నాడు నల్లటి, కండల మనిషి నవ్వుతూ. 'ఫరవా'లేదన్నాడు సుబ్బారాయుడు సిగ్గుగా నవ్వుతూ, బురదలో పడిన పంచివేపు చూస్తూ.

ఇల్లదిగో. ఇల్లంటే ఒకటే ఒక గది. రోడ్డు మీదికే గుమ్మం. గుమ్మం ముందునుంచే నల్లగా కుళ్లగా కాలువ— మ్యునిసిపాలిటీ వాళ్లది. నది దాటినట్టు దాటి సుబ్బారాయుడు ఇంట్లో అడుగు

...స్తాడు. వరదమ్మ వచ్చింది వంట కార్నర్ చీకటి లోంచి. బీరకాయలు నేలమీదికి ఒంపేడు. వరదమ్మ కూర్చుని చూసింది, నేలమీద బీరకాయల్ని. 'పుచ్చులూ, ఎండువీ, చచ్చినవీ .... మీా కెవరో ఏంచిఏంచి అంటగట్టింది. కాస్త కళ్ళు పెట్టుకుని చూడక్కర్లా. కాలవలో పారేయడం నయం. అంటి వరదమ్మ బెడ్ కార్నర్‌వేపు వెళ్ళిపోతూ....

'శివా, లార్డ్, భగవాన్, క్రైస్ట్..' గోడకి

సుబ్బారాయుడి రహస్యజీవితం

హతాశుడై, నిర్వీర్యుడై అనుకున్నాడు. గోడకి ఆనుకుని, చేతులు జాపి.... చేతులు జాపి....

....గొల్గొథా.... కాల్వరి.... దయతో కలిసిన బాధ.... అరచేతులు రక్తం చిమ్ముతున్నాయి. తలమీద ముళ్ళ కిరీటం. జాలిగా ప్రజలవేపు చూస్తూ.. "భగవాన్, వీరిని క్షమించు. వీళ్ళేమి చేస్తున్నారో వీళ్ళకి తెలియదు...." తన కిటూ అటూ దొంగలు, నేరస్తులు.... ఎలీ, ఎలీ, లామా సబఖ్ థానీ....

నేరస్తుల్లాగ సిగ్గుతో, భయంగా నేలమీాద బీరకాయలు. ★

మూడు మనువుల హంతకుడు

పోలీస్ చీఫ్ - జోసఫ్ జగిబ్రోవిచ్. (బెల్ గ్రేడ్ – యుగోస్లావియా)

కొత్తగా వృత్తిలోకి ప్రవేశించిన రోజుల్లో— తనకి వచ్చిన మొట్టమొదటి 'కేసు' జయాపజయాల మీదే తన భవిష్యత్తంతా ఆధారపడి ఉంటుందని— ప్రతీ డిటెక్టివ్ భావిస్తాడు. ఆనక తన వృత్తిలో కొంత నేర్పువచ్చాక— **ఒక కేసు,** దాని జయాపజయాలూ ఎంత దైవాధీనాలో, ఎంత కష్టమో తెలుస్తుంది. ఈ స్పార్టన్ వేదాంతాన్ని బాగా వంటబట్టించుకుని, ధైర్యంగా నిలబడిన వాడే డిటెక్టివ్ వృత్తిలో బాగా రాణించ గలడు. కానీ, ఆ 'ధైర్యం' తెచ్చుకోవడం, అది నిలబెట్టుకోడం ఎంత కష్టమో అనుభవం మీద నాకు తెలుసు.

చాలా సంవత్సరాలు కష్టపడి— తత్ఫలితంగా బెల్ గ్రేడ్ చీఫ్ నయ్యాను. కానీ, ఒకానొకప్పుడు నే పడిన కష్టాలూ, యాతనలూ, మానసిక బాధా ఈనాటికీ మరుపురావు. ఒకానొక రోజుల్లో నేను బెల్ గ్రేడ్ పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో తక్కువ 'భత్యం' మీద డిటెక్టివ్‌గా వుండేవాణ్ణి. ఆ రోజుల్లో బెల్ గ్రేడ్— ఏక రాజాధిపత్యంగా వుండేది. అవి 1934 నేనంగి రోజులు. నా పై అధికారి ఒకనాడు నన్ను పిలిచి, "జోసఫ్— అమెరికా వెళ్ళడానికి నీకు సమ్మతమేనా ?" అని ప్రశ్నించాడు. నా గుండె దడదడలాడింది.

"నిజమా ! అయితే నేను చాలా అదృష్టవంతుణ్ణి నాకు ఇంగ్లీషుకూడా కొంచెం వచ్చు" అన్నాను నేను.

"ఆ విషయం తెలిసే నీ కీ అవకాశం కలిగించాను ఇదిగో ఈ ఫైలు తీసుకుని జాగ్రత్తగా పరిశీలించు. ఒక నేరస్తునిమీద ఎన్ని వివరాలు కావాలో, అన్ని వివరాలూ అందులో వున్నాయి. నువ్వే మార్గాన్ననుసరించినా నాకు అభ్యంతరం' లేదు. కానీ, అతన్ని పట్టుకుని యుగోస్లావియా కోర్టుకు విచారణకు తీసుకురావాలి. అతను ఆడవాళ్ళను మరులొల్కొల్పి, వివాహం చేసుకుని, చాలామందిని హత్యచేశాడు. యుగోస్లావియా జైలు ఒక్కటే అతనికి సరియైన నివాసస్థలం" అంటూ ఆయన ఆ ఫైలు నా కిచ్చాడు.

ఆనాడే నేను ఆడవాళ్ళని, ప్రత్యేకంగా డబ్బున్నవాళ్ళను వంచించి, చంపే ఐవాన్ పెడర్జీని గురించి క్షుణ్ణంగా తెలుసుకున్నాను. అతను యుగోస్లావియాలో పుట్టాడు. అతని 'యాత్ర' యూరప్ నుంచి అమెరికాకు, అక్కడనుండి బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ మీదుగా ఆస్ట్రేలియాకు పాకి, వియన్నాకు చేరింది.

ఓ నెలయ్యేసరికి నేను 'న్యూయార్కు' చేరాను. 'అంతా మన మేలుకే' అనే సామెత ప్రకారం— యిక మనం నిరాటంకంగా 'అతన్ని' పట్టుకోడమే తరువాయి అని సంబరపడ్డాను. కాని, పెడర్జీ తనచేత మోసగింపబడిన ఆడవాళ్ళ డబ్బుతో కుషీగా ఉండడమే గాకుండా, తనకి రాబోయే ఆపద యిట్టే పసిగట్టి అట్టే దాన్ని తప్పించుకో గలిగే సామర్థ్యంకూడా వున్నవాడని ఆనక తెలిసింది.

'ఇతర దేశాలనుండి వచ్చేవారి వివరాలు సేకరించే శాఖ' అతని ఉనికిని గురించిన వివరాలేవీ ఇవ్వలేకపోయింది. యుగోస్లావ్ నుంచి వచ్చిన వాళ్ళు అతన్ని గత సంవత్సరంనుంచి చూడలేదని చెప్పారు. 'పెడర్జీ' అంతర్ధానమయ్యేముందు 'ఏగ్నెస్ టఫ్‌వర్సన్' అనే ఆమెను పెళ్ళిచేసుకున్నట్టు న్యూయార్కు పోలీసుశాఖవారు నాకు చెప్పారు ఆమె పేరుపడిన కార్పొరేషన్–లాయర్ అనీ, నలభై మూడేళ్ళుంటాయనీ, పెళ్ళికి పూర్వం ఒంటరిగానే వుండేదనీ తెలుసుకున్నాను.

'మన్హాటన్' పక్కనున్న ఒక చిన్న చర్చి అధికారి నడిగి మరికొన్ని వివరాలు తెలుసుకున్నాను.

"యుగోస్లావ్‌కి చెందిన ఆ వ్యక్తి వివాహం జరిగి ఎన్నాళ్ళో కాలేదు. పెళ్ళికి వచ్చిన సాక్షులకు కూడా అతను బాగా తెలిసినట్టులేడు. వాళ్ళు కేవలం వివాహానికి సాక్షులుగానే వచ్చినట్లున్నారు. పెళ్ళి బాగానే జరిగింది. ఆనాటి తరువాత వాళ్ళిద్దర్నీ (భార్యాభర్తలను) మళ్ళీ ఎన్నడూ నేను చూడలేదు" అన్నాడాయన.

ఏగ్నెస్ అతని వలలో ఎలా పడిందో యితరత్రా నేను ఆరాలు తీశాను. ఈ పెళ్ళికి ముందామె మానసోల్లాసంకోసం యూరప్ వెళ్ళి అక్కడ 'ఫ్రెంచి రైవీరా'వద్ద మొట్టమొదటిసారి పెడర్జీని కలుసుకుంది. అతను స్వతహాగా ఆడవాళ్ళు ఆకర్షింపబడే అంత అందమైనవాడు. ఆమె అతని చేత ఆకర్షింపబడింది పెడర్జీ తనో రిటైర్డ్ మిలటరీ ఆఫీసర్నని (కెప్టెన్) చెప్పాడు. తనకి అనేక వ్యాపారాలున్నట్టూ, ఆ వ్యాపార సందర్భాలలో తనకి అంతర్జాతీయ—ఖ్యాతికూడా వచ్చినట్టు ఆమెకి నచ్చచెప్పాడు. పెడర్జీ చాలా మెత్తని స్వభావం కలవాడిలా కనుపిస్తాడు. బాగా చదువుకున్నవాడు. అంతర్జాతీయ న్యాయశాస్త్రంలో కూడా కొంచెం ప్రవేశం, ప్రమేయం వున్నవాడు. ఏగ్నెస్‌కి— అతని ప్రవర్తన, తనని కలుసుకున్నప్పుడు, విడిపోయేటపుడూ రోజూ తన ముంజేతిని అతను ఆప్యాయంగా ముద్దుపెట్టుకున్న తీరూ నచ్చాయి. ఆమె స్వతహాగా 'చలించే మనిషి'కాదు. కానీ, అతని చేత ఆకర్షించబడి, అతనికి లొంగిపోయింది.

'ప్రేమ గుడ్డిది' అనే సామెత ఆమెమీద కూడా నెగ్గింది.

ఏగ్నెస్ గుడ్డిగా ప్రేమలో పడకుండా— ఏ మాత్రం తెలివిగా సంచరించినా, అతన్ని గురించి కొంచమైనా ఆరాలు తీసివుండేది అలా చేసివుంటే చక్కని, చిక్కని నొక్కుల జుట్టుతో — వయస్సు మీరినా, యౌవ్వనంలో వున్నట్టు నిగనిగలాడే పెడర్జీని గురించి— అతని వెనుకవున్న జీవితం గురించి, కొంతైనా తెలుసుకుని వుండేది

మోసగాడు, హంతకుడు, వంచకుడు అయిన పెడర్జీ కోసం స్వదేశ పోలీసు సిబ్బందియే గాక అనేక విదేశాల సిబ్బందికూడా ఎదురుచూస్తున్నట్టు తెలుసుకుని వుండేది కానీ ఆమె ఆలోచనలకు ఏమాత్రం తావివ్వలేదు. ప్రేమలో పడిన ఒక 'అబల' అయిపోయింది తన 'మనోహరుని'తో హాయిగా, స్వేచ్ఛగా కొన్నాళ్ళ యూరప్‌దేశాలు తిరుగుదామనే తన కోర్కె ఫలిస్తోంది గనుక ఆనందించింది

పెడర్జీ లోకమంతా స్వదేశంలా, స్వగృహంలా భావించే తరహా మనిషి ఆమెను ఎప్పుడూ కిలకిలా నవ్వించి, కవ్వించేవాడు. వియన్నాలో వాళ్ళిద్దరూ కలిసి క్లబ్బుల్లో, జంటగా నాట్యాలు చేశారు— ఆనందంతో ఎగిరెగిరి గంతులు వేశారు నలభై మూడేళ్ళు ఎవరొన్నెరుల 'ప్రమేయం' లేకుండా గడిపిన ఏగ్నెస్, అతని 'స్నేహం'వల్ల పొందిన ఆనందపు అవధులు దాటింది


ఏగ్నెస్ తిరిగి న్యూయార్కు చేరాక, ఆమె ఆప్తులు, అయినవారు, స్నేహితులు, హితులు ఆమెలో మార్పును చూసి, ఆశ్చర్యపోయారు ఆమె తిరిగి యౌవ్వనంలోకి వెళ్ళినట్టు వారికి కనుపించింది ఒంటరితనం గడపలేక, అతని రాక కోసం వెయ్యి కళ్ళతో నిరీక్షించింది. అతను వచ్చాడు 1933 లో యుగోస్లావ్ పోలీసు అతని కోసం వెతుకుట ప్రారంభించినపుడు అల నామెతో అమెరికాకు చేరి— న్యూయార్కులో 'గ్రమెసి పార్కు'కి దగ్గరలో వున్న ఒక చిన్న హోటల్లో మకాం చేశాడు.

ఇంతలో ఆమెకు కంటిజబ్బు వచ్చింది. 'ఇది మన మంచికే' అనుకుని, పెడర్జీ మరొకరి కోసం 'వేట' ప్రారంభించాడు. ఆనక, ఏగ్నెస్‌కి జబ్బు నయమయ్యాక, ఆ సంతోషం పట్టలేనట్టు ఓ పెద్ద పార్టీ జరుపుకున్నారు. సినిమాలకూ, నాటకాలకూ 'సంత సంబరం'తో వెళ్ళారు.

వారి జీవితం— 'దాంపత్య జీవితంగా' మారే

32—వ పేజీ చూడండి

నా అనుభవంలోకెల్లా పెద్ద పరిశోధన-12



'చాలా ఎక్కువ భవిష్యత్ గల నటుడు గుమ్మడి'

పరిణతి గల నటన

శ్రీ గుమ్మడి వెంకటేశ్వరరావులో 'స్టఫ్' ఉంది అని పేర్కొన వక్కరలేదు. 36వ ఏట ఆయన 63 సం॥ల పరిణతి గల పెండువేషాలు వేయగలగడం, ఒప్పించగలగడం ఇందుకు నిదర్శనాలు।

తెరమీద రాణించాలి అంటే స్టేజీ అనుభవం అవసరమా? అని అడిగాము.

"అది వాకున్నది కాని, కావాలి కదా? మరి" అని ఆయన అన్నారు.

"కాని, తెరమీద రాణించడానికి స్టేజీ అనుభవం కావాలి అని మాత్రం సిద్ధాంతీకరించలేం."

"ఐతే అది ఉండటం మంచిదే స్టేజీ ఒక కొన్ని సినిమాలంగానికి—" అన్నది అతని ఉద్దేశం. కావ్వానికి శ్రీ గుమ్మడికి నాటకాలు వేయడం, వాటికి వాటికి వేయడం బాగా అనుభవంలో ఉన్నా, 'ప్రాతికయం' లేని సంస్కారమూర్తి గల వ్యక్తిత్వం మూలక "అన్ని! నాకు నాటకానుభవం చాలా తక్కువ .. కాని, అక్కడ చాలా ముఖ్యంగా అవసరమైనది 'కంఠం' అనుకుంటాను" అన్నారు. శ్రీ గుమ్మడి "నాటకంమీద ప్రేక్షకుల రియాక్షన్, ఎదుటి పాత్రధారి రియాక్షన్ కూడా మంచి దోహదకారులై, వాతావరణాన్ని కలిగించగలవే గాని, సెట్‌మీద మాత్రం— ఇలాంటి ఆపద్బాంధవులు రారు" అన్నారు

"అక్కడి కంటిన్యూయిటీ వేరు, ఇది వేరు."

శ్రీ గుమ్మడి నటనలో ఒక ప్రత్యేకత ఏమిటి అంటే, విలన్ వేషమే అయినాసరే విగ్రహంతో, అవసరమైన మేరకు పాత్ర—న్యాయాన్ని మననం చేసుకుని నటించడం— 'నమ్మిన బంటు'లోని ఇతని పాత్రపోషణ ఇంటా బయటా కూడా ప్రశంసలందుకున్నది

సూత్రాలూ, సిద్ధాంతాలూ

"నేను నిజాయితీపాత్రల్ని నిశ్చిత పరిధి

తెర మీద
తెర వెనుక

వీరా :

ముఖకవళికలు వాడుకోము — అవి అంత అవసరమున్నట్లేదనే అనుకుంటాము" అన్నారాయన

అయితే కాస్త మిశ్రితంగా వేషాన్ని పోషించి ప్రేక్షకులలో అనుభూతి తేగలగడం చాలా కష్టమైన పనే ఒక్కొక్కపుడు కాస్త "అతి" చెయ్యాలి అవుననంటారనే అనుకుంటూ వచ్చాను నేను—

"నిజమే; డ్రమటిక్ ఎఫెక్ట్సువల్ల ప్రయోజనం ఉంటుంది గనుక— కాస్త అతి చెయ్యాలి గాని వికటం, వికృతం గానక్కర్లేదు"

ఆయనకు ఇవాళ ఆత్మవిశ్వాస మున్నది అధ్యయనమున్నది అతని పట్ల నిర్మాతలకూ, ప్రేక్షకులకూ భరవసా ఉన్నది—

శ్రీ గుమ్మడి ఇలా అన్నారు :

"నాటకం ఆడుతున్నప్పుడు ఒక థ్రిల్ వస్తుంది— తెరమీద నటనకు ఈ 'థ్రిల్' రాదని గాదు గాని—నిజ, జీవితంలోని ఒక "యిన్సిడెంటు" తెరమీద ఒక సంఘటనా యాదృచ్ఛికంగా జరగాలి"

శ్రీ గుమ్మడి వెంకటేశ్వరరావు "మాస్ అప్పీలు" అనేది ఒక వ్యక్తిలో స్వతసిద్ధంగా ఉండొచ్చునని, ఈ 'ఆకర్షణ' 'కళాకారుని'కి చాలా అవసరమైనదని నమ్ముతారు

ఆయన ఇలా అన్నారు: "ఒక వ్యక్తిని చూడడంగానే మన కొక భావం కలుగుతుంది ఒక ఆకర్షణా ఉంటుంది అదొక రకమైన అనిర్వచనీయమైన ఆకర్షణ. కొందరిలో అందంచందం ఉన్నా, ఇది లోపిస్తుంది దీన్ని మీరు "మాస్ అప్పీలు" అనండి; మరోకటి అనండి అది ఉంటుంది అదీ, నటనా, సహజమై భావప్రకటన ఉండాలి

'బహుశా' "యానిమల్ మాగ్నటిజమా" అన్నాను నేను

గుమ్మడి వెంకటేశ్వరరావు చిన్న వయస్సులోనే, ముసలి-వేషాలు ముదురు-వేషాలు వేయడానికి ఒకనాడు ముందుకు రావడం అతనిలోని కళా హృదయాన్నేగాదు; సాహసాన్ని ఆత్మవిశ్వాసాన్ని కూడా ఋజువు చేస్తుంది 'తోడుదొంగలు' (ఎన్ టి ఆర్ చిత్రం) లో ఆయనకు అదినే ఒక 'మురాయి' తట్టు పడ్డది అందులో అతని దొక హాస్యపాత్ర ఆ చిత్రం అవార్డు చిత్రం దాని తర్వాత 'విలువ' ఉన్న పాత్రలు, కరుణార్ద్రరసపూరితమైన వేషాలూ కూడా వేస్తూనే ఉన్నాడాయన అన్నీ అన్నీ గీటురాళ్ళుగా రాణిస్తున్నాయి

గీటురాళ్లు మైలురాళ్లు

'ఏది నిజం' 'జయభేరి' 'మా ఇంటి మహాలక్ష్మి' 'నమ్మిన బంటు' 'కులగోత్రాలు'—ఇలా చాలా ఉన్నాయి అతని ప్రతిభకు, గొప్ప నటనకు తార్కాణాలు అన్నీ మైలురాళ్ళు; సహజమైన నట—శక్తికి గీటురాళ్ళు

శ్రీ గుమ్మడి మా ఇంటి మహాలక్ష్మిలో నిర్వహించిన పాత్ర ఒక అగ్నిపరీక్ష లాంటిది ఈ పాత్రను తేలిగ్గా నటించిన నటుడి భవిష్యత్తుకు ఢోకా లేదు అతని శక్తికి మరో పరీక్ష కూడా వద్దు 'కులదైవం'లోని ఇతని పాత్రపోషణ 'అతి'కి అవకాశ మున్నదే అయినా, అది రాకుండా నిగ్రహించ చూపడం "గుమ్మడి"లోని విశేషం.

'వయస్సు దోహదించదు'

గుమ్మడి ఆ పాత్రను ఆకళింపు చేసుకునేందుకు చాలా శ్రద్ధతో, ఆసక్తితో కృషి చేస్తున్నారు నిజ—జీవితంలో పాత్రకు సరితూగ గలిగే గుణాలను, లక్షణాలను చూస్తారు ఎందుకంటే ఇతని 'వయస్సు' ఇతని నటనకు దోహదకారి కాదు "అది కొంచెం, పాత్రత ఘనం"— అందుకనే, తగినన్ని జాగర్తలు మొదట్లో తీసుకోడం తప్పనిసరైంది నిజ జీవితంలో అతని నడుచుదనం 'తీక్షణత' నట—జీవితంలో ప్రతిబింబించడం అధ్యయనం మేరకు మాత్రమే గాని, అది పాత్ర వయస్సుతోనూ, ఆ వయస్సుకు తగ్గ భావాలతోను "… కొట్టరాదు

అసలు శ్రీ గుమ్మడికి ఇవాళ పాత్రల ప్ర… వం తనమీదకే కాస్త రాగం అవకాశాలున్నా గాని, తన ప్రభావం అక్కరకుమాలినం… ఆయన పాత్రలమీద పడనివ్వరు

'హీరో వర్షిప్' ఎక్కడ?

"ఇంగిలీషు, హిందీ, తెలుగు, తమిళ చిత్రా… వ్యక్తి ప్రభావం యెక్కడ ? ఎక్కువ హీ… వర్షిప్ ఏ రంగంలో జాస్తి ?" అంటూ అడిగ… మాటల సందర్భంలో ఆయన ఉద్దేశంలో … గ్లీషు, తమిళ చిత్రాలలోనే ఈ వ్యక్తి "ప్రభా… జాస్తి"

"మన తెలుగులో అంత లేదు— తెలుగు … క్రిటికల్‌గా చూస్తారు మనవాళ్ళు తెరవి… నిజ—జీవితంలోని ప్రభావాన్ని, వ్యక్తిగతా… ముద్రను ఎక్కువగా ఆదరించరు—"

నిజమే, తెలుగు ప్రేక్షకులు 'పెర్సనల్ కె… స్టిక్స్'— కేవలం హీరో "హీరో ఫీచ… "విలన్ విన్యాసాలు" అవసరమున్నా లేకపో…



మిత్రులతో 'గుమ్మడి.'

చూపిస్తే ఒప్పుకోరు. వీరు కొత్తదనాన్ని కోరు తారు. వాస్తవానికి యిక్కడే హీరో హీరోయిన్‌ల కన్నా, తతిమ్మా ప్రధాన భూమికలు నిర్వహించే వారు యెక్కువ శ్రమను ఎదుర్కొనవలసివస్తుంది హీరో హీరోయిన్‌లు ఒకే రకంగా కొన్ని సినిమాలు కాపొతే, కొన్ని చిత్రాల మేరకైనా ఒకే మాదిరిగా ఉంటే ప్రేక్షకులు ఒప్పుకుంటారు గాని 'గుమ్మడి' వంటి వారు ధరించే పాత్రలలో కొత్తదనం కోర డంలో కొన్ని చిత్రాల మేరకూడా అవకాశం ఇవ్వరు. అక్కడే చాల జాగర్తగా అభ్యాసం చేసి, పాత్ర

తెరమీద - తెరవెనుక

ఔచిత్యమూ చెడకుండా, ప్రేక్షకుల ఆదరణా చెడకుండా 'కెరీర్'ను, ఖ్యాతినీ కాపాడుకోడం కష్టమే గాని, అది యిష్టంగా రోజుకి—రోజా మెరుగ్గా చేస్తున్న నటుడు శ్రీ గుమ్మడి

క్లిష్టంకాని ఇష్టం

శ్రీ గుమ్మడి 'విలన్' ఉన్న పాత్రల విషయంలో మాటలో కటువు; చూపులో వక్రత్వం చూపుతారు గాని ఈ రెండూ కేవలంగా చేయరు. పాత్ర లక్షణాలలోని ప్రత్యేకతను గ్రహించి, దాంతో ఈ రెండు "హావభావాల"ను మిళాయించి పోషి స్తారు

"మీరు పాత్రపోషణలో సహజత్వం సాధిం చాలి అంటే, దాని" ఆద్యంతాలు "తెలియడం అవసర మనుకుంటాను." అటువంటి ప్రయత్నాలు చేస్తారా ? అని అడిగాను.

"సాధ్యమైనంతవరకూ చాలా జాగర్తలు తీసు కుంటాను— మా ఇంటి మహాలక్ష్మి, కుల



'విలని' కి ప్రత్యేకంగా గుమ్మడి [శాంతలో]

గోత్రాలు, 'పదండి ముందుకు' మొదలైన చిత్రాలలో నేను స్టడీ చేశానుకూడా కాని, ప్రిక్వెన్టు స్టడీ చేయడమనేది ఈ 'బిజీ రంగం'లో ముఖ్యంగా ఈ రాకెట్ యుగంలో సాధ్యపడటంలేదు నాన్తో వానికి ఇవి అరుదుగా తప్ప ఎక్కువగా దొరికే అవకాశాలు కావు" అన్నారాయన

ఐతే శ్రీ గుమ్మడి చిత్రాలలో ఇంచుమించు 94 ఉన్నాయికదా ? అన్నీ ఘన విజయాలు సాధించాయా? అవి గాని, లేదా ఆయన రూపకల్పన చేసుకున్న 90పైచిలుకు పాత్రలూ కూడా ఒక్క లోపమూ లేకండా ఉన్నాయా ? అని ఎవరేనా 'ఛీ' కొంటె—ప్రశ్నవేస్తే, నేను గాని, ఆయనగాని 'అవు ను' అని జవాబు యివ్వము ఒక పాత్రను స్టడీ చేయడం, లేకండా నటించడం—ఈ రెండూ తేడాలు తెరమీద "సులువుగా తెలిసిపోతాయి" అంటూ రాయన

శ్రీ గుమ్మడి అన్నట్లు ఈ రాకెట్ యుగంలో సినిమా ఒక పెద్ద బిజినెస్‌గా రాణిస్తున్న తరంలో అన్ని పాత్రలూ జీవంఉన్నవే నటునికి లటస్త పడవు అలాగే అన్ని తత్వాలను ఆకళింపు చేసుకుని ఆనక ప్రజెంటు చేయడానికీ వీలూ చాలదు ఐతే శ్రీ గుమ్మడి విషయంలో మాత్రం ఒక్కటి నిజం అతనికి లభ్యమైన ఖ్యాతి, అగ్రస్థాయీ—ఈ రెండు నాటికి మూరుపాళ్లు అతని స్వార్జితాలు; తపః ఫలితాలు

ఈనాటి ప్రజా— హృదయాల్లో ఆయన జయించిన సామ్రాజ్యానికి ఆయుధాలు అతని నటన, నేర్పరితనం—దాని నైపుణ్యం మాత్రమే

అతని ప్రత్యేకత


మళయాళి రెండు, అరవం యిరవై, హిందీ మూడు, కన్నడం రెండూ అంటూ చెప్పడానికి శ్రీ గుమ్మడి అలాంటి చిత్రాల్లోనే చేయలేదు ఎక్కువగా తెనుగులయిస్కృతే అతని వైలురాళ్ళు.

అతనికి మూరు చిత్రాలు పూర్తైతే ఆనాటికి రాగల వయస్సు మాత్రం వలభై లోపువే ఉంటుంది దాన్నిబట్టి అతనికి గల భవిష్యత్తును మనం ఊహించుకోవచ్చును ఈ "తెనుగు" నటుడు హుందాగా, దర్జాగా అగుపిస్తాడు, మృదువుగా, నరసంగా మాట్లాడుతాడు "కబుర్లపోగు మంచి వాడు"గా మాట్లాడతారు శ్రీ గుమ్మడిని మంచి కబుర్ల పోగుగా భావించాలి ఆయనకు పుస్తకాలు చదవడం— ఇంగ్లీషు సినిమాలు చూడటం అనేవి రెండూ జున్నుముక్కంత ఇష్టం (జున్నుముక్క సంగతి నాకు తెలీదండోయ్ !)

ఒకసారి గభిక్కున అనలు వేయమన్న సెట్‌మీద వచ్చేయడం జరుగుతుంది సర సాధారణంగా జరగదు గాని, అప్పుడప్పుడైనా జరుగుతుంది— ఒకసారి ఓ గమ్మత్తు జరిగింది అది జరగడంకాదు గొప్పతనం, దానిని శ్రీ గుమ్మడి గ్రహించి, వెంటనే 'రీటేక్'కు సిద్ధమవడం—అదీ ముఖ్యం ఆయన 'కబీరు'వేషం వేస్తున్నారు నాగయ్యగారు రామదాసు ఆయనా, గురువుగా "కబీరుగారూ"—యిద్దరూ భోజనాలకు పరిబంతి కూచుని చేశారు

ఇద్దరూ పూర్తికాంగానే లేచి నిలబడ్డారు 'కబీరు' 'రామదాసు' కంటే చురుకుగా 'లేంగు', కాదు గాని, ఇంచుమించు అంత చురుకుగా లే నించున్నాడు వెంటనే 'గుమ్మడి' వాలిక్కుర్చుకుని "సారీ ! వాలోని కబీరు లేవాలి గాని, గుమ్మడి కాదు మళ్లీ టేకు తీసుకుందాం సార్" అనేసి, కూచో కబీరైపోయి లేచాడు అదీ ఈ నటుడు పడవల్సిం జాగర్త ఊరికే ఇది ఉదాహరణకి చెప్తున్నానే గాని, శ్రీ గుమ్మడి తన 'వ్యక్తి'ని తొలిస్తుకుంత పాత్రను ఆవహింప జేసుకోడం మనం చాలాసార్లు చాలా సినిమాల్లో చూస్తాం ఆయనకు గల 'కంఠధ్వని' ఒకటి రకరకాల మాడ్యులేషన్‌లు కలిగి అది బాగా తోడ్పడుతుంది కూడా

శ్రీ గుమ్మడి వెంకటేశ్వరరావు కౌటుంబిక సాంఘిక చిత్రాలు రెంటిలోనూ రాణిస్తున్నారు ఈ ఏడాది విడుదలైన, విడుదల కానున్న అనేక తెనుగు చిత్రాలలో ఆయన విశిష్టమైన పాత్రలను పోషిస్తున్నాడు 'గుమ్మడి' నటన ఉన్నత స్థాయిలోని ఖ్యాతి యింకా రెట్టింపుగానూ రావాలని, ఆయన 'బౌండరీ' కొట్టంగానే సెంచరీ పూర్తయిందని చప్పట్లుకొట్టే పాఠకులతో నేనూ ఆ సంబరం పంచుకుంటానని అంటూ ఈ కారక్టర్ నటుని ఉజ్వలభవిష్యత్తు నాకాంక్షిస్తున్నాను ★



'మెరుపులు దిద్దుకుంది యితని నటన' [మాయింటి మహాలక్ష్మిలో]

మూడు మనువుల హంతకుడు

27 వ, పేజీ తరువాయి

రోజు వచ్చింది. (అదే సంవత్సరం) ఆరోజు డిశంబరు నాలుగో తారీఖు. పెడర్జీ, ఏగ్నెస్ యింటికి వచ్చి, 'ఆ విషయం' తెలియజేశాడు. ఏగ్నెస్ కుటుంబానికి చెందిన వారెవరూ కనీసం పెడర్జీని చూడనైనా చూడలేదు. ఏగ్నెస్ తన సోదరి మాన్ట్రియల్‌కి ఫోన్‌చేసి, "నేను వివాహం చేసుకున్నాను. వివాహానికి నిన్ను పిలవనందుకు క్షమించు. చాలా అనుకోకుండా జరిగింది. ఆరు గంటల క్రితం వరకూ అసలు నేను పెళ్ళిచేసుకోబోతున్నట్టు నాకే తెలియదు కానీ, అతను నాకు ఎంతో నచ్చాడు. చాలా చలాకీ అయినవాడు, ప్రపంచంలో అంత చలాకీ అయినవాణ్ణి నేనెన్నడూ చూడలేదు" అని అమితానందంతో చెప్పిందట

పెడర్జీకూడా తమకి ఫోన్‌చేసి, తమూ, ఏగ్నెస్ 'హనీమూన్'కి ఇంగ్లండ్ వెళుతున్నట్టూ, ఆనక వెస్ట్ జర్మనీలో తన ఎస్టేటులో కొన్నాళ్ళ గడప దల్చుకున్నట్టూ, కనుక ఏగ్నెస్‌నీ, తననీ ఒక ఆర్నెల్లపాటు ఎవరూ చూడడం కుదరదనీ, తన ఎస్టేటులో కొన్నాళ్ళు గడిపాక— అట్నుంచి తన జన్మస్థానమైన యుగోస్లావియా వెళ్ళదలుచుకున్నట్టూ— ఆ ప్రాంతాలు ఆమెకు చూపించ దలుచుకున్నట్టూ — తెలియజేశాడని — ఏగ్నెస్ బంధువులు నాకు తెలియజేశారు.

ఏగ్నెస్ 'హనీమూన్'కి సరుకూ—సరంజామా సర్దుకోడంతో నిమగ్నురాలైపోయింది. బ్యాంకులోంచి ఇరవై అయిదువేల డాలర్లు తీసి, ఐదువేల డాలర్లు తన సొంత ఖర్చుల కుంచుకుని, మిగతా డబ్బు తన భర్త 'కెప్టెన్' చేతికిచ్చింది. ఆ డబ్బు— ఇద్దరూ తీసుకునే పద్ధతిలో — లండన్ బ్యాంకులో వేయాలని చెప్పింది. కెప్టెన్ పెడర్జీ, ఏగ్నెస్— డిశంబరు 20వ తేదీన ఇంగ్లండ్‌కు బయలు దేరాలని నిర్ణయించుకున్నారు.

డిశంబరు 20కి ముందుగా ఏగ్నెస్ 'పోర్ట్'కి వెళ్ళి, కొన్ని సామానులు తన పేరుమీదుగా 'బుక్' చేయించింది. ప్రయాణికుల జాబితాలో ఆమెకు తన భర్త పేరు కనబడలేదు. అయినా ఆమె ఏ కీడూ శంకించలేదు. ఏదో కారణంవుండి వుంటుందని సరిపుచ్చుకుంది. ఆమెకు అతను ఏమని నచ్చ చెప్పాడో తెలియలేదు— పెడర్జీ— తనకి వేరే పని వుందనీ, ఆనక తను బయల్దేరాతాననీ భార్యకు నచ్చ చెప్పాడని— ఏగ్నెస్ మెయిడ్ సర్వెంట్ (ఆడ నౌకరు) మాతో చెప్పింది.

ఆనక— పెడర్జీ తన సరుకూ, సామగ్రీ అన్నీ పట్టే అంత పెద్ద పెట్టె కావాలని బజార్లో తిరిగినట్టు ఒకతనిద్వారా తెలిసింది. 'ఎవెన్యూ' మూడో షాప్‌లో ఒక సెకండ్‌హాండ్ పెట్టె కొని, కొట్టువాళ్ళతో దాన్ని తన నివాసానికి చేర్చమని చెప్పినట్టు— ఆ షాపు యజమాని నాతో చెప్పాడు. ఆ రాత్రి అతను 'ఎవెన్యూ' రెండో షాప్‌లో— పది డాలర్లు ఖరీదు చేసే రెండు రేజర్ బ్లేళ్ళూ, (గది) శుభ్రంచేసే పౌడరు, నిద్రమాత్రలు తీసుకున్నట్టు ఆ షాపు యజమాని సైమన్ ఫైన్‌గోల్డ్ చెప్పాడు. 'న్యూయార్క్ చట్టం' ప్రకారం నిద్రమాత్రలు

కొన్నట్టు సంతకం కూడా చేశాడనీ, ఆనక చాలా సేపు కూర్చుని, జర్మనీ—రాజకీయాలు మాట్లాడాడని కూడా చెప్పాడు. జర్మనీలో వున్న తన బంధువు లేం చేస్తారో అని తనకి భయంగా వుందని చెప్తే— పెడర్జ్ పక్కున నవ్వి, హిట్లర్ జర్మనీ— నియంతగా ఎంతో కాలం వుండడనీ, తన కా నమ్మక ముందనీ చెప్పాడని సైమన్ చెప్పాడు.

ఆనక పెడర్జ్ తన భార్య—గదిలోకి వచ్చి, అక్కడ మెయిడ్ సర్వెంట్—ఫ్లోరామిల్‌ని చూసి, ''బాగా అలసి ఉన్నావు. రేపు పనిలోకి రాకుండా విశ్రాంతి తీసుకో'' అని అన్నాడని ఫ్లోరామిల్ చెప్పింది.

మరో కాస్సేపటికి అతని తలుపు శబ్దం అయింది. పెడర్జ్ లేచి తలుపు తీసేసరికి మందుల షాపు—యజమాని సైమన్‌ఫైన్‌గోల్డ్ కనుపించి, తను రెండు డాలర్లు చిల్లర ఎక్కువిచ్చినట్టు చెప్పాడు! పెడర్జ్ తలుపు ఓరవాకిలిగానే ఉంచి, చిల్లర అతని కిచ్చేసి, కోపంతో తలుపు బఢేల్న వేశాడు.

మర్నాడు పగలల్లా—యిద్దరూ ఎవ్వరికీ కనబడలేదు. సాయంత్రం అయ్యేసరికల్లా పెడర్జ్ తన 'పెద్ద పెట్టెను' పట్టించుకుని ఓడరేవు చేరి, 'ఎలివేటర్' (బరువుల నెత్తి ఓడలో పెట్టే యంత్రం ఉన్నచోటు) దగ్గర పెట్టించాడు. ఆ మర్నాడు—తన పెట్టెను 'వైట్ స్టార్ లైనర్ ఒలింపిక్' ఓడలో పెట్టాలని 'వైన్ బెగర్ ట్రాన్స్ పోర్ట్ కంపెనీ' వాళ్ళతో చెప్పాడు.

ఆ ట్రాన్స్‌పోర్ట్ గుమాస్తాలల్లో ఒకతన్ని కలుసుకుని వివరాలు అడగగా, పెడర్జ్—భార్య ఏగ్నెస్ క్రితంరోజు వెళ్ళిపోయిందని, అతను తనతో చెప్పినట్టు చెప్పాడు ఆమెను అతను ఇంగ్లాండులో కలుసుకోవలసి ఉందని చెప్పాడని కూడా చెప్పాడు

ఏగ్నెస్ ఫిలడల్ఫియాలో కొన్నాళ్ళ, గడపడానికి వెళ్లిందని తనతో పెడర్జ్ చెప్పినట్టు—'సర్వెంట్' ఫ్లోరా మాతో చెప్పింది

ప్రయాణం అయ్యేనాటివరకూ ఫ్లోరాయే అతనికి 'నౌకరు' గా ఉంది. 'ఒలింపియా' లో తన నాలుగు పెట్టెలూ వేస్తున్నపుడు అతను నాకేం అని కూర్చోక వాళ్ల వెంట తిరిగి పైకీ కిందికీ పరిగెట్టి, వాటిని చాలా జాగ్రత్తగా, తన కమవైనచోట పెట్టించుకున్నాడు అప్పటికీ కొంచెం విసుక్కున్నాడు

అతని సామాన్లలో కొన్ని 'లగేజి రూము' లో పెట్టారు 'ఆ' పెద్ద పెట్టె మాత్రం అతను అతి జాగ్రత్తగా తన కేబిన్‌లో పెట్టించుకున్నాడు అతని కేబిన్ చాలా చిన్నదైనా—కింది అంతస్థులో ఉండి, 'పోర్టుహోల్' లోంచి సముద్రం కనబడేలా, 'అనువు' గా ఉంది

ఓడ బయలుదేరేనాడు అతను చకచక, తన— కేబిన్—కి 'పెళ్లికొడుకు'లా -- 'వంటరి'గా వచ్చాడు ఏగ్నెస్ ఏమయిందన్న సంగతి ఎవ్వరూ పట్టించుకోలేదు పెడర్జ్ మామూలుకన్నా చాలా హుషారుగా ఉన్నాడు అత న్నెవరూ ఏ విధమైన తలతిక్క—ప్రశ్నలూ వెయ్యలేదు.

ఆరు రోజుల ప్రయాణంలోనూ పెడర్జ్ ఒక్కసారైనా, తన 'కేబిన్' దాటి బయటకి రాలేదు. సముద్ర ప్రయాణం ఒంటికి పడనివాడిలా, ఇంటికి బెంగపడినవాడిలా—ఎప్పుడూ తన 'కేబిన్' లోనే ఉండిపోయాడు.

కెప్టెన్ పెడర్జ్ చాలా కలేజా అయిన మనిషనీ, మితభాషి కాదనీ, సిరియా దేశానికి చెందిన వ్యవసాయదారులను గురించి, వారి వింతరకం ఆహారాలను గురించి గంటల తరబడి మాట్లాడేవాడనీ, అంత మాట్లాడినా—పరధ్యానంగా ఉండేవాడనీ, ఇంటిమీదకి గాలి మళ్లడంవల్ల అలా ఉండేవాడేమోననీ, అమెరికా తనలాటి వాళ్ళకి పనికి రాదనీ, అక్కడ ప్రతివాడికీ డబ్బు కుప్పలు తిప్పలుగా సంపాదిద్దామనే దుర్బాహమనీ, జీవితం కోసం నానా యాతనలూ, పాట్లూ పడేచోటంటే తనకు అసహ్యమనీ, (పెడర్జ్) తనతో చెప్పాడని—ఆ ఓడ నౌకరు నాతో చెప్పాడు.

ఆ ఓడ నౌకరును కలుసుకునే అవకాశం న్యూయార్కు పోలీసు శాఖ నాకు కలిగించింది.

ఒక పెద్ద 'ఐరన్ సేఫ్' (ఇనుప బీరువా వంటిది) కొందామని ప్రయత్నించి—విఫలుడైనట్టు తనతో పెడర్జ్ చెప్పాడని కూడా ఆ నౌకరు చెప్పాడు.

''అతని కేబిన్‌లో ఉన్న పెద్ద పెట్టెను తెరవగా, ఎప్పుడైనా నువ్వు చూశావా ?'' అని అతన్నడిగాను.

''ఆహా . చాలాసార్లు చూశాను. ఓసారి పెట్టె తీసి, ఓ 'టై' తీసుకోడం కూడా చూశాను.''

''అతని కేబిన్‌లో నీ కేదైనా వాసన లాటిది వచ్చిందా ?''

''వ్చ్—అలాటిదేదీ లేదు'' అన్నా డతను.

*　　*　　*

కెప్టెన్ పెడర్జ్‌కి 'శాస్త్ర సమ్మతమైన భార్య' ఒకామె ఉన్నట్టు తెలిసింది. ఆమె ఫ్రెంచి దేశపు స్త్రీ. పేరు మార్గరెట్ సుజిన్. కోల ముఖంతో, శుభ్రమైన దుస్తులతో ఆమె ఎప్పుడూ పరిశుభ్రంగా, ఆరోగ్యంగా ఉంటుంది వాళ్లిద్దరికీ మార్చి 1933 న వివాహం జరిగింది.

పెడర్జ్ బెల్‌గ్రేడ్‌లో 'ఎవరో' ఒకామెను 'వివాహం చేసుకుని, ఆమె డబ్బంతా చక్కగా స్వాధీనపరచుకుని, ఆమెను 'అతి బీద' దానిగా చేసి చెక్కేసి పోయినట్టు యుగోస్లావ్ రికార్డు తెలిసింది.

తన భర్త ఎప్పుడూ తన కళ్లెదుటే ఉండాలనుకునే జాతి మనిషి కాదు సా అత నెప్పుడు, ఎక్కడికి, ఎందుకు, ఎలా సరే, హాయిగా ప్రపంచ సౌఖ్యాలనుభవించడాని పోయే డబ్బుతో తిరిగి వస్తే చాలనుకునే మనిషి. అతను న్యూయార్కులో ఉన్నపుడు అతనికి రాసిన ఒక ఉత్తరం చూశాము.


'—డబ్బు ఎలా సంపాదించినా సరే, ఏం సరే, ఎంత కష్టపడినా, పడకపోయినా లోకంలో ఉన్న సుఖాలన్నీ పొందే అంత తేవాలి—అదే నాకు ఆనందం'—అని, ఆ ఉత్త ఉంది

పెడర్జ్ లండను చేరాక, అతని భార్య మా కొద్ది మార్పులు చేయబడిన ఏగ్నెస్ దుస్తుల నగల్లోనూ తళతళ లాడిపోయింది. పత్తాలే మాయమైన ఏగ్నెస్‌ని గురించి గానీ, డబ్బుని గురించి గాని ఎవ్వరికి తెలియనే తెలి

ఏగ్నెస్ తన భర్త కెప్టెన్ పె ఇండియా వెళుతున్నట్టు—లండన్ నుం కేబుల్ తనకి వచ్చిందని ఏగ్నెస్ సోదరి— టఫ్‌వర్సన్ మాకు తెలియజేసింది.

ఆనక, మళ్లీ మూడు నెలలు గడి ఏప్రియల్ (1934) వచ్చింది ఏగ్నెస్ నుం సమాధానం రాలేదు. ఆమె సోదరి 'శాలి' కి పుట్టింది. తమాయించుకోబోయింది. కాని ర్లేదు. ఏగ్నెస్ చాలా గట్టి నికరమైన నియ గల మనిషి ప్రత్యేకంగా—ఉత్తరాలు రా విషయంలో అసలు అశ్రద్ధ చేయదు. మనిషి నాలుగు నెలలు కిక్కురు మ ఊరుకోడం—శాలికి గాబరా కలిగి న్యూయార్కులో 'తప్పిపోయినవారి సమాచా వెళ్ళి—ఆ బ్యూరో హెడ్, జాన్. జె ఐర్స్‌ని కుని విషయం చెప్పింది.

''మా సోదరి ఏగ్నెస్ చాలా నికరమైన మాలు గల మనిషి. బాగా చదువుకుని,



''పురుగులమీద వాడొచ్చునని నువ్వే చెప్పావుగా!...''

మూడు మనువుల హంతకుడు

గణించిన లాయర్, వయస్సులో చిన్నదేమీ కాదు. ఏనాడూ యిన్నాళ్ల జాబు వ్రాయకుండా ఉండ లేదు. ఇందులో ఏదో కీడు ఉండి ఉంటుందని నాకు భయంగా ఉంది. మీరు తప్పక సహాయం చేయాలి" అంటూ ఆమె కంట నీరు పెట్టు కుంది.

ఆమె రిపోర్టు చేయడంవల్ల—ఐవాన్ పెడర్జి సంగతి సంగ్రహంగా తెలపమని మాకు (బెల్ గ్రేడ్‌కి) ఒక కేబుల్ వచ్చింది. ఐవాన్ పెడర్జి నేరాలు, అతని జీవితం సంగ్రహపరచి, మేము వారికి తెలియజేస్తూ—'అతన్ని' పట్టుకోవడంలో సహాయం కోసం కొందర్ని నియోగిస్తే మంచిదని తెలియజేశాము.

ఈవిధంగా అతని 'వేట' ప్రారంభమయింది. నేను న్యూయార్కు వెళ్లి—అక్కడనుండి చాలా దేశాలు అతనికోసం తిరిగాను. కొన్ని కొన్ని కొత్త విషయాలు తెలిశాయి. ఆనక, న్యూయార్క్ వదలి ఫ్రాన్స్ బయలుదేరాము. పారిస్‌లో నేను అంత ర్జాతీయ పోలీసు శాఖవారిని కలుసుకుని, మాట్లాడి ఈ 'నకిలీ కెప్టెన్' ని పట్టుకోడానికి వారంటు పొందాము.

రివాజుగా, అతను బాగా తెలివిగా అంతర్ధాన మైపోయాడు. చివరికి—అతను 'తన భార్య' తో వియన్నాలో ఉన్నట్టు ఆచూకీ తెలిసింది. అతనూ అతని భార్యా—స్వేచ్ఛా విహారం కోసం వియన్నాలో మకాం వేసినట్టు తేలింది.

గమ్మున వియన్నా చేరాము. పెడర్జి 'భార్య' ఏగ్నెస్ కాదనీ, అతని 'అసలు భార్య' మార్గరెట్ అనీ తెలుసుకుందుకు ఎంతోసేపు పట్టలేదు.

ఇద్దరు ఆస్ట్రియా డిటెక్టివ్‌లతో నేను అతన్ని కలుసుకుని, ఏగ్నెస్‌ని గురించి అడిగినపుడు అతను ఏమాత్రం ఖంగారుపడక—చిన్నగా నవ్వాడు:

"ఆహా! ఏగ్నెస్ నాకు దివ్యంగా తెలుసు. చాలా చలాకీ అయిన మనిషి. కుషీగా ఉంటుంది. ఆమె కోసం కొంత డబ్బు కూడా ఖర్చు చేశాను" అన్నాడు స్మితంగా.

"మీ రామెను వివాహం చెసుకోలేదా ?" అని నేను, మార్గరెట్‌కి బోధపడాలని, ఫ్రెంచి భాషలో అడిగాను. ఆమె ముఖ కవళికలనుబట్టి—ఆమెకీ పెళ్లి సంగతి తెలీదని పసిగట్టాను.

ఈ ప్రశ్న కతనేమీ ఖంగారుపడలేదు.

"ఏమిటి ?—పెళ్లా—భలే—ఏగ్నెస్‌ని నేను పెళ్లా డ్డమా ? న్యూయార్క్‌లోనా—భలే వింతగా మాట్లాడుతారే మీరు. వినడానికి చాలా ఆనందంగా ఉంది. ఆమెను నేను పారిస్‌లో కలుకున్నాను. కొన్నాళ్ళు ఆనందంగా తిరిగాము. ఆమె బహుశా యిప్పుడు ఇండియాలో ఉండి ఉంటుంది—కూడా. ఎవరైనా ఉన్నారో లేదో నాకు తెలీదు" అన్నాడు నుబ్బరంగా, నిబ్బరంగా.

అప్పటికి యింకేమీ అడగడానికి, చేయడానికి లేక్లేక "థాంక్యూ" అనుకుంటూ వచ్చేశాము. అతను ఏగ్నెస్‌ని వివాహం చేసుకున్నట్టు 'ఆ' చర్చి అధికారి వద్ద నుంచి—సాక్ష్యులతో సహా ఒక ఉత్తరం ఉంటే, అతన్ని చాలా సులువుగా ఉరి

కంబుల విక్కించుకొన్నా. ఆ ఉత్తరం పట్టుకొని, అతని యింటికి వెళ్లి అతనికి చూపాను.

మార్గరెట్ కొయ్యబారిపోయింది

అతనో ఆహ్వాన పత్రికను చూసినట్టు చూశాడు. మనిషి రవ్వంతైనా ఖంగారు పడలేదు

"అమెరికా ఆడవాళ్లు చాలా అహంభావత్వం గల వారు. ఆమె పొగరు అణచడానికి నేనా పెళ్లి చేసుకోవలసివచ్చిందంతే. ఉత్తుత్తి పెళ్లి— మవ్వేం గాబరా పడక" అని భార్యకి నచ్చచెప్పాడు.

కానీ మార్గరెట్, ఆమెతోపాటు నేను అతని మాటలూ నమ్మలేదు. చూస్తూండగానే తను ఏగ్నెస్‌ని అసలు పెళ్లి చేసుకోలేదనీ, అసలామెను ఎరగననీ బుకాయించాడు

"మేం మిద్దరం ప్రయాణం అయ్యేముందు రోజు—డిశంబరు 20 వ తేదీన మా యిద్దరికి చిన్న పోట్లాట వచ్చింది. పెళ్లికాకుండా నాతో రానని ఆమె చెప్పింది. కానీ, నేను పెళ్లికిససే మిరా అన్నాను. నామీద కోపం వచ్చి తను వంట రిగా, ఆ రాత్రికే వెళతానని బెదిరించింది. కానీ వెళ్ళలేదు. మరునాడు మాన్ట్రియల్‌కు వెళ్లింది. అక్కడనుండి నాకు ఫోన్ చేస్తాననీ, లండన్ రమ్మనీ, అక్కడ కలుస్తాననీ వెళ్ళేముందు చెప్పింది. కానీ, ఆమె ఫోన్ చెయ్యనూ లేదు, నేను లండన్ వెళ్లనూ లేదు మళ్ళీ ఆమెను నే నసలు చూడలేదు" అన్నాడు స్థిమితంగా.

మా ముఖ కవళికలు చూసి, మేము తనవి బంధించే ఆలోచనల్లో ఉన్నామని పసికట్టి—తను ఆస్ట్రియా రక్షణలో శరణుడుగా ఉంటున్నావనీ, బెల్‌గ్రేడ్ నుంచి (చాలాకాలం క్రింద) వలస వచ్చి ఆస్ట్రియాలో ఉన్నందువల్ల—బెల్‌గ్రేడ్ నేరాల మీద, నెపాలమీదా తనను బంధించడానికి వీలులేదని చెప్పాడు

అప్పటికే అత నిల్లు సోదా చేశాము కానీ అతన్ని నేరంలో యిరికించడానికి సహకరించే ఏ ఒక్క వస్తువుగానీ, ఆధారంగానీ దొరకలేదు న్యూయార్కులో అయినట్టే అయింది ఆనుమా నించిన హత్యాకాండకి మా పరిశోధన ప్రారంభానికీ మధ్య చాలాకాలం వృధా అయిపోయింది. 'ఒలింపిక్' లో అతని కేబిన్ వెతికి—వ్—అవి తేల్చు కున్నాము. 'ఆనాటి' నుండి అనేకసార్లు ఆ కేబిన్‌ని శుభ్రంచేసి ఉండడంవల్ల ఏవీ దొరకలేదు.

ఏగ్నెస్ టఫ్‌వర్సన్ మాయమయిన సంఘ టనకు ఏ చిన్న 'జాడ' కూడా మాకు దొరకలేదు. పెడర్సీ ఆమెను తప్పక హత్యచేసి ఉంటాడని మా అంతరాత్మలు ఘోష పెడుతున్నా—కోర్టు అంత రాత్మ ఘోషలకూ, సాక్ష్యాలకు విలువివ్వదు. వేరే సాక్ష్యాలు, నిదర్శనాలు కావాలి. కనీసం అతన్ని బుకాయించటాని కయినా వీల్లేదు. పెడర్సీ చేసినది ఎంత దారుణమైన హత్యాకాండయినా— అనుమానంమీద అతన్ని బంధించడానికి, నిర్బం ధించడానికి వీల్లేదు.

ఆస్ట్రియాలో అత నే నేరమూ చేయనందువల్ల —వియన్నాలో అత నున్నంత కాలం అతన్ని ఏమీ చేయడానికి వీల్లేదు. అంతర్జాతీయ న్యాయశాస్త్రం ప్రకారం—ఒక రాష్ట్రంలో నేరం చేసిన వ్యక్తి— మరొక రాష్ట్రంలో ఉన్నా—ఆ వ్యక్తిని పట్టు కునే అధికారం పొందాలి, కాని అతను ఆస్ట్రియా శరణుడుగా రక్షణ కోరితే ... ఇదంతా తేలికయిన పని కాదు.

అతను ఏగ్నెస్ భౌతిక దేహాన్ని ఎలా మటు మాయం చేశాడన్న విషయంమీద మేమంతా వియ న్నాలో గంటలు తరబడి చర్చించుకున్నాము. చాలా వ్యూహాలు తట్టాయి కానీ, అవి వ్యూహాలై వూర్కు న్నాయి.

ఏగ్నెస్‌ని చంపి, ముక్కలు ముక్కలుగా చేసి, కాల్చి, బూడిద చేసివుంటాడని మాతో ఒకరు అభి ప్రాయపడ్డారు. ఆ పద్ధతిలో అయితే చాలా హాయిగా చేసుండచ్చనుకున్నాము. నిద్ర మాత్రలు ఎక్కువ మోతాదులో ఆమెకు వేసి, చంపి, ముక్క లుగా చేసి 'ఆ పెట్టెలో' పెట్టి—'ఒలింపిక్' లో తన కేబిన్‌లో పెట్టుకుని ఉండచ్చనీ, ఆ కారణం వల్ల—సామాన్యంగా మొదటి తరగతిలో ప్రయాణం చేసే పెడర్సీ ఆనాడు 'బి' క్లాస్‌లో ప్రయాణం చేశాడనీ, 'పోర్ట్‌హోల్' కి దగ్గరగా ఉన్న కాబిన్ తీసుకోడంలో మర్మం అదేననీ, రేజర్ బ్లేడులూ, (ఇల్లు) శుభ్రంచేసే పొడరు కొనడానికి కారణం వూహించవచ్చు అని మరొకరు ఉద్ఘాటించారు.

ఆమె శరీరాన్ని చిన్న చిన్న ముక్కలుగా కోసి, ప్రయాణకాలంలో తన కేబిన్‌లోంచి అట్లాంటిక్ మహాసముద్రంలో జలచరాలకి ఆహారంగా వేసి ఉండచ్చని నే నభిప్రాయపడ్డారు.

విలేఖరి : మీ అభిరుచులు ఏమిటి?

తార : జిలేబీ, చపాతీ ఇత్యాదులు.

కనకదుర్గ (మద్రాసు)

పెడర్సీ వియన్నాలో ఉన్నంతకాలం అతనిమీద 'ఈగ' కూడా వాలడానికి వీల్లేదు. ఆ సంగతి నాకన్నా అతనికే ఎక్కువ తెలుసు

ఏగ్నెస్—హత్యానేరం కేవలం రాజకీయపు కుత్సి తను ఏక—రాజాధిపత్యానికి వ్యతిరేకవాది అవడం వల్లా, (జర్మనీ, ఇటలీలలో వలె) నియంతృత్వాన్ని బలపరచడంవల్లా, యుగోస్లావియా ప్రభుత్వం తన మీద కక్షగట్టి— ఏగ్నెస్ హత్యానేరం తన మీద రుద్ది, తనని బంధించాలని చూస్తోందని,— పెడర్సీ, ఆస్ట్రియా ప్రభుత్వానికి నచ్చచెప్పాడు.

'బ్రతుకు— బ్రతకనియ్' అనే సిద్ధాంతం బాగా వంట పట్టించుకున్న ఆస్ట్రియా ప్రభు త్వం అతని విషయంలో జోక్యం కలిగించుకుని, వ్యక్తిగతంగా అతని జీవితానికి హాని కలిగించడాని కంతగా యిష్టపడలేదు. పైగా పెడర్సీ తన తొందరలో ఇటలీ వెళ్ళిపోతానని కూడా తెలియ జేశాడు

ఈ పరిస్థితుల్లో— అంతర్జాతీయ న్యాయ శాస్త్రం ప్రకారం— నేరస్తుడు పరాయిదేశంలో వున్నా, పట్టుకునే అధికారం పొందితే కాని, లాభం లేదని— 'కోలియర్‌మెయిల్' (అమితమైన వేగంతో పోయే వార్తావాహిని) ద్వారా అమెరికా గవర్న మెంటుని తొందరచేశాను. ఏగ్నెస్ అమెరికా—వాసి అవడంవల్ల ఆమె హత్య ఎలాటి పరిస్థితుల్లో అయినా వదలి నిర్లక్ష్యంచేయడానికి వీల్లేదు. న్యూయార్క్‌లోని యఫ్. బి. ఐ. వారిన్నీ, ఇమి గ్రేషన్ శాఖ (పరదేశాలనుంచి వలసవచ్చేవారి వివ రాలు సేకరించే శాఖ) కలిసి, — పెడర్సీని తిరిగి బలవంతంమీదయినా సరే న్యూయార్క్ తెప్పించే మార్గాన్ని ఆలోచించారు.

1933లో పెడర్సీ అమెరికా వచ్చినపుడు— (అమెరికా చట్టం ప్రకారం)— అమెరికా వచ్చే వారందరూ ప్రమాణ పూర్వకంగా సంతకం చేసే పత్రం మీద తను వంటరివాణ్ణని రాసి, సంతకం చేశాడు. కానీ, నిజంగా అతను వంటరివాడు కాదు. అతను మార్గరెట్ అనే ఆమెను వివాహం చేసు కున్నట్టు తేలింది. కనుక ప్రమాణ పూర్వకంగా— ఒక ప్రభుత్వానికి రాసిచ్చిన పత్రం— 'పచ్చి అబద్ధం' అని బుజువయింది

1934, ఆగస్టు రెండవతేదీన— న్యూయార్కు ప్రభుత్వం— ప్రమాణ పూర్వకంగా రాసిన పత్రంలో అబద్ధం రాసి, ఆ ప్రభుత్వాన్ని మోసగించాడన్న నేరం పెడర్సీమీద ఆరోపించి, అంతర్జాతీయ న్యాయశాఖకి తెలియజేసింది. దానివల్ల పెడర్సీ వియన్నా—కోర్టుకు హాజరయ్యాడు. పెడర్సీ తన పాత పాట పాడి, వినిపించాడు. తను యుగోస్లా వియా రాజరికాన్ని దూషించి, నియంతృత్వాన్ని వెనకేసుకొచ్చినందువల్ల తనమీద ఏదో ఒక నేరం మోపి— దేశద్రోహిగా నిరూపించి, చంపడానికి 'ఆ ప్రభుత్వం' ప్రయత్నిస్తోందని నచ్చచెప్పాడ వియన్నా జ్యూరీ అతని కథనానికి అబ్బుపడింది జాలిపడింది నమ్మింది. చివరికి అతన్ని నిరా రాధిగా ఎంచి,— అతన్ని వప్పగించడానికి నిరా కరించింది.

అనక— బెల్‌గ్రేడ్, న్యూయార్కుల మధ్య కేబుల్స్ ద్వారా కొంత గర్స జరిగింది. తత్ఫలితంగా 'ఇద్దర్ని పెళ్ళాడిన నేరం' అతనిమీద రుద్దారు ఈ సారి ఆస్ట్రియన్ కోర్టు అతనిమీద నేరాన్ని అంగీకరించింది.

నేను ముందు చెప్పినట్టుగా- ఏ డిటెక్టివు తన మొట్టమొదటి కేసును చెయ్యలేనం జాగ్రత్తగా నేను నా మొదటికేసు (పెడర్సీ కేసు నిర్వహించాను. కానీ, పెడర్సీమీద హత్యా నేరం మాత్రం నిలవలేదు. అతను అతి నేర్పుగా, అ లీలగా హత్యా నేరంలో యిరుక్కోకుండా తప్పించు కున్నాడు. నిరుత్సాహంతో, నిస్పృహతో నేను బెల్‌గ్రేడ్ బయలుదేరేసరికి అతను వియన్నా జైల్లో వున్నాడు. నేను చెయ్యవలసిన పనిలో— శక్తి వంచన లేకుండా, చెయ్యగలిగినంతా చేశాను.

పెడర్సీని న్యూయార్కు తీసుకు—వెళ్ళారు తన మీద మోపబడిన బుడిబుడి నేరాలకు అత మీద నిరుత్సాహపడలేదని నాకు తెలిసింది హాయిగా, కులాసాగా, నవ్వుతూ, ఆనందిస్తూ వున్నాడు. న్యూయార్కు చేరాక, ఆ ప్రభుత్వ అనుమతి మీద తన భార్య మార్గరెట్‌కి— 'ఓ అద్భుతం సంభవిస్తుంది' అని కేబుల్ ఇచ్చాడు.

1935, ఫిబ్రవరి పదకొండవ తేదీన— త మీద మోపిన "ఇద్దర్ని పెళ్ళాడిన నేరానికి' తను బాధ్యుణ్ణి కాదనీ, ఏగ్నెస్ తనని మోహమాయ పెట్టి, బలవంతంచేసి, వివాహం చేసుకుందనీ— ఓ చిన్న విన్నపం చేశాడు. కానీ, పెడర్సీ విన్నపాన్ని పెడచెవిన పెట్టి— అతనికి పడిన రెండున్న

సంవత్సరాల శిక్షను ఐదేళ్ళకు మార్చి, 'అటలన్ పెనిటెన్షియరీ'కి పంపారు. పెడర్జీ జైలు—జీవితంలో ఒక్కడితో తప్ప మిగిలిన అందరితోనూ కులాసాగా వుండేవాడు. ఆ ఒక్కడూ మాత్రం పెడర్జీని ఎప్పుడూ ద్వేషిస్తూ చీదరించుకుంటూ వుండేవాడు. ఒకనాడు ఉన్నట్టుండి వాళ్ళల్లో వాళ్ళకి ఓ దొమ్మీ ఏర్పడింది. ఆ కొట్లాటలో పెడర్జీకి ఒక కన్నూ, ఎనిమిది పళ్ళూ పోయాయి. జైలు—వార్డెన్ వచ్చి ఆదుకునేసరికి జరగవలసిందేదో జరిగే పోయింది.

పంతొమ్మిది నెలలు జైలు—జీవితం గడిపాక, పెడర్జీకి మరో ఊహ తట్టింది. తనశిక్ష పూర్తి అయ్యాక, తనని 'యూరప్'కి అప్పగించవని హామీ

మూరు మనువుల హంతకుడు

యిస్తే— ఏగ్నెస్ ఎక్కడుందో చెప్తానని— తప్పిపోయినవారి సమాచార శాఖ— కేప్టెన్ స్టేన్‌కి పెడర్జీ ఒక 'పెడఅర్జీ' పెట్టాడు. కానీ, ఏగ్నెస్ ఏనాడో మరణించి వుంటుందని ఆశాఖ దృఢంగా నమ్మడంవల్లా, ఏగ్నెస్ బంధువులు కూడా ఆ విషయాన్ని నమ్మడంవల్లా — పెడర్జీ అర్జీనిపెడచెవిన పెట్టి— ఏ సమాధానం యివ్వక ఊరుకున్నారు. ఆమె శరీరం ఏనాడో అట్లాంటిక్ సముద్రం పాలయి దని వారు నమ్మారు.

1940, ఫిబ్రవరి ఒకటవ తేదీన పెడర్జీ జైలునుంచి విడుదలయ్యాడు. తనకి జరిగిన నష్టానికి ఏ మాత్రం విచారించక, గాజుకన్ను పెట్టుకుని, అది కనబడకుండా నల్లని కంటద్దాలు పెట్టుకున్నాడు. ఆనక, అతన్ని యుగోస్లేవియా తరిమేశారు నాజీ పార్టీ యుగోస్లావియామీద 'దండెత్తి' ధ్వంసం చేసినపుడు— చనిపోయిన వారిలో— పెడర్జీకూడా ఒకడయ్యుంటాడని అభిప్రాయపడ్డాము. అతను మళ్ళీ ఎవ్వరికీ కనుపించలేదు.

అతను గనుక నిజంగా చనిపోయివుంటే, ఏగ్నెస్ 'హత్యావిశేషం' కూడా అతనితోపాటు చనిపోయినట్టే ! ★

బెలూన్‌లో ధ్రువయాత్ర

21-వ పేజీ తరువాయి

మాత్రం చీకటిగా ఉంది. బెలూన్ ప్రయాణికులతో వచ్చిన నావికుడు మాత్రం పరిశీలనగా చూసి, నావ పైభాగం చుట్టూఉన్న కటకటాల మీద ఒక మనిషి మోచేతులు ఆనించి నుంచున్నట్లు కనిపిస్తున్నదని చెప్పాడు.

"వాడు కాపలా మనిషిలా గున్నాడు" అన్నాడు ఫాన్ ఎగ్‌బర్గ్. "చూశారుగా, తాగి నిషాలో పడి ఉన్నా జాగ్రత్తగానే ఉన్నారు దొంగ వెధవలు!"

"ఫరవాలేదు ... దీని సంగతి నేను చూసుకుంటాను ... నా కోడి లెయ్యండి..."

అంటూ, తెడ్డు వెయ్యటం ఆపకుండా పడవని నావపక్కకి తీసుకుపోయాడు. తర్వాత, తన మామూలు కంఠస్వరంతో కాక ముక్కులో నుంచి మాట్లాడుతున్నట్లుగా అరిచాడు.

"ఓయ్! నావలో ఎవరయ్యా అది! ... జొనాథనేనా?"

"నేనే" అని సమాధానం ఇచ్చింది ఒక నిద్రమత్తు నిండిన గొంతుక. "ఎవర్నన్ను పిలిచేది?... ఆ! పడవా! వెళ్లిన పనయిందా?"

"ఆహా! అందరినీ పట్టేశాం.... కాని కాప్టెన్ అక్కడే ఉండిపోవలసి వచ్చింది. బెలూన్ వాళ్ల దగ్గర దీపాలు లేవు! కొన్ని కొవ్వువత్తులు తీసుకురావటానికని వచ్చాను! ఒక పొట్లం తీసుకురా!"

"ఊఁ!" అని మాలిగాడు నావ మీద వ్యక్తి "దానికోసం ఇంత దూరం తిరిగొచ్చారా? ఇదంతా బర్లెట్ దొంగనాటకం! మిమ్మల్ని పంపేసి అంతా తనే దోచేద్దామని! అంతా తనకే! ... అంతేగా!"

"సరేలే, తొందరగా పట్టుకురా! మే మిక్కడే కాచుకునుంటాం... మిగతా దోస్తులంతా ఏం చేస్తున్నారు?"

"ఏం చేస్తున్నారా! ఆ! పెద్ద కాబిన్ (Cabin) లో హాయిగా తాగుతూ నన్నొక్కడినీ ఇక్కడ కావలా కాయమని నుంచోబెట్టారు. ....పీల్లున్నారే, సముద్రం సారా అయితే దాన్నంతా తాగేస్తారు!"

ఇలా సణుగుతూ కాపలాదారుడు పడవ లోపలి భాగంలోకి పోయే మెట్లు దిగి వెళ్లిపోయాడు. ఇదే అదను; చకచక నావ ప్రక్కగా వేళ్లాడుతున్న తాటి నిచ్చెన ఎక్కి పైకి వెళ్లారు.

కాని, కొవ్వువత్తులు తీసుకు రావటానికని వెళ్లిన నావికుడు అప్పటికే తిరిగి వచ్చేస్తున్నాడు. కొత్త మనుష్యులు ఇద్దరిని చూసి హఠాత్తుగా ఆగిపోయాడు. తక్కిన వారిని హెచ్చరించేందుకని కేక వేయబోతూ ఉండగానే పాల్ అతని మీదికి ఉరికి బలంగా పిడికిలితో గుద్దాడు. లండన్‌లో ఏ బాక్సరూ (boxer) ఇంతకన్నా బాగా కొట్టేవాడు కాదేమో అన్నట్లుగా ఉంది, అతని దెబ్బ!

ఇక ఈ పడిపోయిన దొంగని గురించి కాలం వృథా చెయ్యకుండా —అతను స్పృహ కోల్పోయాడు— మిగతా వారి సంగతి ఆలోచించవలసి ఉంటుందని పాల్ నిశ్చయించుకున్నాడు.

తమతో వచ్చిన నావికుడికి నావ వివరాలన్నీ బాగా తెలుసు; నిశ్శబ్దంగా దొంగలందరూ తాగుతూ ఉన్న గదివైపుకి తీసుకుపోయాడు. అంతవరకూ ఎవరి కంటా పడకుండా నే వచ్చేశారు.

ఆ గదికి ఒక అద్దాల తలుపు తప్ప వేరే ప్రవేశమే లేదు. ఫాన్ ఎగ్‌బర్గ్, పాల్, నావికుడు: ముగ్గురూ లోపలికి తొంగిచూశారు

అయిదుగురు దొంగలూ లోపలే ఉన్నారు. సారా సీసాలు అమర్చిన ఒక బల్లచుట్టూ ఉన్నారు. ఇద్దరు బెంచిమీదనే పడి నిద్రపోతున్నారు. మరిద్దరు కర్ణకఠోరంగా పాడుతున్నారు. అయిదోవాడు బల్ల మీద పిడికిలితో 'తాళం' వేస్తున్నాడు వారి పాటకి.

తాళంచెవి తలుపుకే ఉంది; లోపల వారికి తెలియకుండా తాళం వేసేశారు. తర్వాత నావికుడి వెంట నార్‌బరోని నిర్బంధించిఉంచిన గదికి వెళ్లారు."

దానికి గడియ వేసి ఉంది. పెద్ద కప్పతాళం కూడా ఒకటి ఉంది. పాల్ తలుపు తట్టాడు.

"ఎవరది?" అని అడిగిందొక బలహీనమయిన స్వరం.

"మై లార్డ్," అన్నాడు పాల్. మేము మీ శ్రేయోభిలాషులం... మిమ్మల్ని విడిపించటానికని వచ్చాము."

"శ్రేయోభిలాషులా! విడిపించటమా?" అన్నదా స్వరం సంతోషం, సందేహం మిశ్రితంగా.

అవసరంగా బయట గడియని తీసి, ఒక చిన్న పరికరంతో తాళం ఊడకొట్టాడు పాల్. తలుపు తెరచి లోపలికి ప్రవేశించిన వారి కళ్లకి ఒక విషాదకరమయినదృశ్యంకనిపించింది.

లోపల ఇద్దరు వ్యక్తులున్నారు. వారి దుస్తులు పీలికలయిపోయి ఉన్నాయి; ముఖాలు మాడిపోయాయి; గడ్డాలు పెరిగిపోయి ఉన్నాయి; ఆ గది సుమారు ఆరు గజాల చదరంకన్నా ఉండి ఉండదు; గోడలో ఒక చిన్న వలయాకారంలో ఉన్న ద్వారంలోనుంచి వచ్చే వెలుతురు తప్పిస్తే వేరే దీపం లేదు. రెండు చిన్నబల్లలమీద తెరచాప ముక్కలు పరిచిఉన్నాయి. అవే వారి పక్కలు. మరికొన్ని చెక్కలూ, బెంచిలూ ఆ గదిని నింపేశాయి. లోపల ఉక్కకి దుర్భరమయిన చెడువాసన వస్తోంది.

"అయ్యా, మీరు మళ్లీ మీ నావ అధిపతులయిపోయారు" అన్నాడు ఫాన్ ఎగ్‌బర్గ్.

"ఇదుగో దీనికంతా కారకుడయిన ధైర్యశాలి!" అన్నాడు పాల్, నావికుడిని చూపిస్తూ.

పాపం బందీలిద్దరూ మొదట దిగ్భ్రాంతులయ్యారు. జరిగేదేదీ వారికర్థం అయినట్లు లేదు. ఏవేవో ప్రశ్నలు వేస్తూ తమను విడిపించిన వారి చేతులు పట్టుకుని, కృతజ్ఞతతో నొక్కుతూ వారీ కూపంలో ఎంతగా బాధపడి ఉంటారో సూచించారు.

పరిస్థితి అర్థంఅయిన కొద్దీ వారి ధోరణి మారుతూ వచ్చింది. త్వర త్వరగానే ఉల్లాసాన్ని కోలుకో గలిగారు. కాని పాల్, ఫాన్ ఎగ్‌బర్గ్‌లకు ఆశ్చర్యం కలిగించిన విషయం బందీలకు తామెవరో తెలియటమే! వారు చకితులవటం గమనించిన నార్‌బరో, అతని సహచరుడు తమకీ ఈ సంగతి ఎలా తెలిసిందో విశదీకరించి చెప్పారు:


అంతకు ముందు, మధ్యాహ్నం ఒక వ్యక్తి సముద్రంలోకి ఉరకపోగా బలవంతంగా ఆపివేయబడిన దృశ్యం గుర్తుకి రావచ్చు. ఆ మనిషి వేరెవరో కాదు, లార్డ్ నార్త్‌బరో సహచరుడు అయిన సర్ జేమ్స్ బ్లుంవెర్స్. నావ ఒక ద్వీపంవద్ద ఆగినట్లు గ్రహించిన సర్ జేమ్స్ తనని కాపలా కాస్తున్న నావికుడు

అశ్రద్ధగా ఉండటం గమనించి సము
ద్రంలోకి దూకి తీరానికి ఈదుకుం
వెళ్ళిపోదామనుకున్నాడు. నా
మీద తగవులాడుతున్నప్పుడు
బెలూన్ కనిపించింది. ఫాన్ ఎగ్‌బర్గ్
బెలూన్‌యాత్ర చాలాకాలంగా
యూరోప్ అంతటా ప్రసిద్ధంగ
ఉండడంవల్ల ప్రస్తుతం తమన
రక్షించటానికి వచ్చినవారు ఎవరో
సులభంగా ఊహించగలిగారు.

లార్డ్‌గారు, సర్ జేమ్స్ మరో
సారి తమ గాఢమయిన కృతజ్ఞ
తెలుపుకున్న తర్వాత అందరు
తిరుగుబాటువర్గానికి చెందిన నా
కులను నిర్బంధించిన గదివైప
వెళ్లారు. ఒక్కొక్కరూ మరికొన్ని
ఆయుధాలు పట్టుకుని ఎటువంటి
ప్రమాదానికయినా సిద్ధంగ
ఉన్నారు. గది దగ్గరకు రాగా
సంకోచించకుండా తలుపు తెరి
శారు. ముందు లార్డు నార్త్‌బరో
లోపలికి నడిచాడు. అతన్ని చూ
గానే లోపల ముగ్గురు భయప
పోయి కరుణించవలసిందంటు
మోకాళ్లమీద పడ్డారు.

(ఇంకావుంది

......నా రిస్టు వాచీ ఆగి పోయింది.....



గోవిందరావు నడుము నొప్పితో పనిచేయలేకపోయెను...



సారిడన్ 'రోష్'

నొప్పిని పోగొట్టును, సేదదేర్చును, నవోత్సాహమును కలిగించును



ఒకే సారిడన్ బిళ్ళ చాలును

ఒక బిళ్ళ ఖరీదు 13 నయా పైసలు

సారిడన్ నొప్పిని త్వరితముగా, విరపాయముగా, నిశ్చయముగా పోగొట్టును. ఒంటినొప్పి, తలనొప్పి, పంటినొప్పి, జ్వరచిహ్నములు, మామూలు అస్వస్థతలకు సారిడన్ వేసుకోండి. పెద్దవారికి 1 బిళ్ళ: పిల్లలకు ¼ నుండి ½ బిళ్ళ వరకు.

'రోష్' తయారు ఏకైక డిస్ట్రిబ్యూటర్లు: వాల్టాస్ లిమిటెడ్

IWT-VT-4796

అతిరిదాన్ని మాత్రం మన్నించడానికి వీల్లేదు."

రమేష్ బదులు పలకలేదు. అతడి మౌనంతో కలవరపడి, రత్న అతడి వైపుకు చూసింది. రమేశుడి మోహం చిన్నబోయింది. గాలికి అతడి ముంగురులు ఎగిరి అతడి నుదుటి మీదికి పడుతున్నాయి

వాత్సల్యంతో రత్న—హృదయం పొంగి పొరలింది. అతడి నుదుటి మీదకు పడ్డ జుట్టును వెనక్కు తోసి, అతడి చేతిని తన చేతిలోకి తీసుకోవాలని పించింది.

కాని, ఎలాంటి సమయంలో నయినా తన మనస్సును తన ఆధీనంలో ఉంచుకోగల శక్తి ఉంది ఆమెకు.

"రమేష్ ....."

"ఏమిటి ?"

"నేను చెప్పింది నిజంకాదా ?"

"కొంచెం మాత్రమే నిజం. కాని, అందరి విషయంలోనూ నేను ఇలాగే ఉంటాననుకోకండి. మీ విషయంలో మాత్రం నా హృదయం దుర్బలంగా ఉంది."

"అది చాలా తప్పు."

"ఎందుకు ?"

"ఎందుకో మీకు తెలియదా ? .... మీ రనుకుంటున్నంత మంచిదాన్ని కాను నేను. నా ప్రవర్తనా, మాటా అంతా నటన ...."

"రత్నా ! ...."

రత్న మాట్లాడకుండా కూర్చుంది.

"నన్నెందు కిలా బాధపెడుతున్నారు ? మీరు ఎలాంటివారైనా సరే; నా మట్టుకు నాకు సరిగ్గానే ఉన్నారు. నా కింత బుద్ధి చెబుతున్నారే .... ఉ .... ఏం లేదులెండి."

"ఏమిటో చెప్పండి."

"మీకు తెలీదా ? నేను చేసిన తప్పునే—అది తప్పని మీరు అనుకుంటున్నట్టయితే— మీరు చేయటం మంచిదే నంటారా ?"

ఎదురు—ప్రశ్న వేశాడు రమేష్.

"నాదంతా ఒట్టి నటన అని చెప్పానుకదా ! కాలేజీలో చదివేటప్పుడు 'మంచి నటి' అని నాకు పేరుండేది. ఒకవేళ నేను నటించటంలేదని మీరు అనుకున్నా, జీవితంలో నాకున్న అనుభవంలో నూరోవంతు కూడా మీకు లేదు. నేను జీవితం నుండి ఏమీ ఆశించను. ఎంతటి వ్యథ, నిరాశ ఎదురయినా, ఎదిరించగల ధైర్యం నాకుంది. ఆ దృష్టితో చూస్తే, మీరింకా ఓ పసి పాపాయి అనే చెప్ప వచ్చును. ఒక చిన్న ఎదురుదెబ్బను కూడా తట్టుకోలేరు. నా సంగతలా ఉంచండి; మిమ్మల్ని గురించే నా బెంగంతాను."

మాయానగరపు ముఖద్వారంలా ఉన్న మబ్బుల వెనక సూర్యుడు అస్తమిస్తున్నాడు. సూర్యుని అరుణకాంతిని అప్పు తెచ్చుకుని, మబ్బులు బంగారు రంగును పులుముకున్నాయి. ఆకాశపు టంచులో సూర్యుడు శక్తిహీనుడిలా క్షణక్షణానికి క్రుంగిపోతున్నాడు. అతడి అస్తమయంతో,సూర్యుని మాయాదండంతో నిర్మించిన మాయానగరం క్షణమాత్రంలో నల్లరంగు పూసుకుని, శత్రువులు లూటీచేసి వెళ్లిపోయిన రాజధానిలా కళావిహీన మయింది.

రమేశుడి హృదయం వ్యథతో బరువెక్కింది. రత్నవైపు చూశాడు. చీకటిలో ఆమె మోహం

తామరకొలను

19–వ పేజీ తరువాయి

కనిపించటంలేదు. ఆమె చెవులకున్న దుద్దులు మాత్రం మెరుస్తున్నాయి.

"జీవితాన్ని అనుసరించి నేను వెళ్లగలను. ఎలాంటి విషమ పరిస్థితిలోనైనా చిరునవ్వు నవ్వగలను. కాని మిమ్మల్ని గురించిన బెంగ నన్ను వేధిస్తోంది."

రమేష్ దారి—తప్పిన పసిపిల్లాడిలా "అయితే నన్నేం చెయ్యమంటారు చెప్పండి. మీరు చెప్పినట్టు నేను వింటాను" అన్నాడు.

"నిజంగానా ?"

"ఊ"

"అయితే ఆలోచించి చెపుతాను. ఇంటికి వెడదాం పదండి."

"రమేష్ లేచాడు. లేచి నించున్న రత్న కాళ్లు ఎగుడు దిగుడుగా ఉన్న రాతిమీద నడవటానికి మొండికేస్తున్నాయి.

ట్రాఫిక్ చాలా దట్టంగా ఉంది. కార్లన్నీ నెమ్మదిగా కదులుతున్నాయి. హఠాత్తుగా ఒక చిన్న కారు ఎగిరిఎగిరి పడటం మొదలుపెట్టింది.

"ఏయ్! ఏమిటది?" అని కేకేశాడు పోలీస్ కానిస్టేబిల్.

"అబ్బే! ఏం లేదండీ! ఊరికే వెక్కిళ్లువస్తున్నాయంతే నాకు!" అని సమాధానం ఇచ్చాడు డ్రయివర్.

కె. వి. ఎస్.

"నేను పట్టుకోనా ?"

"వద్దు."

"పడితే మరీ కష్టం. ఈ విషయంలో మీ మాటను అతిక్రమిస్తున్నాను" అంటూ ఆమె చేతిని పట్టుకున్నాడు రమేష్.

"వద్దు, వద్దు, వదిలేయండి."

"నేను అస్పృశ్యుడినా? నేను పట్టుకుంటే మీరు అపవిత్రు లవుతారా ?"

"చ ! ఏమిటా మాటలు ? మీ చెయ్యి మురికవుతుందేమోనని ....."

"అయితే మీ రింకేం బాధపడకండి" అన్నాడు రమేష్.

ఒకటి రెండు రాళ్లను దాటాక, రమేష్ ఆమెకు దగ్గరగా జరిగి, రత్నను తనకు మరింత దగ్గరగా లాక్కున్నాడు. నడుస్తున్న రత్న చటుక్కున ఆగిపోయింది.

"రమేష్ నన్ను పరీక్షించకండి క్షణక్షణానికి నన్ను ఆశ పెట్టకండి నేను మానవమాత్రు రాలిని, దుర్బలురాలిని"

మునిగిపోతున్నవారి ఆర్తనాదంలా ఉంది రత్న కంఠస్వరం.

"లేదు రత్నా! నేను మిమ్మల్ని పరీక్షించటం లేదు. ఎలాంటి అగ్నిపరీక్షలో నైనా గెలు మీదే. కాని నా కొక మధురస్మృతి కావాలి."

"మధురస్మృతా ! నా స్నేహమే మీ కో కీ కలగా ఉన్నప్పుడు మధురస్మృతి ఎక్కడి రమేష్ !"

"మన భావనలోనే ఉంది అంతా."

సముద్రతీరం నిర్జనమైన మరుభూమిలా ఉం చీకటిపడటంవల్ల, చాలామంది సముద్రతీరాన్ని వెలుగు వైపుకు వెళ్లిపోయారు.

రమేష్, రత్న—మోహాన్ని తన రెండు చేతు లోనూ పైకెత్తి పట్టుకుని మండుతున్న పెదవులతో, ఆమె చల్లటి పెదవులను చుం చాడు.

అతడి ప్రేమ ముద్రకు ఆకాశంలోని అసంఖ్యా తారలు, అగాధమైన జలరాశి సాక్షీభూతాలు నిలిచాయి.

రత్న ప్రతిమలా అతడి చేతులలో ఉం పోయింది. ఎన్నో రోజులుగా నీళ్లు లేక, ద గొన్న ఎడారి ప్రయాణికుడు నీళ్లను చూడగా తనివితీరా జలపానం చేసినట్టు రమేష్, ర ప్రేమామృతాన్ని పానం చేశాడు.

అల్లరిచేస్తున్న పిల్లాడిని సముదాయిం నట్టుగా అతడి తల నిమిరింది రత్న.

"రత్నా !"

"ఏమిటి ?"

"నామీద కోపమా ?"

"లేదు."

"అయితే మాట్లాడరేం ?"

"మీ రెక్కడ అవకాశ మిచ్చారు నాకు ?"

"మీకు కోపం వచ్చింది. కావాలంటే చెంపల కొట్టండి. మీ రేం శిక్ష విధించినా అనుభవిస్తా కాని, నామీద కోపగించుకోకండి" అంటూ రమే ఆమె చేతిని తన చెంపమీద దుంచుకొన్నాడు.

రత్న అతడి చెంపలను మృదువుగా నిమి తన చేతి రుమాలు అతడి పెదవులను తుడిచింది

"నా పెదవు లెందుకు తుడిచారు ?"

రత్న బదులు—పలకలేదు. అదే రుమాలు తన నోటికి అడ్డు పెట్టుకుని పొంగివస్తు ఏడుపు నాపుకుంది.

వెలుగులోకి రాగానే, రత్న బుగ్గలమీద ప్ర హిస్తున్న కన్నీటి ధారలను చూసి చకి డయ్యాడు రమేష్.

"రత్నా !"

"ఏమిటి ?"—రత్న ధ్వని మాత్రం కొంతం ఉంది."

"మీరు నా తల పగలగొట్టినా సరే. కా ఏడిస్తే మాత్రం నేను సహించలేను. నా ప్రవ నతో మిమ్మల్ని నొప్పించిఉంటే చెప్పండి. రే ఊరికి వెళ్లిపోతాను.

"అలాగే. కాని, మీరు పెదవులపై ముద్రి చిన ఈ అమూల్యమైన ముద్రను ఏం చేయును

"నాకే తిరిగి ఇచ్చివేయండి."

"ఊహుం. మీ కివ్వను"

"అయితే ఏం చేస్తారు ?"

"నాలోనే దాచుకుంటాను. ఒక్కొక్కప్పు జీవితం శూన్యంగా అనిపించినపుడు అద్దంముం

నిల్చుని నీ ముఖం చూసుకుని జీవితంలో ఉత్సాహం తెచ్చుకోవటానికి ప్రయత్నిస్తాను"

రమేశ్ మౌనంగా తన చేతిలోని ఆమె చేతిని నొక్కాడు.

వాళ్ళు ఇల్లు చేరేసరికి ఎప్పటికన్నా కాస్త పొద్దు పోయింది అంత రద్దీగా ఉన్న బొంబాయిలో కూడా తమదే అయిన ఒక ప్రత్యేకమయిన లోకాన్ని నిర్మించుకుని విహరించి వచ్చారు వాళ్ళిద్దరు.

ఇంటికి రాగానే, తన మరాఠీ స్నేహితురాలింట్లో కూర్చున్న ఆశను తీసుకొచ్చింది రత్న.

రమేశ్ వచ్చినప్పటినుండి రత్న సహవాసమే అపురూప మయింది ఆశకు శేషగిరి ప్రొద్దుటే వెళ్ళిపోతే, మధ్యాహ్నం భోజనానికి వస్తే వచ్చాడు, లేకపోతే లేదు. మళ్ళీ రాత్రి పది గంటల తర్వాతే గాని, వచ్చేవాడు కాదు.

దీనితో ఆశకు తండ్రితో ఎక్కువ స్నేహమే లేకపోయింది తల్లి వడిలోనే పెరిగిన ఆశకు రమేశుడి రాకతో అదీ దుర్లభ మయింది.

తల్లిని తననుండి దూరం చేస్తున్న మామయ్యంటే ఆశకు కోపంగా ఉంది

"ఎక్కడికి కెళ్ళావమ్మా ?" ఆశ అడిగింది.

"దేవాలయానికి"

"ఇంతసేపయిందేం ?"

"బస్సు దొరకలేదమ్మా"

తన ప్రతిస్పర్ధిని చూసినట్లుగా రమేశ్వైపు చూసింది ఆశ "నువ్వింత ఆలస్యం చేస్తే, నాకు విసుగ్గా ఉంటుందమ్మా" అంది ఆశ.

"ఇకముందట త్వరగా వస్తాను" అని రత్న భరోసా ఇచ్చింది కూతురికి.

ఆశ కన్నుల్లోని ఆక్షేపణను ఎదురించలేక అటు తిరిగాడు రమేశ్

నిజమే ! ఇంతకూ తనెవరు ? వాళ్ళింట్లో కొద్ది రోజులపాటు ఉండి పాత గాయాల మరచిపోవటానికి వచ్చినవాడు తను రత్న మధుర స్నేహంలో తన పాత గాయాన్ని మరిచిపోయినా పోవచ్చు కాని, దాని స్థానంలో కొత్త గాయం కాకుండా మానదు

భవిష్యత్తులోకి చాలా దూరం తొంగిచూసే ధైర్యం కలగలేదు రమేశుడికి కళ్ళు మూసుకుని కుర్చీలో వెనక్కి వరిగాడు

రాత్రి శేషగిరి వచ్చేసరికి పదిగంట లయింది. అతడు రాగానే, అందరి భోజనాలు అయ్యాయి. రమేశ్ అయిదు నిమిషాలు శేషగిరితో మాట్లాడి, తరువాత:

"నాకో నిద్ర మాత్ర ఇవ్వండి డాక్టర్" అన్నాడు.

"నిద్రపోవడానికి మాత్ర వేసుకోవలసిన వయస్సటయ్యా నీది" అంటూ నవ్వాడు శేషగిరి.

"దయచేసి ఇవ్వండి."

శేషగిరి ఇచ్చిన మాత్ర మింగి నీళ్ళు తాగి పక్కమీద పడుకున్నాడు రమేశ్.

అతడి కణతలు పగిలిపోతున్నాయి తన గదికి కొంచెం దూరంలో వెడుతున్న ట్రామ్‌కింద పడి ప్రాణం వదిలేయాలన్న తీవ్రమైన కోర్కె కలిగిం దతనికి నిప్పులో పడ్డ పురుగులా పడక మీద పడి దొర్లాడు.

"నిద్రయినా పోస్తే గో"

భవిష్యత్తు శూన్యంగా కనిపించిం దతనికి. ఎన్నో రకాల ఆలోచనలు సూదుల్లా గుచ్చుకుని బాధ పెడుతున్నాయి.

బాధ, మంటలతో మూగబాధ అనుభవిస్తూ నిద్రపోయాడు.

"రత్నా" అని కలవరిస్తూ పక్కకు పొర్లాడు.

ఉదయం రమేశ్ లేచేసరికి ఎనిమిది దాటింది. అతడు గదిలో నుండి బయటకు వచ్చేసరికి రత్న ఫోన్లో ఎవరితోనో మాట్లాడుతోంది.

ఆమె మొహం చూడగానే గతరాత్రి తాను అనుభవించిన బాధంతా మరిచిపోయి నవ్వాడు రమేశ్.

"ఉదయం లేవగానే ఎవరితో మాట్లాడు తున్నారు ? అంత పుణ్యం చేసుకున్నవా రెవరో ?" అని అడిగాడు రమేశ్.

"నా కసిన్ దాదర్‌లో ఉంది. సాయంకాలం నాలుగింటికి ఇక్కడికి రమ్మని ఫోన్ చేశాను."

"ఓ"

"సాయంకాలం అందరం కలిసి మలబార్ హిల్స్‌లోని కమలానెహ్రూ పార్క్కుకు వెడదాం."

నవ్వుతో వెలుగుతున్న రమేశుడి మొహాన్ని క్షణ మాత్రంలో నల్లటి మబ్బులు క్రమ్ము కున్నాయి.

"నా నుండి రక్షించుకుందామని ఆవిడను పిలిచారా ?"

అతడి కంఠంలో ధ్వనించిన వ్యంగ్యం గమనించి వెంటనే రత్న,

"అలా అనుకోకండి. మిమ్మల్ని ఆమెకు పరి చయం చేద్దామనిపించి పిలిచాను. తను బి. ఏ. పాసయింది. బాగా పాడుతుంది...... "

"ఇవేం పెళ్లిచూపులు కావుకదా ?"

రత్న అటు తిరిగి, ఏదో వెతుకుతున్నట్టు నటిస్తూ "కాదు" అంది

రత్న కాఫీ తీసుకుని వచ్చేసరికి రమేశ్ కుర్చీలో మెదలకుండా కూర్చుని ఉన్నాడు.

రత్న కాఫీగ్లాసు అతడి ముందుంచి,

"తాగండి" అంది.

"అక్కర్లేదు."

"మంచి కుర్రాళ్లు అలా మొండికెయ్యరు; నాకోసం తాగండి."

"నాకోసం మీ రామెను పిలవకండి."

"నళినికి అంతా చెప్పి, సాయంత్రం నాలు గింటికి రమ్మన్నాను. ఇప్పుడు ప్రోగ్రాం కాన్సిల్ చేయటానికి వీల్లేదు "

"అయితే ఈరోజు నే నెక్కడికీ రాను."

"రమేశ్ మిమ్మల్నేం చేయాలో తెలుసా ?"

"చెప్పండి."

"Spanking అంటారు విన్నారా ?"

"మీరు మాటల్లోనే Spank చేస్తున్నారు."

"మిమ్మల్ని పట్టుకుని బాగా తన్నాలనిపిస్తుంది. కాని చేతులు రావు" అంది రత్న ప్రేమగా

"కొట్టడానికి బదులు తిడుతున్నారు. అంతేగా !"

రత్న కాఫీ—గ్లాసు పట్టుకుని అతడి ముందు: "తీసుకోండి" అంది.

"ఉహూఁ "

"మీరు తాగకపోతే నేనే తాగించాల్సి ఉంటుంది."

రమేశ్ రత్న—కళ్లల్లోకి చూస్తూ, "రత్నా! నేను అడిగింది తెచ్చి తాగిస్తారా ?"అని అడిగాడు.

"ఓ. ఏం కావాలి ? కాఫీ, టీ ?"

"విషం ఇవ్వండి. సంతోషంగా తాగుతాను."

స్విచ్ ఆఫ్ చేయగా ఆరిపోయే దీపంలా రత్న మొహంలోని వెలుగు ఆరిపోయింది. దెబ్బతిన్న పక్షిలా అక్కడినుండి వెళ్లిపోయింది రత్న.

రమేశుడికి తానన్న మాటలలోని తీవ్రత అర్థ మయింది. కాని, అతడికి ఆ క్షణంలో నిజంగానే ఆమె చేతి నుండి విషం తీసుకుని తాగాలనిపిం చింది.

బ్రతకటానికి భయపడి మృత్యువును ఆహ్వా నించటం !

ఎంత పిరికితనం !

కళావిహీనమైన రత్న మొహం అతడిని అక్కడ నిలవనీయలేదు. కాఫీ—గ్లాసు తీసుకొని వంట—గది లోకి వెళ్లి, ఆమె ముందే కూర్చుని కాఫీ తాగాడు. రత్న మాట్లాడకుండా కూర్చుని కూర తరుగు తోంది.

"రత్నా! నామీద కోపమా ?"

"లేదు. మీ ఇష్టం వచ్చినట్టు మాట్లాడే స్వాతంత్ర్యం మీకుంది."

"విషం తాగినా, నేను చావను రత్నా."

రత్న తలెత్తి అతడివైపు చూసింది. ఆమె కళ్లనిండా నీరు నిలిచింది.

రాము : "మీ క్లాస్‌మేటు లత అలా లావుగా అయిందేరా?

హరి : "ఈమధ్య సినిమాల్లో నటిస్తున్నట్టు కలలు వస్తున్నా యిట "

కె. రంగారావు

"నిన్న రాత్రి నేను మహాలక్ష్మి దేవస్థానం వెనుక సముద్రతీరంలో అమృతపానం చేశాను. అమృతం తాగాక, విషం తాగినా చావరు."

రత్న తల వంచుకుని నెమ్మదిగా అంది: "రమేశ్ నేను చాలా సామాన్యురాలిని. నాకు అంత వెల కట్టకండి. మీ రత్న అతి సామాన్యురాలు."

"ఎప్పటికీ కాదు; రత్న రత్నమే."

"కాదు. పేరు మాత్రమే రత్న. నేను వట్టి గాజుముక్కను."

"రత్నమో, గాజో దాని వెల. అదే నిర్ణ యించదు దాని వెల కట్టేవారు వేరే ఉంటారు."

"కావచ్చు. ఎవరైతే ఆ విషయాలలో ఎక్కువ అనుభవం కలిగి ఉంటారో, వాళ్లే వెల కట్టగలరు. మీలాంటివారికి రత్నానికి, గాజుకూ తేడా ఏం తెలుస్తుంది?"

"నాకు తెలుసు, నేను చెప్పగలను."

రత్న చిరునవ్వు నవ్వి "పులుసులో ఉప్పె క్కువో, కారం ఎక్కువో చెప్పలేని మీరు, గాజు, వజ్రాల సంగ తెందుకు మాట్లాడుతారు ?" అంది

"రత్నా! నేను మీ రనుకున్నంత మూర్ఖుడుని కాను.

"సరే, అలాగే అనుకుందాం. ఇప్పుడు చెప్పండి మీ కెంతమంది స్త్రీలతో పరిచయం ఉంది ? నాతో ఉన్నటువంటి స్నేహమే ఇంకెవరెవరితో ఉందో చెప్పండి."

ఆమె—మాటల్లో ఇమిడిఉన్న అర్థాన్ని తెలుసుకో కుండానే రమేశ్ "మీరు .... అమ్మ .... వదిన ..." అన్నాడు.

"ఇంతేనా ?"

"అవును. నా క్లాసులో కొంతమందితో పరి చయం ఉంది గాని, అది స్నేహ మనిపించుకోదు."

"అమ్మ, వదినల మాట అటుంచండి. వాళ్లి ద్దర్నీ జాబితాలో నుండి తీసేస్తే మిగిలేది నే నొక్క దాన్నే. నాలాంటివాళ్లు పదిమందితో పరిచయం చేసుకుని, చనువుగా తిరగండి. అపుడు మీరు రత్నకు ఎన్నో స్థాన మిస్తారు ?

"ప్రథమ స్థానం."

"నిజంగావా ?"

"అవును."

"దీన్నే మొండితనం అంటారు. సరే గాని, సాయంత్రం మటుకు నామాట తీసెయ్యకండి" అంటూ బ్రతిమాలుకుంది రత్న.

సాయంకాలం నాలుగింటికి సరిగా నళిని "రత్నా" అని పిలుస్తూ లోపలికి అడుగుపెట్టింది.

"ష .... " అని నోటిమీద వేలుంచుకుని అరవ వద్దని హెచ్చరించి, వంట—గదిలోకి తీసుకొని వెళ్లింది.

"ఏమిటే అంత అర్జంట్‌గా రమ్మన్నావ్ ?"

"మా ఇంటికి రమేశ్ అని ఒకరు వచ్చారు. ఎం. బి. బి. ఎస్. ఆఖరి సంవత్సరం చదువు తున్నారు. ఇంకా పెళ్లి కాలేదు అందగాడు ..." మాట నిలిపి నళిని వైపు అర్థగర్భితంగా చూసింది రత్న.

నళినికి రత్న చెప్పబోతున్న దేమిటో తెలిసినా, తెలియనట్టుగానే.

"దానికి నన్నేం చేయమంటావ్?" అంది.

"దేవుడు నీక అందం, తెలివి, యౌవనం, విద్య—అన్నీ ఇచ్చాడు. జీవితంలో అంతగా ఆసక్తి లేని ఈ అబ్బాయిని వీలయితే వలపించుకో. ఈ పరీక్షలో నువ్వు గెలిస్తే రమేశుడినే బహుమతిగా పొందుదువుగాని."

చెంచాతో గ్లాసును మోగిస్తూ–రత్న-మాటలు వింటోంది నళిని.

"ఏమంటావు ?" రత్న అడిగింది.

"ముందు అతడిని చూడాలి నేను. తరువాత చెప్తాను. జీవితంలో అతడికి కలిగిన నిరాసక్తి ఎందుకో తెలుసా ?"

"ఆప్తు లొకరి మరణంతో జీవితంమీద విరక్తి కలిగింది "

"ఆప్తులంటే ?" నళిని కంఠంలో ఆరాటం వ్యక్తమయింది.

"వారి వదిన "

"అంతేకదా" తేలిగ్గా నిట్టూర్చింది నళిని.

"రమేశ్ బంగారంలాంటి అబ్బాయి. నువ్వు రెండు రోజులు అతడితో కలిసి తిరిగి, వీలయితే నీవాడిగా చేసుకో "

"నా కెరియర్ (Career) గతేంకాను ?"

"నీ కెరియర్ పాడుగాను ఆడదానికి కెరియరే ఏమిటి ? భర్తతో కాపురం చేయుటమే నీ కెరియర్."



తామర కొలను

"ఈరోజా ఎటువైపు వెడదామంటావ్ ?"

"కమలా నెహ్రూ పార్కుకు వెడదామని చెప్పాను. కాని, నాలుగుంపావుకు కుముదని రమ్మని కబురు చేశాను. తను రావటంతో, నేను రాను. మీ రిద్దరూ వెడతారు. రేపటి ప్రోగ్రాం నువ్వే అతడితో చెప్పు."

"అతడిని చూశాక ఏ సంగతీ చెపుతాను" అంది నళిని.

రత్న నళినికి కాస్త దూరంగా జరిగి నిల్చుని పరీక్షగా చూసింది.

నళిని పదిమందిలో ఉన్నా, ప్రత్యేకంగా కనిపించే అందగత్తె. రత్నకు పినతండ్రి కూతురు. ఆ సంవత్సరమే బి. ఏ. పాసయింది. ఒక స్కూలులో టీచరుగా పని చేస్తోంది. నళిని తల్లి దండ్రులు ఆమెకు పెళ్ళి చెయ్యాలని ఆతుర పడుతున్నారు గాని, మంచి సంబంధం దొరక్క ఊరుకున్నారు.

నళిని కళ్ళల్లో ఆనందం లాస్యం చేస్తోంది. అందమైన పెదవులమీద మందహాసం వెలుగుతోంది. చంచలతతో ఆమె కళ్ళు మిలమిలా మెరిసిపోతున్నాయి. పసిపాపల కుండే నిర్మలమైన దేహకాంతి ఆమె నడచిన పరిసరాలకంతా వెలుగును విరజిమ్ముతోంది.

తన అందాన్ని కనిపించేలా అలంకరించు కునే నేర్పు ఉందామెకు.

రత్న ఆమెవైపు చూసి తృప్తిగా నిట్టూర్చింది.

నళిని తా తాగి లేచేటంతలో, రమేష్ లేచి వచ్చాడు.

రత్న ఇద్దర్నీ ఒకరి నొకరికి పరిచయం చేసింది

"నమస్తే" అంది నళిని చేతులు జోడిస్తూ

అప్పుడే నిద్రనుండి లేచి వచ్చిన రమేశుడి కళ్ళు ఎర్రగా ఉన్నాయి. నిద్ర మత్తు వదలని మొహం పసిపిల్లాడి మొహంలా ఉంది. చెదరిన ఉంగరాల జుట్టు నుదురునంతా కప్పేసింది.

"అందగాడు" అని మనసులోనే అనుకుంది నళిని

పదిహేను నిమిషాల్లో బయటికి వెళ్ళటానికి సిద్ధమై నిల్చున్నాడు రమేశ్. రత్న కూడా వెళ్ళే సన్నాహంలోనే ఉంది కాని, ఆమె కళ్ళంతా వీధి తలుపు వైపే ఉన్నాయి.

"కుముద ఇంకా రాలేదేం చెప్మా" అని మాటి మాటికీ ఆ తలుపువైపు చూస్తోంది రత్న. లేని పనిని వెతుక్కుంటూ కాలయాపన చెయ్యసాగింది. ఆఖరికి కుముద కనిపించేసరికి దేవుడి దర్శన మంత సంతోషమయింది రత్నకు. కుముదను పలకరించి కూర్చోబెట్టి, రమేశుడితో:

"మీరు వెళ్ళిరండి. రాకరాక కుముద వచ్చింది. రేపు కావాలంటే అందరం వెడదాం" అంది.

రమేశుడికి ఏం చెయ్యాలో తోచలేదు. నళిని మౌనంగా రమేశుడివైపొకసారి, రత్నవైపొకసారి చూసింది. ఆఖరికి.

"పోనీ, రేపే అందరం కలిసి వెడదాం" అంది.

రత్న ఒప్పుకోలేదు: "నావల్ల మీరు ఆగి పోవటం ఎందుకూ ? మీరు వెళ్ళిరండి" అంది.

రమేశ్ ఏమనటానికీ వీల్లేకపోయింది. మెడ బట్టి గెంటేసుకున్నవాడిలా నళినితో బయల్దేరాడు.

అంతవరకూ కుముద మాట్లాడకుండా కూర్చున్నది రత్న అదృష్టమే అనాలి. వాళ్ళు వెళ్ళి పోగానే, రత్న—వీపుమీద చిన్నగా కొట్టి, "ఏమిటే గొడవ" అంది.

"ఏం లేదే. నిన్ను చూడ్దామనిపించింది రమ్మన్నాను" అంది రత్న.

కాని, తరువాత కబుర్లలో ఆసక్తి లేక రత్న పరధ్యానంగా ఉండటం కుముద గమనించింది.

నిజంగా తనను చూడాలని ఆత్రంతో పిలిపించిన రత్నేనా తను ?

(శేషం)

మిథ్య

13—పేజీ తరువాయి

లేదు. ఉన్నట్టుండి కాయలా పడినట్టు పడి, యిక పరవాలేదు, పథ్యం పుచ్చుకోవచ్చు ననుకుంటున్న సమయంలో జబ్బు మళ్ళీ తిరగబెట్టి, ఆయన హఠాత్తుగా జగన్నాటకం నుంచి నిర్గమించారు.

పట్టణంలో ఉద్యోగం చేస్తున్న జ్యేష్ఠపుత్రుడు గోపాలం, వార్త తెలియగానే నెలరోజులు సెలవు పెట్టి యింటికి పరతెంచివచ్చాడు. ఉత్తర క్రియ లన్నీ యథావిధిగా నెరవేర్చాడు. చదువుకోవల సిన తమ్ముళ్ళు, పెళ్ళికావలసిన చెల్లెళ్ళు వున్న ఈ కుటుంబంలో తండ్రి తన నెక్కడ దిగవిడిచి పోయాడన్న విషయాన్ని గురించి ఆలోచించుకోడా నికి సెలవుల్లో యింకా ఏడెనిమిదిరోజులు మిగిలి వున్నాయి.

"ఒకసారి చలమయ్యగారితో మాట్లాడి రమ్మంటావా, అమ్మా" అన్నాడు గోపాలం.

"మాట్లాడి రా గోపాలం ! మీ నాన్నగారి అచూకీలు చలమయ్యగారికి తప్పా మరొకరికి తెలి యవు. పైగా, వున్న అప్పేదో ఆయన దగ్గరే వుంది. మాట్లాడు...." అంది పార్వతమ్మ.

గోపాలం బయల్దేరుతుండగా ఆమె మళ్ళీ పిలి చింది:

"అన్నట్టు రాధ నొకసారి రమ్మంటావా గోపా లం ! పందిరిలో మల్లెపువ్వులు పూస్తున్నాయి.."

"పువ్వులు పూస్తే, రాధెందుకమ్మా ! ఇంట్లో ఆడబిడ్డలు లేరా ?"

గోపాలం మాటల్లో లీలగా పొడగట్టిన కోపాన్ని పసిగట్టి పార్వతమ్మ విస్తుపోయింది. తన మాటల్లో గోపాలానికి కోపకారణం కావలసిన అంశమేదీ లేదే ! ఐనా ఆమె సముదాయింపుగా "అది కాదురా గోపాలం! పూలతో దండ—గుచ్చడం రాధకైతే బాగా చేతినౌను...." అంది.

గోపాలం వెళ్ళేసరికి చలమయ్యగారు యింట్లో లేరు. బావొచ్చాడు, బావొచ్చాడు అంటూ యిల్లంతా మారుమ్రోగిపోతున్న పిల్లల కలకలం మధ్య గోపాలం దిక్కులు చూస్తూ నిల్చున్నాడు. కూర్చోడానికి కుర్చీ చూపించి కాఫీచేసి తీసుకు రావడానికి చలమయ్యగారి భార్య వంటింటి లోప లికి వెళ్ళింది. గోపాలం దిగులుగా వున్న విషయంతో సంబంధంలేని పిల్లలు ప్రశ్నలతో అతణ్ణి వేధి స్తున్నారు.

"పట్నంలో యింజను లేకుండానే రైళ్ళు పరుగెడుతాయటగా బావా !" కళ్ళు పెద్దవిగా చేసి అడుగుతోంది వనజ చలమయ్యగారి చివరి బిడ్డ.

"అయిదు రూపాయలిస్తే, విమానాల్లో గూడా ఎక్కనిస్తారటగా బావా !" ఆశ్చర్యం వెళ్ళబోసు కుంటున్నాడు చిట్టిబాబు.

"ఎవరు చెప్పారు ?" పొడిగా అడిగాడు గోపాలం.

"ఇంకెవరు! అక్కయ్యే చెప్పింది. నువ్వు రోజూ యింజనులేని రైల్లోనే వెళ్తుంటావట ! అందుకు వనజేమందో తెలుసా బావా ! ఇంజను లేకుండా వెళ్తే రైలు పడిపోదా అంది. అక్కయ్య ఒకటే నవ్వు ! పడిపోయే రైల్లో బావ ఎక్కుతాడా వనజా! తప్పు కాదూ....అంది."

గోపాలం మనసులో చిరాకు రగులుకుంటోంది. సమస్త లోకాన్ని ఒక ఆనంద మందిరంగా తల పోసే పసిపిల్లల మనస్తత్వంతో, తాను రాజీపడ లేడు. తానిప్పుడు అప్పుపడినవాడు. అప్పును గురించిన వివరాలు తెలుసుకోడంకోసం వచ్చాడు. ఇక్కడ తన హద్దు లేవో తాను తెలుసుకుని మెలగడం మంచిది !

పాలచెంబు చేత బట్టుకొని దొడ్డి—గుమ్మం గుండా హాల్లోపలికి వచ్చిన రాధ గోపాలం కనిపించ గానే ఆగిపోయింది. ఒకప్పుడు వనజలా, చిట్టి బాబులా గోపాలం కనిపిస్తే, పైకెక్కి ఒడిలో కూర్చున్నపిల్లే రాధ ! అమ్మాయికి ఈడు రాను రానూ, వచ్చిన ఈడులో రానున్న కాలానికి చెందిన మధురమైన వూహలు తీయటి కలల్లా భాసించను భాసించనూ మునిసిగ్గుల బరువులో మల్లెమొగ్గై పోతూ, వచ్చింది రాధ !

గోపాలం కనిపించగానే తుర్రున లోపలికి పారిపోయి వుండేదే రాధ. కానీ, తండ్రిని పోగొట్టు కుని పుట్టెడు దుఃఖంలో మునిగివున్న గోపాలం బావతో తా నిప్పుడు గాకపోతే, మరెప్పుడు మాట్లాడు తుంది ? బావ మళ్ళీ ఉద్యోగానికి వెళ్ళిపోయే లోపుగా ఏదో మాట్లాడాలని, మరేదో చెప్పు కోవాలనీ రాధాదేవి చిన్ని హృదయంలో కోరికలు వేచివున్నాయి. గోపాలం—పలకరింపుకోసం ఎదురు చూస్తూ, కాసేపు అక్కడే నిల్చుండి పోయింది రాధ. కానీ, గోపాలం పలకరించేటట్టు లేడు. అసలు తానక్కడ నిల్చున్నదన్న విషయాన్ని అతడు గమ నించినట్టే లేదు!

రాధ మెల్లిగా లోపలికి వెళ్ళిపోయింది. కొంత సేపటికి కాఫీగ్లాసుతోసహా మళ్ళీ హాల్లోకి వచ్చింది.

గ్లాసు చేతికి తీసుకుంటూ "మీ నాన్నగారితో పనివుండి వచ్చాను" అన్నాడు గోపాలం.

రాధ—మనసు చివుక్కుమంది. చలమయ్యగారిని 'మామయ్య'గా వ్యవహరించడం గోపాలం అలవాటు. ఆ అలవాటు కెందుకు ప్రమాదం వాటిల్లాలో రాధ కర్థమైందికాదు.

"వస్తారులే బావా ! ఎవరో పిలిచారని చావడి దాకా వెళ్ళారు" అంది రాధ.

"ఆయనతో కొంచెం మాట్లాడవలసిన పని వుంది" అన్నాడు గోపాలం.

అప్పటికి మరెవరితోనూ మాట్లాడవలసిన

వివరించేనట్టు! రాధ ఆశ్చర్యంతో గోపాలంకేసి చూచింది. అతడి ముఖంలో స్తబ్ధత తప్పితే మరొట్టే భావమూ ప్రతిఫలించడంలేదు.

అయిదారు నిముషాలవరకూ రాధ అలాగే నిల్చుండిపోయింది. అంతలో వీధిగుమ్మం దగ్గరికి కిర్రుమని చెప్పుల సవ్వడి వినిపించింది. కలత నిద్దురలో నుంచి మేలుకుంటున్నట్టుగా "అదిగో నాన్నగారొచ్చారు" అంది రాధ.

"ఓహో గోపాలమా!" అంటూ, పై కండువా తీసి వంకీకి తగిలించారు చలమయ్యగారు. తరువాత వంటింట్లోవైపు చూస్తూ "ఏమేవ్! గోపాలం వచ్చాడు. కాఫీ, గీఫీ టిఫినూ గిఫినూ యిత్యాదులేమైనా...." అంటూ అర్ధోక్తిలో ఆగిపోయారు.

"ఇచ్చిన కాఫీ యిప్పుడే పుచ్చుకున్నాను" అన్నాడు గోపాలం.

"అలాగా గోపాలం! నువ్వింకా ఆవిడగారి కంట పడలేదేమో ననుకున్నాను. పద్దాక్కన్నమాట. ఒకటి రెండు రోజులుగా నువ్వు కనిపించకపోతే మీ ఇంటికి వద్దామని గూడా అనుకుంటున్నాను. అంతలో నువ్వే వచ్చేశావు...."

గోపాలం యిలా అనుకున్నాడు— అప్పిచ్చిన వాడు అప్రమత్తుడుగా ఉండటం న్యాయమే! ఇలాగే ఇంకొక వారంరోజులు గడిచిపోతే, తాను పట్టణానికి వెళ్ళిపోతాడు. అప్పుడు తనకోసమని చలమయ్యగారెక్కడ రైలు ఖర్చులు దండగ పెట్టుకోగలరు!

"అందుకోసమే వచ్చాను" అన్నాడు గోపాలం.

"ఎందుకోసం?" విస్మయం ప్రకటించారు చలమయ్యగారు.

అబ్బో, ఎంత గడసరతనమనిపించింది గోపాలానికి!

"మీకు తెలియందేముంది?"— నింపాదిగా ప్రారంభించాడు గోపాలం. "పద్దారు; లేచారు. నాన్నగారు కట్టెకడతేర్చుకుని వెళ్ళిపోయారు. వెళ్తూ, వెళ్తూ ఆయన చేసిన పని సంసారభారాన్ని నాభుజాలపైన మోపడం.."

"దానికేముందిలే గోపాలం!" అడ్డుతగిలారు చలమయ్యగారు— "పుట్టడం గిట్టడంకోసమే వచ్చినవాడు పిచ్చివాడుకాడు. ఎవరికైనా ఆఖరు గమ్యస్థానం అదే! కాలం తీరింది; నాన్నగారు పోయారు. అందుకు చింతిస్తూ కూచుంటామా గోపాలం."

చలమయ్యగారి సానుభూతి గోపాలంలోని చిరాకు మరింతగా రగులుకోడానికి మాత్రమే తోడ్పడింది.

"చింతించగూడదనే మీబోటి పెద్దలంటారు. కానీ సుఖదుఃఖాలకు అతీతంగా నిర్లిప్తత వహించి గుండ్రాయిలా కూర్చోగలగడం అంత సులభమైన పని గాదు..."

"నిజమే, నిజమే! ఏదో మాట వరసకు అన్నాను గానీ, నాకు మాత్రం తెలియదా గోపాలం...."

"అందుకే మీకు తెలియందేముంది— అని మొట్టమొదటే చెప్పుకున్నాను...."

చలమయ్యగారు బిక్కమొగంపెట్టి "ఇంతకూ నువ్వు చెప్పేదేమిటి గోపాలం?" అన్నాడు.

"అదే కుటుంబం సంగతి. పరుగెడుతున్న బస్సులో నుంచి డ్రయివరు క్రిందికి దూకేశాడు.

మిథ్య

అంతకుమునుపు స్టీరింగు ముట్టుకోని కొత్తవ్యక్తి దాన్నినడిపించే బాధ్యతను స్వీకరించాడు. మార్గమా మిట్టపల్లాల రోడ్డు. గుట్టల నడుమ దారి ఇరుకుగా గూడావుంది. నిమిషానికొకటి రెండు శకటాలు శరవేగంతో ఎదురవుతున్నాయి...."

"అధైర్య పడుతున్నావా గోపాలం! పైన భగవంతుడు లేడూ!"

"కానీ, భగవంతుడు స్వయంగా వచ్చి ఆదుకోడానికి నే నేమంత భక్తుణ్ణి గాను. పైగా ఆపద్బాంధవుడనీ, అనాథ రక్షకుడనీ నాలుగు మంచి మాటలు చెబితే కార్యం చక్కబెట్టి వెళ్ళడానికి భగవంతుడంత బోళారాయుడని గూడా నే ననుకోను. ముఖస్తుతులకు ఉబ్బిపోయేవారి లిస్టులో చేర్చి, భగవంతుణ్ణి మామూలు ఉద్యోగుల స్థాయికి దిగలాగడమంటే నాకు అసహ్యం. మానవుడికి అంతో ఇంతో స్వప్రయత్నం అవసరమని నా ఊహ...."

"అబ్బబ్బ, చంపేస్తున్నావయ్యా గోపాలం! అసలు సంగతేమిటో చెప్పరాదూ?"

ఒక పెద్ద శాస్త్రజ్ఞుడు, ఆయన భార్య ఆఫ్రికాలో పరిశోధనల నిమిత్తమై తిరుగుతూ ఉండగా నరమాంసభక్షకులు పట్టుకున్నారు. వారి నాయకుడు మాత్రం "నలభై ఏళ్ల పైనవారిని తినడం నాకిష్టంలేదు!" అన్నాడు. "నా భార్య తన నిజం వయస్సు చెప్పడం అదే మొదటిసారి అనుకోండి," అన్నాడు శా.

వి. కే. వి.

"చెప్పుకుందామనే వచ్చాను. నాన్నగారిలా కళ్ళు మూసుకుని ప్రయాణం చేయడమంటే నాకు భయం...."

"మూసుకోమని ఎవరన్నారు?"

"కానీ, తెరచుకోనివ్వాలిగదా!"

"అర్థమైంది గోపాలం!" పైకి లేస్తూ అన్నారు చలమయ్యగారు. "నువ్వు కాగితాలూ అవీ చూడాలనుకుంటున్నావన్నమాట.."

లాంతరు వెలుగులో అరగంటసేపు కాగితాలు పరిశీలిస్తూ గడిపాడు గోపాలం. జగన్నాథంగారు చలమయ్యగారికి వ్రాసియిచ్చినవే గాక, ఆ కాగితాల కట్టలో ఆయన యితరులకు వ్రాసిఇచ్చిన ప్రోనోట్లుగూడా వున్నాయి. ప్రవాహానికి ఎదురుపడి నడుస్తూ నదీ జన్మస్థానాన్ని అన్వేషిస్తున్న వాడిలా నాన్నగారి ఋణానంద సామ్రాజ్యం తాలూకు పుట్టుపూర్వోత్తరాలను ఆరా—దీయదలచుకున్న గోపాలానికి అనేక కొత్తవిషయాలు తెలిసివచ్చాయి. అదే పనిగా అప్పుచేయడమే గాని జగన్నాథంగారు ఒక్క పత్రంలోనైనా చెల్లు వేయించిన పాపాన పోలేదు. మూడేళ్ళ వ్యవధి పూర్తిగాగానే అసలుకు అయిన వడ్డీ కలిపి ఆ కొత్తమొత్తానికి కొత్తగా ప్రోనోటు వ్రాసియిచ్చే పద్ధతిలో, యిచ్చిన అప్పు ఋణదాతకు బంగారు బాతులా గ్రుడ్లు పెడుతుంది. ఆ గ్రుడ్లను పొదిగించి పిల్లలు చేయించుకోడం ఋణదాతల స్వభావం.

ఈ చక్రవడ్డీ సాంప్రదాయంలో ఋణదాతలకు ఆదర్శప్రాయు డనదగినవారు చలమయ్యగారు.

"ఐనా నాకు తెలియక అడుగుతున్నాను గోపాలం! పట్టింపుగా అడిగితే చూపుతున్నాను గానీ, యిప్పుడు నీకేం తొందరొచ్చిందో చెప్పు...." సానునయంగా అడుగుతున్నారు చలమయ్యగారు.

"నిజమే! తొందరపడినా! యిప్పుడు చేయగలిగిందేమీలేదు...."

"అంటే?"

"ఏముంది! జబ్బు విషమించింది. ఇప్పుడిది మామూలు చికిత్సలకు లొంగదు...."

"చూడు గోపాలం! నీ కేమైనా సందేహంగా వుండే సూటిగా అడగొచ్చు. తెలిసినంతలో నీ సందేహానికి సజావుగా సమాధానం చెప్పటానికి ప్రయత్నించగలను. అంతేగానీ గూఢంగా మాట్లాడితే నాకు అర్థమై చావదు ..."

"సందేహమేమీలేదు. రివిన్యూ స్టాంపులమీద నాన్నగారి సంతకాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఏవో అవసరాలు రావడంవల్లనే ఆయన అప్పులు చేసి వుంటారు. ఇందులో నాకాశ్చర్యం కలిగిస్తున్నది ఒక్క విషయం మాత్రమే! తీసుకున్న అప్పులో ఎంతో కొంత చెల్లించాలన్న సద్బుద్ధి నాన్న గారికి కలిగివుండినా బాగుండేది! లేదు, యిచ్చిన అప్పులో ఎంతో కొంత వసూలు చేసుకోవాలన్న సదుద్దేశం మీకు కలిగివుండినా బాగుండేది! ఏదీ జరుగలేదు...."

"ఐతే మీనాన్నగారి దగ్గర నిర్బంధంగా అప్పు వసూలు చేయకపోవడం నాతప్పంటావా గోపాలం!"

"పైగా ఆయనకు నిజంగా అవసరమున్నా లేకపోయినా, మీరు ఉదారంగా అప్పుపెట్టడానికి సంసిద్ధత కనబరచారేమోనని అనుమానం.."

"కనుక యిదంతా దుశ్చింతతో గూడిన పన్నాగంలా కనిపిస్తోంది. అంతేనా గోపాలం?"

విద్యార్థి దగ్గరనుంచి సరైన జవాబు రాబట్టిన ఉపాధ్యాయుడిలా గంభీరంగా కూర్చున్నాడు గోపాలం.

చలమయ్యగారిలో ఆగ్రహావేశాలు రగులుకోడానికి క్షణంలో సగంసేపు పట్టలేదు. ఆయన ముఖం కందగడ్డలా జేవురించిపోయింది. అసలే ఎర్రటి కళ్ళాయనవి. అవి చండ్రనిప్పుల్లా ఎర్రవారి పోయాయి. కోపంతో ఆయన నిలువునా కంపించి పోసాగాడు.

"నా ఒక్కడి దగ్గరేనా గోపాలం! ఆయన ఊరంతా అప్పుచేశాడు. మరామేకుల్లా ఆ అప్పుల వాళ్ళు మీ నాన్నగారి పీకలపైన కూర్చున్నప్పుడల్లా, నేను అడ్డుపడ్డాను. చేతినుంచి రొఖ్ఖం వెదజల్లి, కానీ వెలచేయని కాగితాలపైన పత్రాలు వ్రాయించుకొని వాటిని చూస్తూ కాలం గడిపాను. ఇదంతా నేను మీ కుటుంబానికి చేసిన అపచారమేనా గోపాలం?"

"ఉపకారం చేసినంత మేరకు నేను కృతజ్ఞుణ్ణే. కానీకి కొరగాని కాగితాలని తేలికచేసి చెబుతున్నారుగానీ, వాటి విలువ మీకు తెలుసు. తలచుకుంటే

మీరు అణాపైసలతోసహా వసూలు చేయగలరు. కానీ, ఈ విషయంలో నేను మీకట్టే శ్రమకలిగించ దలచుకోలేదు"— చరాలున వెలుపలికి వచ్చేశాడు గోపాలం

"ఏమిట్రా గోపాలం ! ఏమన్నారు చలమయ్య" అంది పార్వతమ్మ.

"ఏమంటారు ! చలమయ్యగారు కార్యవాదులు. తక్కువగా మాట్లాడడం, చేయవలసిందంతా చేసి చూపించడం కార్యవాదుల లక్షణం" అన్నాడు గోపాలం.

"ఏం చేశావ్రా మరి ?" కంగారు—పడిపోతూ అడిగింది పార్వతమ్మ.

"ఇంతకంటే ఎవరు మాత్రం ఏం చేయ గలరు ! చేసిన అప్పుకు ఉన్న ఆస్తి సరిపోతుంది. ఇల్లు మిగిలితే బ్రహ్మాండం...."

పార్వతమ్మ కుప్పకూరలా నేలపైన కూలి పోయింది.

* * *

గోపాలం ఊహించినట్టుగా యిల్లు మాత్రం మిగిలింది. నాలుగెకరాల సుక్షేత్రాన్ని తెగనమ్మి అతడు అప్పు కట్టేశాడు.

చేతినంచి నిండుగా డబ్బుతో గోపాలం ప్రత్యక్షమయ్యేసరికి చలమయ్యగారి నోట మాట పెగిలిందిగాదు అప్పు చెల్లించడంకోసం అతడు పొలం అమ్మేశాడని తెలిసేసరికి ఆయన ముఖాన కత్తివేటుకు నెత్తురుచుక్కలేదు.

"ఎంత పని చేశావు గోపాలం ! బంగారంలాంటి మాగాణి అమ్మేశావా ! ఐనా, యిప్పుడేం కొంప మునిగిపోయిందని ? పోనీ, నాతో ఒక మాట చెప్ప రాదా గోపాలం ?" అంటూ ఆయన నోరువిడిచి వాపోయాడు.

గోపాలం హృదయంలో విజయగర్వం తొణికిస లాడుతోంది. ఇన్నాళ్ళ కిన్నాళ్ళకు ఈ ముసలివాడి అంతర్యం తన కిప్పుడు అవగతమైంది. చేపకు గాలంవేసి ఎర చూపినట్టుగా ఈయన మాగాణి పైన కన్నుంచి అప్పులిచ్చాడని యిప్పుడు నిస్సందే హంగా నిర్ధారణకు రావచ్చు. ఆస్తిపోతే పోయింది గానీ, తా నీముసలివాడి పాచిక పారకుండా జేశాడు !

"అప్పులేని గంజి అమృతంతో సమానమంటారు అప్పుతోనూ, నిప్పుతోనూ చెలగాట మాడటం ముప్పుకు దారితీస్తుందని గూడా చెబు తారు. ఎంత నాసిరకం బ్రతుకు బ్రతికినా, ఋణం లేకుండా బ్రతకాలన్నది నా ఆశ. ఇంతకన్నా మీకు నే నేం చెప్పగలను" అంటూ సెలవు పుచ్చు కున్నాడు గోపాలం

పది పదిహేనురోజులు గడవకముందే గోపాలా నికి స్వగ్రామంనుంచీ ఉత్తరం వచ్చింది.

"చిరంజీవికి ఆశీర్వాదాలతో తల్లి వ్రాయించిన ఉత్తరం.

"ఇక్కడ మేము క్షేమం. అక్కడ యోగ క్షేమములు తెలుప వలసినది. ప్రస్తుతం జాబు వ్రాయడం ఏమనగా, నీవు వెళ్ళినది మొదలు చల మయ్యగారి కుటుంబంలో గందరగోళం ప్రారంభ మైంది. రాధకు ఒళ్ళు బాగుండడంలేదనీ, జ్వర లక్షణాలు తీవ్రంగా కనిపిస్తున్నాయని వాళ్ళూ వీళ్ళూ చెప్పుకోగా వినడమే గానీ, నే నటువైపు వెళ్ళలేదు. వెళ్ళకపోవడానికి యిటీవలి పరిస్థితులే కారణమని ప్రత్యేకించి నేను చెప్పవలసిన పనిలేదు. ఆ విషయం నీకే తెలుసు.

కానీ, నిన్న వెళ్ళి చూద్దునుగదా గోపాలం ! రాధ వైఖరి అయోమయంగా వుంది. నెలరోజులప్పుడు ఈ పిల్ల నవనవలాడుతూ లేడిపిల్లలా వుత్సాహంగా తిరుగుతూ వుండినదని చెబితే యిప్పుడెవరూ నమ్మరు. గాజులు చేతులకు వదులై పోయాయి ప్రాణాలు కళ్ళల్లోకి వచ్చేశాయి. అంతగా నీరసించి పోయింది. నేను కనిపించగానే ఒడిలోకి వ్రాలి పోయింది. ఆ స్థితిలో అమ్మాయిని వదలిపెట్టి యింటికి రావడానికి కాళ్ళాడితే గదూ ! మళ్ళీ రేపొస్తానని చెప్పేదాకా రాధ నన్ను వదలిపెట్టింది గాదు.

అమ్మాయి సంగతి అలావుండగా గోపాలం ! ఇక చలమయ్యగారిని గురించి చెబితే నువ్వు నమ్మవే నమ్మవు. జబ్బంటూ లేదు గానీ, అంతకు మించిన మనోవ్యాధితో ఆయన సతమత మైపోతున్నట్టు న్నాడు. చలమయ్యగారి భార్య చెప్పింది: నిద్రాహా రాలు బొత్తిగా లేవట ! కారణ మేమై వుంటుం దని అడిగాను వెర్రిబాగుల మనిషి, ఆమె ఏం చెబుతుంది ? 'గ్రహచారం వదినా' అంటూ, కన్నీళ్ళు పెట్టుకుంది.

ఇంతకు మించి నేను నీ కేం చెప్పాలో తోచడం లేదు. మీ నాన్నగారు బ్రతికుంటే యిలా జరిగేదే

రచయిత:-అయ్యా ! క్రిటిక్ గారు! మీరు నా పుస్తకాన్ని తెగదుయ్యబట్టారుకదా! అదింకా రిలీజు కాలేదే ఎలా?

విమర్శకుడు:-ఔను; నువ్వు బాగా రాయవని ముందే తెలుసుగా నాకు.

కె శంకర్ (మద్రాసు)

గాదు. ఆయనకు కూతుళ్ళపైనకంటే రాధపట్ల ఎక్కువ ప్రేమ. పండుగా పబ్బమూ చేసుకుంటే రాధ వచ్చేదాకా యింట్లో విస్తరి వేసేవాళ్ళం కాము. నువ్వేమిటో, నీ పట్టుదలేమిటో అంతేగానీ, నీకు మనసులతోనూ, మమకారాలతోనూ సంబంధం లేదు. ఇంతకంటే నీకు నే నేమి వ్రాయించగలను ? బదులు వ్రాయి. ఎదురు చూస్తూంటాము...."

తల్లి—బోళాతనానికి ఏడవాలో, నవ్వాలో తోచిందిగాదు గోపాలానికి ! ముగిసిపోయిన కథకు సశేషమంటూ ఒకముక్క చేరుస్తుందెందు కీవిడ? జాబు నొక్కసారి చదువుకోగానే, గది తలుపులు మూసి, రోడ్డుపైకి వచ్చేశాడు గోపాలం ఆ వెళ్ళ డం వెళ్ళడం నేరుగా పోస్టాఫీసుకే వెళ్ళాడు.

రోగ తీవ్రతనుబట్టి చికిత్సా విధానంలో గూడా, తీవ్రత అవసరం. వీలయినంతలో ఘాటు గానే వ్రాయదలచుకున్నాడు గోపాలం.

"ప్రియమైన తల్లికి కుమారుడు నమస్కరించి వ్రాయునది

నీ జాబు చేరినది. సంగతులు తెలిసినవి. రాధకు జబ్బుగా వుందని వ్రాశావు. చలమయ్యగారు వైద్యులు జబ్బుల్ని గురించి మనకన్నా ఆయనకు బాగా తెలుసు. కనుక రాధ జబ్బును గురించి మనం మరేమంత కంగారు పడవలసిన అవసరం లేదని కుంటాను.

పోగా, చలమయ్యగారిలో కనిపిస్తున్న మార సంగతి· ఆ మార్పుకు కారణ మేమిటో నేను చె గలను. అత్యాశ మానవుడికి ఆరోగ్యకరంగాద మీదుమిక్కిలి అపాయకరం గూడా ! ఆశ నిరాశై ప్పుడు ఎంతటివారైనా తల్లక్రిందులు గావడ సహజం. ఐనా చలమయ్యగరు బాగా డబ్బున్నవార మరో వెయ్యిరూపాయలు ఎక్కువగా పెట్టి, ఆయ మన పొలాన్ని తామే కొనుక్కోగలరు. కనుక మువ్వ కున్నంతగా ప్రమాదమేమీ లేదనీ, త్వరల ఆయన కోలుకోగలరని ఆశిస్తున్నాను

జాబులో మనసులు, మమతలు అంటూ, ఓ మాట వ్రాయించావు. నువ్వన్నట్టు వాటిని గురిం ఆలోచించడానికి నాకు ఓపిక గానీ, వ్యవధి గానీ లే పోయిన మాట నిజమే ! పుస్తకాల్లోనూ, సినిమ ల్లోనూ హృదయాలూ, హృదయాలూ ముఖ ముఖిగా కూర్చుని అలాంటి మాటలు మాట్లాడ కోడం నే నెరుగుదును. కానీ, వాస్తవిక ప్రప చంలో మనసులను, మమకారాలను త్రోసిరా నేవి వేరే వున్నాయి. నువ్వు తల్లివి గనుక మంచి పె కుమారుడికి కావలసిన శుభలక్షణాలన్నీ నాలో వున్నా యని అనుకోగలవు. ఇతరులు ఆ విధంగా అనుకోర. వాళ్ళనుకుంటున్నారని నువ్వు భావించినట్టయి అది వట్టి భ్రమమాత్రమే ! ఒకప్పటి సంగ ఏమో గానీ, ఈనాడు చలమయ్యగారి అంతస్థుకూ మన అంతస్థుకూ ఏవారా పోలికలేదు. అన్ని విధాల నాకన్నా మెరుగైన అల్లుడు దొరికే అవకాశ లుండగా, చలమయ్యగారు ఏరీ కోరీ నన్నే వరిం గల రనడానికి ఆధారమూ లేదు ! గాలిమేడలు కట్టు కుని, తీరా అవి కూలిపోతే విచారిస్తూ కూర్చోడ నా అభిమతం గాదు. అది నువ్వు చెప్పవలసిన హితవు గాదు . ."

సంతకం చేసి వుత్తరం పోస్టు చేశాడు గోపాలం తిరిగి వచ్చి గది—తలుపులు తెరిచాడు. మంచంపై పడుకున్నాడు. ఎందుకో గానీ, మనసు మనసులో లేదు. తన ప్రవర్తన తనకే ఎబ్బెట్టుగా వుంది తా నెవరిపైనో పంతంపూనినట్టు కసి తీర్చుకుంట న్నాడు ఎవరిపైన తనకు కసి ? రాధ పైనా ? ఆమె ఏం తప్పు చేసిందని ? ప్రేమించడమేనా ఆమె చేసిన తప్పు ? అలాగైతే ఆ మాత్రం తప్పిదం తనుగూడా చేశాడుగదా . రాధను ప్రేమించలేదా గుండెపైన చేయివేసుకుని నిబ్బరంగా చెప్పలేడ గదా .

కానీ, ఆస్తిని కాజేసి కొంపను గుండం జేయా లన్న దురాలోచనను మనసులో వుంచుకున్న చల మయ్యగారు కూతుర్ని తన కివ్వగలరని మాత్రం తా నెలా అనుకోగలడు ?

ఐనా ఈ తర్కవితర్కాలు తన కెందుకు ? ఆ చెట్టులో పుట్టిన నిప్పు ఆ చెట్టునే కాల్చేస్తుంది.

ఎడతెగని ఆలోచనలనుంచీ కలత నిద్రలోకి జారుకున్నాడు గోపాలం.

మళ్ళీ పదిరోజులుగడిచి పోయాయి.

ఓ రోజు సాయంకాలం ఆఫీసునుంచీ బయట పడి, బసకు చేరుకున్న గోపాలానికి వసారాలో తార ట్లాడుతూ సత్యం కనిపించాడు. చలమయ్యగారి మగసంతానంలో పెద్దవాడు సత్యం. హైస్కూల్లో

మిథ్య

చేదువు; హాస్టల్లో భోజనం. అర్థంకాని పాఠాలు చెప్పించుకోడం కోసం అప్పుడప్పుడూ గోపాలం దగ్గరికి రావడం సత్యానికి అలవాటే ! కాని ఆ సాయంకాలం సత్యం అందుకోసం వచ్చినట్టు లేదు. వాడి వాలకం అదో రకంగా వుంది

"ఏమిట్రా సత్యం ! ఎందుకలా వున్నావు ?" అన్నాడు గోపాలం

"అక్కయ్యను గవర్మెంటు—ఆసుపత్రికి తీసుకొచ్చారు బావా! అమ్మా, నాన్న అక్కడే వున్నారు. అమ్మ నిన్ను పిలుచుకు రమ్మంది" అన్నాడు సత్యం

తనది వడకగా, సత్యంది సరిగ్గా గోపాలం హాస్పటల్ కాంపౌండులో అడుగుపెట్టేసరికి అస్తమించబోతున్న సూర్యుడు బంగారపు ముద్దలా మెరిసిపోతున్నాడు. ద్వారం గుండా లోపలికి వస్తున్న పసిమిరంగు సూర్యకాంతి, మంచాన్ని ఆశ్రయించుకున్న రాధ ముఖంమీద పడుతోంది "ఇంజక్షన్ ఇచ్చి వెళ్ళారు నాయనా ! ఇప్పుడే నిద్రపట్టింది" అంది చలమయ్యగారి భార్య మంచందగ్గరనుంచి ఇవతలికి రాలేకపోయాడు గోపాలం రాధ ఈ స్థితికి రావడానికి తానెంతవరకూ కారకుడన్న ప్రశ్న భీకరంగా రొదలు వేస్తూ అతడి గుండె గూడులో సుళ్ళు తిరుగుతోంది. తలవంచుకుని మెల్లిగా

బయటకు వచ్చేశాడు గోపాలం.

ఆసుపత్రి—కట్టడానికి అల్లంత దూరంలో వేపచెట్టు బోదెకు చేరగిలబడి కూర్చున్నారు చలమయ్యగారు. పెరిగిన గడ్డం; చిందర వందరగా వున్న జుత్తు; లోపలికి పోయిన కళ్ళు; మాసిపోయిన దుస్తులు. చూచిన క్షణంలో గోపాలం చలమయ్యగారిని గుర్తుపట్టలేక పోయాడు.

"కూర్చో గోపాలం !" అన్నారు చలమయ్యగారు

గోపాలం కూర్చున్నాడు.

వాకట్టుకు లోబడిన మంత్రముగ్ధుల్లా ఆ యిద్దరూ చాలాసేపు మౌనంగానే కూర్చున్నారు. సూర్యుడు అస్తమించాడు చీకటిపడింది. విద్యుద్దీపాలు వెలిగాయి.

ఉన్నట్టుండి తల పైకెత్తి "ఓ విషయం చెప్పాలి" అన్నారు చలమయ్యగారు

చలమయ్యగారి వుద్దేశ మేమిటో గోపాలానికి అర్థమైందిగాదు. ఆయన ఓ విషయం చెప్పాలంటున్నారు. ఎవరు చెప్పాలి ? తానా, లేక చలమయ్యగారా ?

"ఎందుకంటే గోపాలం—" ఆయనే ప్రారంభించారు. "ఒక మనిషి వేరొక మనిషిని అపార్థం చేసుకోడంవల్ల కలిగే నష్టాన్ని నివారించడం కోసం ! ఆ నష్టం నాకైనా కలగవచ్చు. లేదా నీకైనా కలగవచ్చు కాదా మనకిద్దరికీ కలగవచ్చు ."

"చెప్పండి" అన్నాడు గోపాలం

"నువ్వు నన్ను దురాశాపరుణ్ణిగా భావిస్తున్నావు. లోకంగూడా అలాగే భావిస్తోంది ఆ మాట నిజంగూడా కావచ్చు కానీ,వోడు వోడన్నంత మాత్రాన కుండంతా ఓడనుకోవచ్చునా గోపాలం !"

కుండ బ్రద్దలు కొట్టినట్టు నిజాన్ని తేట తెల్లంగా చెప్పేస్తున్న చలమయ్యగారివైపు తెల్లబోయి చూస్తూ, గోపాలం చేష్టలుడిగి విగ్రహంలా కూర్చున్నాడు

"ఏదో దురుద్దేశాన్ని మనసులో వుంచుకుని నేను మీ నాన్నగారికి అప్పిచ్చినట్టు మవ్వనుకుంటున్నావు. అవునా గోపాలం ! ఆ మాట నిజంకాదని నేను చెప్పినా, నువ్వు నమ్మలేవు. నిజమే ! ఒక్కొక్కప్పుడు అబద్ధాన్ని నమ్మడమే చాలా సులభం !"

"కుర్రవాణ్ణి ఏది నిజమో, ఏది అబద్ధమో తెలియనివాణ్ణి "

చలమయ్యగారి ముఖంలో కాగితం—పువ్వులాంటి విషాద దరహాసం ఒకటి విరిసింది

"కుర్రవాళ్ళే నా గోపాలం ! నిజమేదో, నిజం కానిదేదో పెద్దవాళ్ళల్లో మాత్రం ఎందరికి తెలుసు? ఆ రహస్యాన్ని తెలుసుకోడం బ్రహ్మజ్ఞానానికి మొదట మెట్టుకాదా గోపాలం ?"

గోపాలం నివ్వెరపోయాడు— మళ్ళీ వేదాంతమా! ఇప్పుడు గూడా ! ఈ ఆసుపత్రిలో గూడా!

"అంతంత పెద్ద విషయాలెందుకు గానీ నా ఈ ప్రస్తుత జీవితచరిత్ర కంతటికీ మూలకారణమైన ఒకానొక అబద్ధాన్ని గురించి చెప్పమంటావా గోపాలం ! ఆ విషయం తెలిసినవాళ్ళు యిద్దరే యిద్దరు. ఇప్పుడొక్కరు మాత్రమే చెప్పగలరు మరొకరు చనిపోయారు గనుక ."

చలమయ్యగారు కొనసాగించారు

"మా నాన్నగారు పురోహితులు పౌరోహిత్యమొక్కటే ఆయనకు జీవనాధారం. గంపెడుమంది బిడ్డలాయనకు. కులవృత్తి మా పెద్దన్నయ్యకు

మి థ్య

దక్కింది. మిగిలినవాళ్ళం దిక్కు కొకళ్ళంగా చీలి పోయాము. చిన్ననాడు నాకంతగా చదువువచ్చింది గాదు. బాలరామాయణం, అమరాలతో పాటికా పరక లెక్కలతో అది ఆగిపోయింది. సంపాదనా పరుడ్నైనా కాకపోయినా, మగవాడనిపించుకున్న ప్రతి మానవుడికి పెళ్ళయ్యే రోజులవి. అప్పటికే నాకు పెళ్ళయింది. ఎలా జీవించడం ? స్కూళ్ళ యిన్స్పెక్టరొకాయన దయదలచి అయిదో తరగతి వరకూ చదువుకున్నట్టు ఓ సర్టిఫికెట్టు ప్రసాదించారు. జిల్లా బోర్డు కనికరించి ఉద్యోగం యిచ్చింది. నేను లింగాలపురం రావడం అలా జరిగింది.

నా వాలకం చూచి మా నాన్నగారు జాలిపడ్డారు ఏడెనిమిది రూపాయల సంపాదనతో బ్రతుకు గడవడం దుస్తరం గనుక, ఉద్యోగానికి తోడుగా

మరేదైనా వ్యాసంగం చూచుకోమని సలహా యిచ్చారు. బుర్ర జించుకున్నా అలాంటి వ్యాసంగమే స్ఫురించిందిగాదు.

చివరి కాయనే ఉపాయాన్ని గూడా సూచించారు —'చూడండి చలమయ్యగారూ! పలుకుబడి లేనిదే పల్లెటూళ్ళల్లో జీవితం సాగదు—ఓహో ఆయనా! ఆయనతో ఎప్పుడైనా పనిబడుతుంది ఆయన్ను మంచిగా వుంచుకోడం అవసరం— అనే పరిజ్ఞానాన్ని ప్రతివాడిలోనూ కలిగించాలి. అందుకు తగ్గట్టుగా యికనైనా జాగుసేయకుండా మీ రేదో ఒక ఉపవృత్తిని స్వీకరించాలి. ఏదీ రాకపోయినా పిల్లలకు దృష్టిదోషం తగిలినప్పుడు వేసే మంత్రమైనా తెలియదా మీకు?' అన్నారు

''తెలియదండీ తెలియదు'' అంటూ, ఆపాటి మంత్రమైనా తెలియనందుకు నొచ్చుకున్నాను.

'అలాగైతే ఒక పని చేయండి మీరు! ఏమీ తెలియకపోయినా, అన్నీ తెలిసినట్టే బెట్టుగా వుండడం మీవంతు ఏవో కొన్ని మంత్ర తంత్రాల్సి మీకు తెలిసినట్టే వున్నాయని ప్రచారం చేసి పెట్టే బాధ్యత నాది!'

'బాబ్బాబూ! మీకు పుణ్యం వుంటుంది అలాంటి పని చేయకండి నలుగురిలో నవ్వులపాలైపోతాను' అంటూ బ్రతిమలాడుకున్నాను.

కానీ, ఆయన అన్నంత పనీ చేశారు. జగన్నాథంగారి నోటంట మాట వచ్చాక, యిక నేను నాకేమీ రాదన్నా నమ్మేవాళ్ళు లేరు వాళ్ళు బలవంతంగా నన్ను యిళ్ళకు తీసుకెళ్ళేవారు మరచిపోయినవి మరచిపోగా, నా కప్పటికి అమరంలో నాలుగైదు శ్లోకాలు మాత్రం జ్ఞప్తిలో వుండేవి కళ్ళు మూసుకుని గుక్క తిప్పుకోకుండా వాటినే అప్పగించేసేవాణ్ణి ఆదిలో నా మంత్రానికి సత్ఫలితం కలుగవచ్చునన్న ఆశ నాకు ఏకోశానా లేదు నాకు లేకపోతేనేం గానీ, నా మంత్రంపట్ల లోకులకు మాత్రం అచంచలమైన నమ్మకం కలిగింది. ఆ నమ్మకమొక్కటే ఆసరాగా, నేను నిరభ్యంతరంగా పిడుక్కూ బియ్యానికీ అదే మంత్రాన్ని వినియోగించుకున్నాను—''

ఆశ్చర్యాతిరేకంతో గోపాలం నోరు తెరిచేశాడు

కాస్సేపాగి చలమయ్యగారు మళ్ళీ చెప్పసాగారు

''అనుకోడమే గానీ, దయ్యాలనేవి ఈ లోకంలో వున్నాయా చచ్చాయా గోపాలం! ఎవడి కంటికి కనిపించాయివి? మానవుడి భ్రమలో మాత్రమే బ్రతికే ఆ దయ్యాల పుణ్యమా అని నేను నా జీవితంలో నుంచీ దారిద్ర్యమనే పెనుభూతాన్ని పారద్రోలుకో గలిగాను అలా కొంతకాలం గడిచాక కంటికి కానరాని దయ్యాలకే వైద్యం చేయగలిగినప్పుడు యిక మానవుల కెందుకు చేయగూడదనిపించింది. అదీ ప్రారంభించాను ఆ మాట కొస్తే, ఎంతటి రాజవైద్యుడైనా తల్లికడుపు నుంచే వైద్యం నేర్చుకొని పుడతాడా గోపాలం! లేదుగదా! చేయగా చేయగా అదే పట్టుబడుతుంది. నా విషయంలోనూ జరిగిందదే! అదృష్టంవల్లనో ధన్వంతరి గ్రహంవల్లనో నలుగురికి నాలుగు జబ్బులు

మిథ్య

నయమైతే, ఆ వైద్యుడు నమ్మకమున్న వాళ్ళ పాలిటి కిక ధన్వంతరి క్రిందే లెక్క ! ఆ తరువాతి విద్య జ్యోతిష్యం. ఆ శాస్త్రాన్ని కించపరచడం నా వుద్దేశం కాదు. కానీ, నాకు జ్యోతిష్యాన్ని గురించి తెలిసింది చాలా తక్కువ. నాలుగు రాళ్ళు పైకి విసిరి, ఏదో ఒక రాయి తాకిడికి పండు క్రింద రాలితే, దాన్ని పైకి తీసి మనం కుర్రవాడిచేతిలో పెట్టడంలేదా గోపాలం ! అలాంటిదే నా జ్యోతిష్యం. కేవలం వూహతో నాలుగుమాటలు చెబితే వాటిలో ఒకటి నిజమయ్యేది. అమాత్రానికే లోకులు సంబర పడిపోయేవారు...."

పది నిముషాలవరకూ మౌనంగా వుండిపోయి ఆ తరువాత తమ ప్రసంగాన్ని యిలా ముగించారు చలమయ్యగారు·

"నన్ను గురించి నువ్వు ఏమైనా అనుకోవచ్చు గోపాలం ! నేను కృతఘ్నుణ్ణి మాత్రం గాను. నేను ప్రయోజకుణ్ణి గావడానికి తోడ్పడినవారు మీ నాన్న. గారు. ఆయన చావక్రిందికి నీళ్ళుతేవాలని నే నెన్నడూ అనుకోలేదు .."

* * *

ఆరోజు రాత్రంతా ఆలోచించాడు గోపాలం. చలమయ్యగారు ప్రాణప్రదమైన తమ రహస్యాన్ని తన కెందుకు చెప్పినట్లు ? ఆయనపట్ల సద్భావం కలుగకపోతే, తాను రాధను పెళ్ళాడడానికి సమ్మతించక పోవచ్చుననే అనుమానమే ఇందుకు కారణం గావచ్చు ! అయ్యో పాపం ! కన్నబిడ్డపైన ఆ ముసలాయన కెంత మమకారం !— అలనాడు జగన్నాథంగారు జాలిపడ్డట్టే, ఈ నాడు గోపాలంగూడా చలమయ్యగారిపైన జాలిపడ్డాడు

పనిలో పనిగా కాస్త ఆత్మ విమర్శకుగూడా పూనుకున్నాడు గోపాలం ! తానేమో నిర్ధనుడు. తాను తల్లికి వ్రాసిన జాబులో ఉదహరించినట్లుగా, చలమయ్యగారి అల్లుడికి కావలసిన శుభలక్షణా లేవీ తనలోలేవు. తనలో దాగి వున్న ఆ ఉడుకు మోత్తనం చలమయ్యగారిపట్ల కోపంగానూ, ద్వేషంగానూ పరిణమించిందేమో !

మరునాటి వుదయం ఆసుపత్రికి వెళ్ళిన గోపాలానికి రాధ—ముఖం అప్పుడే మంచుదెబ్బనుంచీ కోలుకుని ప్రభాత సూర్యకిరణ సంస్పర్శలో బడలిక బాపుకుంటున్న పద్మకోరకంలా కనిపించింది· "మరేం బెంగపెట్టుకోకు రాధా ! మంచి డాక్టర్లున్నారు త్వరగా నయమైపోతుంది" అన్నాడు గోపాలం.

"బావ చెబుతున్నాడుగదమ్మా ! నయమైపోతుందిలే" అంది చలమయ్యగారి భార్య.

"బావ చెబుతున్నాడా అమ్మా !" అంది రాధ— డాక్టర్లు వుండటంకంటే, బావ చెప్పడమే ఎక్కువైనట్లు !

ఈ మిథ్యా ప్రపంచంలో ప్రేమ ఒక్కటే సత్యమైనది— అనుకున్నాడు గోపాలం ! ★

Edited, Printed and Published by S Radhakrishna at the Andhra PatrikaPress 6 & 7, Thambuchetty Street Madras-1. Chief Editor ; S. Sambhu Prasad.



జెమిని చంద్ర